అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
ఆదివారం 22-10-2023
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 242 | Published from Rangareddy, Hyderabad, Khammam, Karimnagar | 12 పేజీలు + (వేటలో సోపతి) వెల : 8.00



24 గంటల్లో 9.69 కోట్లు స్వాధీనం

భారీగా బంగారం, నగదు జప్తు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఎన్నికల సందర్భంగా నిర్వహిస్తున్న తనిఖీల్లో భారీగా డబ్బు, బంగారం, మత్తుపదార్థాలు పట్టుబడుతున్నాయి. అక్టోబర్ 20వ తేదీ ఉదయం 9 నుంచి 21వ తేదీ ఉదయం 9 గంటల వరకు 24 గంటల్లో రూ.9.69 కోట్ల నగదు పట్టుబడింది. దీనితో ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చిన అక్టోబర్ 9 నుంచి 21వ తేదీ వరకు స్వాధీనం చేసుకున్న మొత్తం నగదు రూ.105.58 కోట్లకు చేరింది. అలాగే గడచిన 24 గంటల్లో అక్రమంగా సరఫరా చేస్తున్న 31,961 లీటర్ల మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.1.35 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. దీనితో ఈనెల 9 నుంచి 21వ తేదీ వరకు మొత్తం రూ.13.58 కోట్లు విలువైన 72,302 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అలాగే గడచిన 24 గంటల్లో రూ.72.34 లక్షలు విలువైన 232.73 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీనితో ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఈనెల 21వరకు మొత్తం రూ.15,23 కోట్లు విలువైన 3,672.795 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు అధికారులు తెలిపారు. ఈనెల 20వ ...11లో

త్యాగాలతోనే విజయాలు సాధ్యం

పోలీసు అమరవీరుల సంస్మరణ సభలో డీజీపీ

- పోలీసు అమరవీరుల స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించిన ఐపీఎస్ అధికారులు



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

త్యాగాలతోనే విజయాలను సాధించగలమనీ, ఈ విషయాన్ని అనేక మంది పోలీసు అమరవీరులు తమ త్యాగాలతో నిరూపించారని రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ ఉద్ఘాటించారు. శనివారం గోషామహల్ పోలీసు స్టేడియంలో పోలీసు ...11లో

పూల పండుగకు ధరాఘాతం

రెండింతలు పెరిగిన పూల ధరలు

- ఉమ్మడి మెదక్ జిల్లాలో పెరిగిన బంతి పూల సాగు
- బంతి మినహా మండుతున్న అన్ని రకాల పూల ధరలు
- ఖరీదైనదిగా మారిన బతుకమ్మ ఆటాపాట

నేడు సద్దుల బతుకమ్మ

ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ సందడి చివరి అంకానికి చేరింది. ఆదివారం జరగనున్న చివరి.. పెద్ద బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మ కోసం మార్కెట్లు పూలతో నిండాయి. పుడమితో జలంతో పూలతో మానవులకున్న అనుబంధంతో జరుపుకునే పండుగ బతుకమ్మ. తొమ్మిది రోజులపాటు తీరొక్క పూలతో జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రత్యేక సంస్కృతిని చాటుతోంది. ప్రకృతిలో సహజంగా దొరికే పూలతో పేర్చి ఆరాధిస్తూ ఆడిపాడే బతుకమ్మ పండుగకు ఈసారి పూల ధరలు భారంగా మారాయి.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఊరూ వాడా యాడ చూసినా బతుకమ్మల సందడే కనిపిస్తోంది. పట్టణాల్లో మార్కెట్లన్నీ పూలరాసులతో నిండిపోయాయి. కానీ,పూల ధరలు పెరగడంతో కిలోల కొద్దీ కొనే పరిస్థితి లేదని మహిళలు వాపోతున్నారు.

తొమ్మిది రోజులు.. తీరొక్క పూలు

తొమ్మిది రోజుల పాటు జరుపుకునే బతుకమ్మ పండుగ ఎంగిలిపూలతో ప్రారంభమై సద్దల బతుకమ్మతో ముగుస్తుంది. ప్రతి ఏటా దసరా పండుగకు ముందు వచ్చే బతుకమ్మ పండుగ తెలంగాణ ...2లో

మేమే ముందుంటాం

కాంగ్రెస్‌కు 40 స్థానాల్లో అభ్యర్థుల్లేరు..

యుద్ధానికి ముందే బీజేపీ చేతులెత్తేసింది... దాని దుకాణం బంద్ అయింది..కథ ఒడిసిపోయింది...

- మీడియాతో ఇష్టాగోష్టిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



వామపక్షాలంటే గౌరవం లేకకాదు.. లెక్క కుదరలేదంతే...

వారికి దూరం కావటం దురదృష్టకరం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తమ పార్టీ తొలి జాబితా ప్రకటించి అరవై రోజులైందనీ, కానీ ప్రతిపక్ష పార్టీలకు ఇప్పటికీ అభ్యర్థుల విషయంలో స్పష్టత లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌కు 40 స్థానాల్లో అభ్యర్థులే లేరని ఆయన చెప్పారు. ఆ పార్టీ చరిత్ర, దాని ట్రాక్ రికార్డే కాంగ్రెస్‌కు గుదిబండగా మారనుందని జోస్యం చెప్పారు.. బీజేపీ యుద్ధానికి ముందే చేతులెత్తేసిందనీ, దాని దుకాణం బంద్ అయిందనీ, రాష్ట్రంలో ఆ పార్టీ కథ ఒడిసిపోయిందని ఎద్దేవా చేశారు. 2018 ముందస్తు ఎన్నికల్లో బీజేపీ 105 స్థానాల్లో డిపాజిట్ కోల్పోయిందనీ, ఈసారి 110 స్థానాల్లో ధరావతు కోల్పోనుందని చెప్పారు. అభ్యర్థుల జాబితా విడుదలతోపాటు ప్రచారంలోనూ అన్ని పార్టీల కంటే బీఆర్ఎస్ ముందుందనీ, అదే తరహాలో ఎన్నికల ఫలితాల్లోనూ తాము ముందుంటామని ధీమా వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్‌లో కేటీఆర్ మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తెలంగాణ ఆవిర్భావానికి ముందు వ్యవసా యం, పరిశ్రమలు, కరెంటు, ఉద్యోగ నియామకాలు, సంక్షేమ ం, రాష్ట్ర స్థూల ఉత్పత్తి తదితరాం శాలు ఎలా ఉన్నాయి..? రాష్ట్రం వచ్చిన తర్వాత వాటి పరిస్థితేంటి..? అనే విషయాలను ఆయన ఈ సందర్భంగా ఏకరువు పెట్టారు. ప్రతిపక్ష కాంగ్రెస్‌పైన, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపైనా కేటీఆర్ విరుచుకుపడ్డారు. 2004 నుంచి 2014 వరకూ కాంగ్రెస్ హయాంలో ఏపీపీఎస్సీ ద్వారా 24 వేల ఉద్యోగాలను ఇస్తే, తమ హయాంలో 2014 నుంచి ఇప్పటి దాకా లక్షా 34 వేల కొలువులను ఇచ్చామంటూ గుర్తు చేశారు. ఇంకా 90 వేల నియామకాలు వివిధ దశల్లో ఉన్నాయని వివరించారు. ఈ రకంగా చూసినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏడాదికి కేవలం వెయ్యి ఉద్యోగాలను మాత్రమే ఇస్తే.. బీఆర్ఎస్ సర్కారు సంవత్సరానికి 13 వేల ఉద్యోగాలను ఇచ్చిందని చెప్పుకొచ్చారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పన, తాగు, సాగునీరు, పెట్టుబడులు, సంక్షేమం... ఇలా ఏ రంగంలోనూ కాంగ్రెస్ తమతో పోటీ పడలేదని విమర్శించారు. ఈ వాస్తవాలన్నింటినీ మరిచిన కాంగ్రెస్ ...11లో



కోట్లు ఖర్చు పెట్టి ఫేక్ ప్రచారం

డ్రామారావు ఇందులో రాటుదేలాడు

- తప్పుడు ప్రచారాలెన్ని చేసినా గెలిచేది కాంగ్రెస్ : రేవంత్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

'బీజేపీ దగ్గర శిష్యరికంతో ఈ డ్రామారావు ఫేక్ ప్రచారాల్లో రాటుదేలిండు. తెలంగాణలో కాంగ్రెస్ సునామిని చూసి కేటీఆర్‌కి ఏం చేయాలో అర్థం కావడం లేదు. అందుకే ఇప్పుడు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఫేక్ ప్రచారాలకు దిగిండు' అంటూ టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి శనివారం ట్వీట్ చేశారు.

'నిన్న మొన్నటి దాకా కర్నాటకలో అధికారంలో ఉన్న వీళ్ల మిత్ర పార్టీ బీజేపీ, 40శాతం కమిషన్లతో రాష్ట్రాన్ని పూర్తిగా దివాలా తీయించింది. అలాంటి పరిస్థితుల్లో అధికారం చేపట్టిన కాంగ్రెస్ 100 రోజుల్లోపే ఇచ్చిన గ్యారంటీలను అమలు చేసి, రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి వైపు నడిపిస్తున్నది. ఇప్పుడు తెలంగాణాలోనూ కాంగ్రెస్ దూసుకెళ్తుంటే, ఇన్ని రోజులు నింపుకున్న జేబులను ఇప్పుడు దులుపుతు న్నారు. మీరెన్ని తప్పుడు ప్రచారాలు చేసినా, కోట్లు కుమ్మరించినా, తెలంగాణ ప్రజలు మీ తోడు దొంగల దుమ్ము దులపడం ఖాయం! కాంగ్రెస్ వస్తుంది! తెలంగాణ గెలుస్తుంది' అని ధీమా వ్యక్తం చేశారు.

ఇజ్రాయిల్ వెనుక అమెరికా సామ్రాజ్యవాదం

ప్రపంచంలో ప్రతి యుద్ధం వెనుకా అమెరికానే

- పాలస్తీనా ప్రజలపై దశాబ్దాలుగా ఇజ్రాయిల్ క్రూరత్వం : యూకె లేబర్ పార్టీ నేత జెరెమీ కార్బిన్

ముంబయిలో ఏఐకేఎస్ నేతలతో భేటీ



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఇజ్రాయిల్ వెనుక అమెరికా సామ్రాజ్యవాదం ఉందని, ప్రపంచంలో జరుగుతున్న అనేక ఇతర యుద్ధాల వెనుక కూడా అమెరికా పాత్ర స్పష్టంగా ఉందని యుకె పార్లమెంటు ఎంపీ, లేబర్ పార్టీ నేత జెరెమీ కార్బిన్ అన్నారు. పాలస్తీనా ప్రజలపై దశాబ్దాలుగా సాగుతున్న ఇజ్రాయిల్ క్రూరత్వాన్ని ఆయన ఖండించారు. ముంబాయి పర్యటనలో ఉన్న జెరెమీ కార్బిన్‌తో శనివారం ఆల్ ఇండియా కిసాన్ సభ (ఏఐకేఎస్) ఆధ్వర్యంలో చర్చలు జరిగాయి. ప్రోగ్రెసివ్ ఇంటర్నేషనల్ (పిఐ)కి చెందిన వర్ష జిఎస్ పరిచయ వ్యాఖ్యలతో సమావేశం ప్రారంభమైంది. అక్కడ ఆమె పిఐ కృషిని, శాంతి, న్యాయం కోసం జెరెమీ పోషించిన పాత్రను వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా శ్రామికవర్గం కోసం పిఐ చేపట్టిన పని, అమెజాన్ కార్మికులు మొదలైన వాటిని సంఘటితం చేయడం, ప్రపంచవ్యాప్తంగా కార్మికుల ప్రతిఘటన గురించి ప్రస్తావించారు.జెరెమీ కార్బిన్ యుకెలోని రాజకీయ సమస్యలు, కార్పొరేట్లు, వారి ప్రభుత్వానికి వ్యతిరేకంగా శ్రామిక వర్గ పోరాటం, మితవాద ప్రపంచ పెరుగుదల, భారతదేశ రైతుల ఉద్యమానికి మద్దతుగా యుకె పార్లమెంట్‌లో చర్చ మొదలైన వాటి గురించి మాట్లాడారు. పాలస్తీనా ప్రజలపై దశాబ్దాలుగా ఇజ్రాయిల్ చేస్తున్న క్రూరత్వాన్ని ఆయన ఖండించారు ఇజ్రాయిల్ వెనుక అమెరికా ...11లో

న్యూస్‌క్లిక్ కేసులో... జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు

మరో ఐదు రోజులు పెంచుతూ ఢిల్లీ కోర్టు ఆదేశాలు



న్యూఢిల్లీ : న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకులు ప్రబీర్ పుర్కాయస్థ జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీ కోర్టు మరో ఐదు రోజులు పొడిగించింది. అలాగే, మానవ వనరుల (హెచ్ఆర్) విభాగం అధిపతి అమిత్ చక్రవర్తి జ్యుడీషియల్ కస్టడీని సైతం పొడగించింది. ఈ మేరకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. తదుపరి కస్టడీని కోరుతూ ఢిల్లీ పోలీసులు వారిని కోర్టు ముందు ప్రవేశపెట్టారు. ఈ మేరకు అదనపు సెషన్స్ జడ్జి హర్దీప్ కౌర్ వారి కస్టడీని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ ...11లో

కార్మికులకు ఏం చేస్తారో మ్యానిఫెస్టోల్లో చేర్చాలి

వర్కర్స్ మ్యానిఫెస్టో అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి ఉద్యోగ, కార్మిక సంఘాల వినతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్


ఆయా పార్టీలు అధికారంలోకి వస్తే కార్మికులకు ఏం మేలు చేస్తారనే అంశాలను తమ మ్యానిఫెస్టోల్లో పొందుపర్చాలని కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. తాము తయారు చేసిన వర్కర్స్ మ్యానిఫెస్టోలోని అంశాలను పరిగణనలోకి తీసుకుని కార్మికులకు మేలు చేసే చర్యలు తీసుకోవాలని కోరారు. శనివారం హైదరాబాద్‌లో ...11లో

ఉద్యోగాలు తగ్గుతున్నాయ్

పీఎఫ్ చందాదారుల్లో పతనం

ఆగస్టులో 13.3 శాతం క్షీణత





న్యూఢిల్లీ : దేశంలో ఉపాధి రంగం కుదేలు అవుతోంది. ప్రభుత్వ ఆర్థిక విధానాలు కొత్త ఉద్యోగాల సృష్టికి ఎలాంటి ఉత్సాహాన్ని ఇవ్వకపోవడంతో సంఘటిత రంగంలో కొత్త ఉద్యోగాలు తగ్గాయి. ప్రస్తుత ఏడాది ఆగస్టులో కొత్త ఉద్యోగాల నమోదులో తగ్గుదల చోటు చేసుకుందని ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్) గణంకాలు వెల్లడించాయి. ఈ ఏడాది జులైతో పోల్చితే గడిచిన ఆగస్టులో కొత్త ఉద్యోగాల కల్పన 13.3 శాతం పతనం చోటు చేసుకుంది. జులైలో 10.6 లక్షల కొత్త ఈపీఎఫ్ చందాదారులు నమోదు కాగా.. ఆగస్టులో ఇది 9,25,984కు పడిపోయింది. ఈపీఎఫ్ఓ శుక్రవారం విడుదల చేసిన పేరోల్ డేటా ప్రకారం.. జులైలో 2,85,424 మహిళ సబ్‌స్రయిబర్లు నమోదు కాగా.. ఆగస్టులో 26.7 శాతం పతనమై 2,43,510గా ఉన్నారు. జులైలో 18-28 ఏండ్ల యువ చందాదారులు 7,26,415తో 67.97 శాతం వాటాను కలిగి ఉన్నారు. ఆగస్టులో 6.32 లక్షలతో 68.3 శాతం వాటాను కలిగి ఉన్నారు. పేరోల్ డేటా సంఘటిత రంగంలో ఉపాధి కల్పనను ట్రాక్ ...11లో

ఊరికి దారేదీ..!

ఏడాది హామీకి ఐదేండ్లు..

పూర్తికాని గుర్రంగడ్డ బ్రిడ్జి... నది మధ్యలో ఊరు



ఏడాదిలో పూర్తి చేస్తామన్న గుర్రంగడ్డ బ్రిడ్జి హామీకి ఐదేండ్లు గడిచాయి.. బ్రిడ్జి పనులు మాత్రం ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉంది. 2018 ఎన్నికల ప్రచారంలో భాగంగా గద్వాలకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్.. కృష్ణానది మధ్యలో ఉన్న గుర్రంగడ్డకు బ్రిడ్జి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. 24 గంటల్లో జీవో ఇస్తానని చెప్పారు. 9 నెలల్లో బ్రిడ్జిని పూర్తి చేసి ఏడాదిలో గుర్రంగడ్డ ప్రజల కష్టాలు తీరుస్తానన్నారు. ఆ హామీకి ఐదేండ్లు పూర్తయ్యాయి. బ్రిడ్జి నిర్మాణం పనులు ముందుకు సాగలేదు. మళ్లీ ఎన్నికలు వచ్చిన నేపథ్యంలో దానిపై నవ తెలంగాణ ప్రత్యేక కథనం.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

చుట్టూ కృష్ణమ్మ.. మధ్యలో ఊరు.. నదికి వరదలు వస్తే గ్రామానికి రాకపోకలు ఆగిపోతాయి. ఎక్కడికి వెళ్లాలన్నా పుట్టిలోనే ప్రయాణం.. ఓ వైపు సకాలంలో వైద్యం అందక ఇబ్బందులు పడుతుంటే.. మరోవైపు దారిలేని గుర్రంగడ్డ యువతకు పెండ్లిళ్లు కావడం లేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని గద్వాల మండలం కృష్ణా నది మధ్యలో 2500 ఎకరాల విస్తీర్ణంలో గుర్రంగడ్డ అనే ఊరు ఉంది. ఆ గ్రామంలో 850 మంది జనాభా ఉంది. 44వ నేషనల్ హైవే దగ్గర్లో ఉన్న ఈ గ్రామం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే పుట్టిలో నదిని దాటాలి. పిల్లలు స్కూల్‌కి వెళ్లాలన్నా ఈ సాహసం చెయ్యాల్సిందే. ఈ జీవన చక్రంలో ఇప్పటికే అనేకమంది నదిలో మునిగి చనిపోయిన ఘటనలున్నాయి.

ఏటా జులైలో కృష్ణా నదికి వరదలు వచ్చాక.. అప్పటి నుంచి ఫిబ్రవరి వరకు శ్రీశైలం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ గుర్రంగడ్డ గ్రామం చుట్టూ నిలిచి ఉంటుంది. పుట్టిలో కిలోమీటర్లు ప్రయాణిస్తే తప్ప బయటి ప్రపంచంలోకి అడుగుపెట్టలేరు. వరద సమయంలో పుట్టిలో ప్రయాణం కూడా కష్టమే. అందువల్ల గ్రామస్తులకు ఇతర ప్రపంచంతో సంబంధాలు తెగిపోతున్నాయి. ఇలా ప్రతి సంవత్సరం 8 నెలలపాటు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఆ సమయంలో ఎవరికైనా అనారోగ్యం చేస్తే.. నాటువైద్యంతో సరిపెట్టాల్సి వస్తోంది. గర్భిణులకు కాన్పు కోసం ఇతర ప్రాంతాల్లో ఉన్న ఆస్పత్రులకు వెళ్లాలంటే కుదరదు. ఈ గ్రామంలో ఆర్ఎంపీ వైద్యుడు తప్ప ఆధునిక వైద్య సదుపాయం లేదు. ప్రభుత్వ వైద్యులు ఇక్కడికి వచ్చే ధైర్యం ...11లో

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.





మహిళా ఎంపీపై కక్షసాధింపు!

మాజీ ప్రియుడి ఆరోపణలతో చర్యలకు దిగిన మోడీ ప్రభుత్వం

- బెదిరింపులతో వ్యాపారవేత్తను దారికి తెచ్చుకున్నారు
- అఫిడవిట్‌పై సంతకం చేయించి ఫిర్యాదు చేయించారు



న్యూఢిల్లీ : తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా, ఆమె మాజీ ప్రియుడు, సుప్రీంకోర్టు న్యాయవాది జై అనంత్ దేహద్రాయ్ మధ్య పెంపుడు కుక్క కోసం చెలరేగిన వివాదాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం, ఆయనకు సన్నిహితంగా ఉండే కార్పొరేట్ సంస్థ అదానీ గ్రూప్ తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నాయి. హిండెన్‌బర్గ్ నివేదిక నేపథ్యంలో తమపై విమర్శనాస్త్రాలు సంధిస్తూ చీకాకు పెట్టిన మొయిత్రాను ఎలాగైనా దెబ్బ కొట్టాలన్న ఉద్దేశంతో జై అనంత్ చేసిన ఆరోపణలను సాకుగా చూపి ఆమెపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ఎత్తుగడలు వేస్తోంది. వ్యాపారవేత్త హీరానందానీని బెదిరించి ఆయనతో అఫిడవిట్‌పై సంతకం చేయించి, ఫిర్యాదు చేయించడం ద్వారా మొయిత్రాపై క్రిమినల్ చర్యలు తీసుకోవడంతో పాటు ఆమెను పార్లమెంట్ నుండి బయటకు పంపేందుకు కూడా పథకం రచించింది.

జై అనంత్ అక్రమంగా తన ఇంట్లోకి ప్రవేశించి పెంపుడు కుక్క హెన్రీని, కొన్ని వస్తువులను దొంగిలించాడంటూ మొయిత్రా కొద్ది నెలల క్రితం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసు ప్రస్తుతం న్యాయస్థానం ముందు విచారణలో ఉండగానే మొయిత్రా అవినీతికి, అక్రమాలకు పాల్పడ్డారంటూ జై అనంత్ ఆరోపించారు. ఆయనకు బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే తోడయ్యారు. ఎందుకంటే ఎన్నికల అఫిడవిట్‌లో దూబే తన విద్యార్హతలను గురించి అబద్ధాలు చెప్పారని మొయిత్రా గతంలో ఆరోపించారు. దీంతో ఆమెపై అక్కసు పెంచుకున్న దూబే తాజాగా జై అనంత్‌తో కలిసి మొయిత్రాను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మొయిత్రాపై వెంటనే క్రిమినల్ చర్యలు చేపట్టాలని, పార్లమెంట్ ఎథిక్స్ కమిటీతో కూడా విచారణ జరిపించాలని దూబే డిమాండ్ చేస్తున్నారు.

హీరానందానీ ఏం చెప్పారు?

జై అనంత్ చేసిన రెండు ఆరోపణలను హీరానందానీ గురువారం అంగీకరించారు. 2017 నుండీ మొయిత్రా తన స్నేహితురాలని ఆయన తెలిపారు. అదానీ గ్రూపుకు వ్యతిరేకంగా ప్రశ్నలు తయారు చేసుకోవడంలో మొయిత్రాకు సహాయం చేశానని, ఢిల్లీలోని అధికారిక నివాసాన్ని ఆధునీకరించుకునేందుకు ఆమెకు కొన్ని బహుమతులు ఇచ్చానని అఫిడవిట్‌లో తెలిపారు. అయితే మొయిత్రా పేరు ప్రతిష్టలను దెబ్బతీసేలా జై అనంత్, దూబే చేసిన ప్రధాన ఆరోపణలపై మాత్రం ఆయన ఎలాంటి వివరణ ఇవ్వ లేదు. దీనిని బట్టి అర్థమవుతోంది ఏమంటే మొయిత్రాకు నగదు రూపంలో ఎలాంటి చెల్లింపులు జరప లేదు. ఎంపీగా ఆమె చేసిన పనులకు ప్రతిఫలంగా బహుమతులు ఇవ్వలేదు. అంటే ఎక్కడా క్విడ్‌ప్రోకో జరగలేదు.

జై అనంత్ ఆరోపణలేమిటి?

అసలు ఇంతకీ మొయిత్రాపై ఆమె మాజీ ప్రియుడు జై అనంత్ చేసిన ఆరోపణలేమిటి? వ్యాపారవేత్త దర్శన్ హీరానందానీ తన వ్యాపార ప్రయోజనాలకు సంబంధించి పార్లమెంటులో యాభై ప్రశ్నలు అడిగితే ముడుపులు ఇస్తానని మొయిత్రాని కోరారు. ఈ ప్రశ్నలు ప్రధాని మోడీని మాత్రమే కాకుండా అదానీ గ్రూపు వ్యాపార కార్యకలాపాలను కూడా లక్ష్యంగా చేసుకొని వేయాల్సినవి. హిండెన్‌బర్గ్ నివేదికలో అదానీకి వ్యతిరేకంగా వచ్చిన ఫిర్యాదులను కూడా పార్లమెంటులో ప్రస్తావించాలని మొయిత్రాని హీరా నందానీ కోరారని జై అనంత్ ఆరోపించారు.

ఘాటుగా స్పందించిన మొయిత్రా

తలపై తుపాకీని గురిపెడితే ఎలా స్పందిస్తారో హీరానందానీ కూడా అలాగే స్పందించారని మొయిత్రా వ్యాఖ్యానించారు. ఆయన రాసిన లేఖలోని అంశాలను 'జోక్'గా అభివర్ణించారు. ప్రధాని కార్యాలయంలోని వ్యక్తులు అఫిడవిట్‌ను రూపొందించి, హీరానందానీ కుటుంబ వ్యాపారాలన్నింటినీ మూసివేస్తామని బెదిరిస్తూ ఒత్తిడి తెచ్చి అఫిడవిట్‌పై సంతకం చేయించారని ఆమె ఆరోపించారు. పీఎంఓ ఆయనపై ఒత్తిడి తెచ్చి, 20 నిమిషాల సమయం ఇచ్చి, బలవంతంగా సంతకం చేయించిందని మండిపడ్డారు. తనపై వచ్చిన ఆరోపణలకు సమాధానాలు చెప్పడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. హీరానందానీ తండ్రి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటారు. ఆ వ్యాపారం ప్రభుత్వ లైసెన్సులపై ఆధారపడి ఉంటుంది. ఇంధనం, డాటా కేంద్రాలు, సెమీ కండక్టర్ చిప్ తయారీ వ్యాపారాలు కూడా చేస్తుంటారు. అవి కూడా ప్రభుత్వ లైసెన్సులపై ఆధారపడ్డవే. ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే ఆయన రూ.30 వేల కోట్ల పెట్టుబడి పెట్టారు. మాట వినకపోతే మీ పని అయిపోయినట్లేనని ఆయనకు చెప్పారు. సీబీఐ దాడులు జరుగుతాయని బెదిరించారు. ప్రభుత్వ సాయం నిలిచి పోతుందని హెచ్చరించారు. ప్రభుత్వ బ్యాంకులు కూడా రుణాలు ఆపేస్తాయని చెప్పారు. లేఖ ముసాయిదాను ప్రధాని కార్యాలయం ఆయనకు పంపింది. విధిలేని పరిస్థితుల్లో ఆయన దానిపై సంతకం చేశారు. అది పత్రికలకు లీక్ అయింది. బీజేపీ ప్రభుత్వం...దాని కంటే అదానీ నడిపే ప్రభుత్వం అంటేనే సబబుగా ఉంటుంది. దానికి బెదిరింపులు, హెచ్చరింపులు మామూలే' అని మొయిత్రా తెలిపారు.

మొయిత్రా పైనే ఎందుకు గురి?

ఈ సంవత్సరం ప్రారంభంలో హిండెన్‌బర్గ్ నివేదిక ప్రచురితమైన దగ్గర నుండీ అదానీ గ్రూపు వ్యాపారాలపై ప్రపంచ దేశాలు నిఘా పెట్టాయి. అదానీ గ్రూపు అంతర్గత పత్రాల పైన ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక రెండు కథనాలు ప్రచురించింది. ఈ రెండూ అదానీ పేరు ప్రతిష్టలకు భంగం కలిగించేవే. దేశంలోని బడా మీడియా సంస్థలు ఈ వ్యవహారంపై మౌనం వహించగా ప్రతిపక్ష తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన ఎంపీ మహువా మొయిత్రా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆ పార్టీ సీనియర్ నాయకుడు జైరాం రమేష్ మాత్రం అదానీ గ్రూపుపై చర్య తీసుకోవాలని మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలోనే మొయిత్రా లక్ష్యంగా మోడీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పూనుకుంటోంది.

పూల పండుగకు ధరాఘాతం

(మొదటిపేజీ తరువాయి)

సంస్కృతికి ప్రతీకగా నిలిస్తోంది. తంగెడు పూలు, గునుగుపూలు, చామంతి, బంతి, తామర, గడ్డిపూలు ఇలా అనేక రకాల పూలతో బతుకమ్మను పేర్చుతారు. తొమ్మిది రోజుల పాటు వివిధ పద్ధతుల్లో బతుకమ్మల్ని తయారు చేసి ఆడపడుచులు ఆడిపాడుతారు. చివరి రోజు సద్దుల బతుకమ్మ వేడుకల్ని భారీఎత్తున జరుపుకుంటారు. తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహిస్తుండటంతో ఊరూవాడల్లోనే కాకుండా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రయివేట్ కార్యాలయాలు, కంపెనీలు ఇలా ప్రతి చోటా మహిళలు, ఉద్యోగులు, యువతులు బతుకమ్మ వేడుకలు జరుపుకుంటున్నారు.

పూల పండుగకు ధరల భారం

గతేడాది కంటే ఈసారి బతుకమ్మ పండుగ సీజన్‌లో పూల ధరలు రెండింతలు పలుకుతున్నాయి. బతుకమ్మ దసరా పండుగ నేపథ్యంలో బంతి, చామంతి, పట్టుగుచ్చు, లిల్లి, గునుగు, గడ్డిపూలు, మల్లె, తామర, గులాబీ వంటి పూల ధరలు మండిపోతున్నాయి. హైదరాబాద్ సహా సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్, జహీరాబాద్, పటాన్‌చెరు, గజ్వేల్ వంటి పట్టణాల్లో పూల ధరలు మండిపోతున్నాయి. బంతి పూలు తప్ప మిగతా అన్ని రకాల పూల ధరలు పెరిగాయి. చామంతి పూలు కిలో రూ.200, పట్టుగుచ్చు పూలు కిలో రూ.150 వరకు అమ్ముతున్నారు. సెంట్‌రోజా పూలు కిలో రూ.500 ఉంది. కనకాంబరాలు మూర రూ.100, మల్లెపూలు మూర రూ.80 వరకు ఉన్నాయి. గతేడాది కిలో మల్లెపూల ధర రూ.600 ఉండగా, ఈసారి రూ.1200 పలుకుతోందని వ్యాపారులు పేర్కొంటున్నారు.


ఉమ్మడి మెదక్ జిల్లాలో బంతి పూల సాగు పెరిగింది. సదాశివపేట, కొండాపూర్, జహీరాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో పూల సాగు పెరిగినా అవి మార్కెట్ అవసరాలకు సరిపోవడం లేదని వ్యాపారులంటున్నారు. రైతుల వద్ద పూల ధర తక్కువే ఉన్నప్పటికీ మార్కెట్‌కు వచ్చాక ధరలు మూడింతలు పెరుగుతుండటంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు.

నేడు సద్దుల బతుకమ్మ

ఆదివారం సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా జరుపు కోనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ పండుగ కోసం ఏర్పాట్లు చేశారు. సద్దుల బతుకమ్మను కూడా వైభవోపేతంగా జరపడంతోపాటు 'ఓటు హక్కును వినియోగించుకుందాం.. నవంబర్ 30 విధిగా ఓటేద్దాం' అనే ప్లకార్డుల్ని బతుకమ్మల వద్ద ప్రదర్శిస్తూ ఆడిపాడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా ఉద్యోగులు, అధికారులు బతుకమ్మ పండుగ వేడుకల్ని ఓటు హక్కు గురించి చైతన్య పర్చడం, అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో అన్ని విద్యా సంస్థల్లోనూ బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు చేశారు. గ్రామాలు, పట్టణా ల్లోని ఊరూవాడల్లోనూ మహిళలు, యువతులు సద్దుల బతుకమ్మ కోసం పూలను సేకరిస్తున్నారు. మార్కెట్‌లో లభించే తీరొక్క పూలను కొనుగోలు చేశారు. ఎన్నికల వేళ కావడంలో రాజకీయ నాయకులు బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటున్నారు. మహిళలతో కలిసి ఆడిపాడుతున్నారు.

వారంతా కోటీశ్వరులే...!

- రాజస్థాన్ శాసనసభలో 79 శాతం మంది కోట్లకు పడగలెత్తారు
- 46 మందిపై క్రిమినల్ కేసులు



జైపూర్: రాజస్థాన్ శాసనసభకు నవంబర్‌లో ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఆర్థిక స్తోమత ఏమిటో ఇప్పుడు తెలియదు కానీ ప్రస్తుత సభలో ఉన్న సభ్యుల్లో మాత్రం 79% మంది కోటీశ్వరులే. రాజస్థాన్ శాసనసభలో సభ్యుల సంఖ్య 200 కాగా ఓ స్థానం ఖాళీగా ఉంది. మిగిలిన 199 మంది సభ్యుల్లో 157 మంది కోట్లకు పడగలెత్తారని ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం (ఏడీఆర్), రాజస్థాన్ ఎలక్షన్ వాచ్ తెలిపాయి. కాంగ్రెస్‌కు చెందిన సభ్యులు 108 మంది ఉండగా వారిలో 81% అంటే 88 మంది, బీజేపీకి 69 మంది ఎమ్మెల్యేలు ఉండగా వారిలో 54 మంది (78%), స్వతంత్రులు 14 మంది ఉండగా వారిలో 12 మంది, రాష్ట్రీయ లోక్‌తాంత్రిక్ పార్టీ ఎమ్మెల్యేలు ముగ్గురిలో ఇద్దరు కోటీశ్వరులేనని ఆ సంస్థలు తెలియజేశాయి. వీరందరూ తమకు కోటి రూపాయలు, ఆ పైబడిన విలువ కలిగిన ఆస్తులు ఉన్నాయని ఎన్నికల అఫిడవిట్లలో ప్రకటించారు.

అత్యంత సంపన్నులైన శాసనసభ్యుల్లో కాంగ్రెస్ నేతలు పరశురామ్ మోర్దియా (రూ.172 కోట్లు), అంజనా ఉదయ్‌లాల్ (రూ.107 కోట్లు), విశ్వేంద్ర సింగ్ (రూ.104 కోట్లు) ఉన్నారు. ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలెట్ మాత్రం చెరో ఆరు కోట్ల రూపాయల విలువైన ఆస్తులను మాత్రమే ప్రకటించారు. మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత వసుంధర రాజె, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సీపీ జోషీల ఆస్తుల విలువ కేవలం నాలుగు కోట్ల రూపాయలు మాత్రమే. రాజస్థాన్ ఎమ్మెల్యేల సగటు ఆస్తి విలువ రూ.7.49 కోట్లు. ఇందులో కాంగ్రెస్ ఎమ్మెల్యేల సగటు ఆస్తి విలువ రూ.9.28 కోట్లు, బీజేపీ ఎమ్మెల్యేల సగటు ఆస్తి విలువ రూ.5.45 కోట్లు, సీపీఐ (ఎం) ఎమ్మెల్యేల సగటు ఆస్తి విలువ రూ.24.24 లక్షలుగా నమోదైంది.

రాష్ట్రంలో 59 మంది ఎమ్మెల్యేలు 5 నుండి 12వ తరగతి వరకూ చదవగా 128 మంది ఎమ్మెల్యేలు డిగ్రీ, ఆ పైన చదివారు. ఏడుగురు ఎమ్మెల్యేలు మాత్రం తాము కేవలం అక్షరాస్యులం మాత్రమేనని తెలిపారు. రాష్ట్ర శాసనసభలో 27 మంది మహిళా ఎమ్మెల్యేలు ఉన్నారు.

శాసనసభలోని 199 మంది ఎమ్మెల్యేల్లో 46 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. 28 మందిపై తీవ్రమైన క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఒక ఎమ్మెల్యేపై హత్యా నేరం, నలుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలపై హత్యాయత్నం కేసులు ఉన్నాయి.

సవరణ

హైదరాబాద్ సిటీ టాస్క్‌ఫోర్స్ విభాగంలో ఓఎస్డీగా పనిచేస్తున్న పీ రాధాకృష్ణను సిటీ కమిషనర్‌గా నియమించారని శనివారం సంచికలో తప్పుగా ప్రచురితమైంది. ఈ పొర పాటుకు చింతిస్తున్నాము.

ఇఫ్లూలో లైంగిక వేధింపుల నిందితులను శిక్షించాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఇఫ్లూ యూనివర్సిటీలో విద్యార్థినిని లైంగికంగా వేధించిన వారిని కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. బాధితురాలికి అండగా ఆందోళన చేపట్టిన విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాశ్‌నగర్‌లో శనివారం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ.. ఇంగ్లీష్ అండ్ ఫారెన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీలో విద్యార్థినిపై లైంగిక దాడులకు పాల్పడిన ఇద్దరు విద్యార్థులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. ఇఫ్లూ యూనివర్సిటీలో సీసీ కెమెరాల పర్యవేక్షణ లేదని, సరైన వీధిలైట్లు కూడా లేని దుస్థితి ఉన్నారు. అక్కడి అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా యూనివర్సిటీ అధికారులు స్పందించి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. దుండగులను సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు పెట్టి శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు విశాల్ నగర ఉపాధ్యక్షులు దీపిక, నాయకులు గంగ ప్రసాద్, రాహుల్, కార్తీక్, ఆజాద్, దుర్గా, శైలజ, సాయి తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్లూ విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ సంఘీభావం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

హైదరాబాద్‌లోని ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజ్ యూనివర్శిటీ (ఇఫ్లూ) విద్యార్థులకు లింగ న్యాయం, హింస లేని క్యాంపస్ కోసం ధైర్యంగా పోరాటం చేస్తున్న విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సంఘీభావం తెలిపింది. ఈ మేరకు శనివారం ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్య దర్శి విపి సాను, మయుక్ బిశ్వాస్‌లు ప్రకటన చేశారు. విద్యార్థులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించడానికి విశ్వవిద్యాలయ అడ్మినిస్ట్రేషన్ వైపు నిరసన పై దాడిని ఎస్ఎఫ్ఐ ఖండించింది. "అక్టోబరు 18 రాత్రి హైదరాబాద్‌లోని ఇఫ్లూ క్యాంపస్ లో ఒక విద్యార్థినిపై లైంగిక వేధింపులు, శారీరక వేధింపులు జరిగాయి. ఈ భయంకరమైన సంఘటన క్యాంపస్‌లో లింగ సమానత్వ వాతా వరణం లేకపోవడాన్ని మరోసారి బహిర్గతం చేసింది" అని తెలిపింది. "నేరస్తులపై కేసు నమోదు చేయాలి. ప్రాణాలతో బయటపడిన వారికి, విద్యార్థి సంఘానికి న్యాయం జరిగేలా చూడడానికి బదులు, ఈ సంఘటనకు వ్యతిరేకంగా నిరసన తెలిపిన, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా జెండర్ సెన్సిటై షన్ కమిటీని ఏర్పాటు చేయాలని స్వరం వినిపించిన విద్యార్థులపై యూనివర్శిటీ అడ్మినిస్ట్రేషన్ నీచమైన ప్రతీకార చర్యకు పాల్పడింది. నిరసన తెలిపిన విద్యార్థులపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను వెంటనే రద్దు చేయాలి. సంస్థాగత విధులను నిర్వర్తించడం లో పూర్తిగా విఫలమైన, నేరస్థులతో జతకట్టిన ఇఫ్లూ వైస్ చాన్సలర్, అడ్మినిస్ట్రేషన్‌కు అనుగుణంగా వ్యవహరించ వద్దని మేము పోలీసులను డిమాండ్ చేస్తున్నాం. అలాగే వీసీ, ప్రొక్టర్‌లు ఎలాంటి జాప్యం లేకుండా పదవులకు రాజీనామా చేయాలనే విద్యార్థు ల డిమాండ్‌ను పునరుద్ఘాటిస్తున్నాం. విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులకు భంగం కలిగించే విధంగా హింసను ఎంచుకునే వారిపై చర్యలు తీసుకోవాలి" అని పేర్కొంది.

పూణె - ఢిల్లీ విమానానికి బాంబు బెదిరింపు..

- ముంబయిలో ఎమర్జెన్సీ ల్యాండింగ్

ముంబై : పూణె నుంచి ఢిల్లీ వెళ్తున్న ఆకాశ విమానానికి బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. దీంతో విమానాన్ని ముంబయి ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. ఓ ప్రయాణికుడి తన బ్యాగులో బాంబు ఉందని బెదిరించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలో విమానాన్ని ముంబయి ఎయిర్‌పోర్టుకు మళ్లించి, ల్యాండ్ చేశారు. 40 నిమిషాల పాటు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి బాంబు లభ్యం కాకపోవడంతో పోలీసులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

అనంతరం విమానం ఢిల్లీకి బయల్దేరింది. అయితే బాంబు ఉందని బెదిరించిన ప్రయాణికుడు, తనకు ఛాతీలో నొప్పి వస్తుందని చెప్పడంతో, ముంబయిలో విమానం ల్యాండైన వెంటనే ఆస్పత్రికి తరలించారు. అనంతరం అతనికి మెడిసిన్స్ ఇచ్చి పంపించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

FORM NO. 14 [See Regulation 33(2)]
OFFICE OF THE RECOVERY OFFICER - I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)
1st Floor, Triveni Complex Abids, Hyderabad-500001.

DEMAND NOTICE
NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/313/2019 22-09-2023

Andhra Bank
Versus
Radhe Girijana Logistics

To
(CD 1) **M/s. Radhe Girijana Logistics** Rep by its Prop Smt. Rathod Laxmi Bai,W/o. Mr. Ganesh Rathod, H.No.7-119, Plot No.68, Survey No.68/A, Sana Estates, Isnapur, Mutangi, Patancheru Mandal, Sangareddy District T.S. -502300.
(CD 2) **Smt. Rathod Laxmi Bai** W/o Sri Ganesh Rathod, Flat No.405, roin Residency CZEZ Colony, Street No 2, Sanathnagar, Hyderabad

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)** in **OA/831/2018** an amount of **Rs 1,07,98,933.40 (Rupees One Crore Seven Lakh Ninety Eight Thousand Nine Hundred and Thirty Three and Paisa Fourty Only)** along with pendentellite and future interest @ 11.95% Simple Interest yearly w.e.f.**11.04.2019** till realization and costs of Rs. **0 (Only)** has become due against you (Jointly and Severally/ Fully/Limited.)

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **16/11/2023** at **10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, **on this date: 22-09-2023**
Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)

ప్లాస్టిక్ వాడకాన్ని స్వచ్ఛందంగా నిషేధించాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పర్యావరణానికి ప్రమాదంగా మారిన సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా నిషేధించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పిలుపు నిచ్చారు. శనివారం హైదరాబాద్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం నిషేధంపై వర్క్‌షాపు నిర్వహించారు. అందులో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మెన్ రాజీవ్‌శర్మ, ఆయా శాఖల ప్రధాన కార్య దర్శులు, ముఖ్య కార్యదర్శులు పాల్గొ న్నారు. సీఎస్ శాంతి కుమారి మాట్లాడు తూ..ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో స్టీల్, పింగాణీ వస్తువుల వాడకాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ నిషేధం పై ఇప్పటికే ప్రభుత్వం పలు ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ప్లాస్టిక్ నిషేధాన్ని సచివాలయ స్థాయిలో స్వచ్ఛందంగా పాటించడం ద్వారా ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రస్తుతం వినియోగిస్తున్న ప్లాస్టిక్‌లో కేవలం 9 శాతం మాత్రమే రీ-సైక్లింగ్ జరుగుతోందని, మిగిలిన ప్లాస్టిక్ వ్యర్థాలు నాలాలు, చెరువులు, నదీ జలాల్లో కలుస్తూ జీవనానికి పెను ముప్పుగా పరిణమిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే, రాష్ట్రంలోని 142 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 17 లక్షల మంది స్వయం సహాయక బృందాల మహిళలతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై పౌరులను చైతన్య పరుస్తున్నామని తెలిపారు. అదేవిధంగా, ప్రతీ గ్రామంలో చెత్త నుండి ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేస్తున్నామని వివరించారు. కాలుష్య నివారణ మండలి చైర్మెన్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు రాజీవ్ శర్మ మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో వ్యక్తిగంతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్లాటిక్ నిషేధంపై ఇప్పటికే జిల్లా స్థాయిలో కమిటీలున్నాయని, ప్రజా చైతన్య కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో చేపట్టాలని సూచించారు. ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో వినియోగించే ప్రత్యామ్నాయ వస్తువులపై ఏర్పాటు చేసిన ప్రదర్శనను సీఎస్ ప్రారంభించారు. ప్లాస్టిక్ నిషేధంపై ముద్రించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

గాజాలోకి పరిమిత సాయం !

20 ట్రక్కులతో ఆహారం, మందులు ఊసే లేని ఇంధనం

- కైరోలో శాంతి సదస్సు
- రెండు దేశాల ఏర్పాటు దిశగా ప్రణాళిక రూపొందించాలని సూచన



జెరూసలేం, గాజా : ఇజ్రాయిల్ విధించిన అమానుషమైన ఆంక్షలు, దిగ్బంధనంతో గత కొన్ని రోజులుగా ఉక్కిరిబిక్కిరవుతున్న గాజా ప్రజల కోసం ఉద్దేశించిన ఆహార పదార్థాలు, మందులను తీసుకుని 20 రెడ్ క్రిసెంట్ ట్రక్కులు గాజాలో ప్రవేశించాయి. వీటిలో ఇంధనం లేదు. ఇబ్బందులు పడుతున్న ప్రజల సంఖ్యతో పోల్చుకుంటే ఈ 20 ట్రక్కుల సాయం దేనికీ సరిపోదని సహాయక గ్రూపులు పేర్కొంటున్నాయి. ఈ సాయాన్ని గాజాలోని సెంట్రల్, ఉత్తర ప్రాంతాలకు తరలించడమే పెద్ద సవాలుగా వుందని పాలస్తీనా రెడ్ క్రిసెంట్ సొసైటీ (పిఆర్‌సిఎస్) డైరెక్టర్ మార్వాన్ జిలానీ తెలిపారు. ప్రాణాలకు తెగించి ఈ సాయాన్ని బాధితులకు అందజేయాల్సి వుందన్నారు. మరోవైపు ఇజ్రాయిల్ బాంబు దాడులు కొనసాగుతునే వున్నాయి. ఇప్పటివరకు ఈ దాడుల్లో 4,385మంది పాలస్తీనియన్లు మరణించారు. ఇంకా పెద్ద సంఖ్యలో ప్రజలు శిథిలాల కింద వుంటారని భయపడుతున్నారు.

ఇదిలావుండగా, ఈ ఘర్షణలను పరిష్కరించే దిశగా మార్గాలను అన్వేషించేందుకు ఈజిప్ట్ అంతర్జాతీయ సమావేశాన్ని నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో హమాస్ ఒక ప్రకటన విడుదల చేసింది. ఒకపక్క యుద్ధాన్ని అంతం చేసేందుకు ఉద్దేశించిన అంతర్జాతీయ సమావేశం జరుగుతున్నా ఇజ్రాయిల్ దాన్ని పట్టించుకోకుండా బాంబు దాడులు జరుపుతోందని, అన్ని అంతర్జాతీయ విలువలను, ఒప్పందాలను ఇజ్రాయిల్ ఉల్లంఘిస్తోందని స్పష్టమవుతోందని ఆ ప్రకటన విమర్శించింది.

అంతర్జాతీయ చట్టాలను గౌరవించండి : బ్రిటన్

అంతర్జాతీయ చట్టాలను గౌరవించి, గాజాలో ప్రజల ప్రాణాలను కాపాడాలని బ్రిటన్ విదేశాంగ కార్యదర్శి జేమ్స్ క్లావర్లీ ఇజ్రాయిల్ మిలటరీ, ప్రభుత్వాలను కోరారు. ఎన్ని క్లిష్టమైన పరిస్థితులున్నప్పటికీ క్రమశిక్షణ, అంకిత భావం, సంయమనం పాటించాలని ఆయన సూచించారు. కైరో శాంతి సదస్సులో ఆయన మాట్లాడారు. శాంతియుత సహజీవనమే అంతిమంగా విజయం సాధిస్తుందని అన్నారు.

రెండు దేశాల ఏర్పాటు దిశగా ప్రణాళిక

గాజాలో ఉద్రిక్త పరిస్థితులను నివారించేలా, రెండు దేశాల ఏర్పాటు పరిష్కారం దిశగా ఒక ప్రణాళికను రూపొందించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇటలీ, గ్రీక్ నేతలు కైరో శాంతి సదస్సులో అంతర్జాతీయ సమాజాన్ని కోరారు. కొత్త శాంతి క్రమాన్ని ప్రారంభించాల్సిందిగా కూడా గ్రీక్ ప్రధాని కిరియాకోస్ మిత్సోతకిస్ పిలుపిచ్చారు. సుస్థిరమైన రాజకీయ పరిష్కారం మినహా మరే ఇతర మిలటరీ జోక్యాలు ఈ సమస్యను పరిష్కరించలేవని అన్నారు.

సౌదీతో చారిత్రక ఒప్పందాన్ని అడ్డగించేందుకే

సౌదీ అరేబియాతో సాధారణ సంబంధాలను నెలకొల్పుకోకుండా ఇజ్రాయిల్‌ను అడ్డగించే లక్ష్యంతోనే హమాస్ ఈ దాడికి పాల్పడిందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వ్యాఖ్యానించారు. ఇటీవల కాలంలో రియాద్, జెరూసలేంల మధ్య సంబంధాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి.

అమ్మకం ప్రకటన
M/s.బుట్టా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో ఉన్నది)
నమోదిత కార్యాలయం : ఇంటి నెం. 4/14, బుట్టా హౌస్, KPHB రోడ్, మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500081, ఇండియా IN

ఇ-వేలం
ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ కోడ్, 2016 క్రింద

లిక్విడేషన్ ఎస్టేట్‌లో భాగంగా ఏర్పడి ఉండి CIN U45309TG2017PTC114221 కలిగిన **M/s. బుట్టా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో ఉన్నది)** యొక్క దిగువ తెలిపిన ఆసెట్స్ మరియు ఆస్తులు దిగువ టేబుల్‌లో తెలిపిన వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏముందో అదే" ప్రాతిపదికన మరియు "ఎట్టి సహాయం లేనట్టి" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా లిక్విడేటర్‌చే అమ్మకానికి ఉంచబడినవి.

అమ్మకం ఇ-వేలం ప్లాట్‌ఫారం (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో) **www.foreclosureindia.com** లేదా **www.bankauctions.in** ద్వారా నిర్వహించబడును.

ఆసెట్ వివరణ	రిజర్వుధర రూ.లలో	బయానా మొత్తం రూ.లలో	బిడ్ పెంపుదల విలువ రూ.లలో
1) 8-2-541, రోడ్ నెం.7, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ వద్ద గల భూమి & భవనం (భూమి విస్తీర్ణం 5,426.2 చ॥గ॥లు) 2) పైన తెలిపిన లొకేషన్‌లో ఉన్న స్కూల్‌కి సంబంధించి ప్లాంట్ & మెషినరీ, వివరాలు : ఫర్నిచర్, కంప్యూటర్స్, ఆఫీస్ ఎక్విప్‌మెంట్, లైబ్రరీ బుక్స్ మొ॥వి. (ప్రస్తుతం ఈ ఆవరణలో మెరిడియన్ స్కూల్ నడుస్తుంది)	117 కోట్లు	11.7 కోట్లు	25 లక్షలు

గమనిక : 652.3 చ॥గ॥లలో 7/8వ వంతు విస్తీర్ణం గల భూమికి సంబంధించి సిటీ సివిల్ కోర్టులో వివాదం ఉన్నది.
తదుపరి వివరాల కొరకు లిక్విడేటర్‌ను సంప్రదించండి

అర్హత డాక్యుమెంట్ల దాఖలు కొరకు ఆఖరి తేది.	06-11-2023
అర్హత సాధించిన బిడ్డర్లకు తెలియజేసే తేది	09-11-2023
తనిఖీ కొరకు ఆఖరి తేది.	18-11-2023
బయానా కొరకు ఆఖరి తేది.	20-11-2023
ఇ-వేలం తేది.	23-11-2023

1) బయానాను ఖాతాలోకి జమ చేయడం ద్వారా లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా డిపాజిట్ చేయవచ్చును.
2) ఆసక్తిగల దరఖాస్తుదారులు ఆన్‌లైన్ ఇ-వేలం నియమ నిబంధనలు, ఇ-వేలం బిడ్ ఫారం, అర్హతా ప్రమాణాలు, బిడ్డర్లచే డిక్లరేషన్, బయానా ఆవశ్యకత మొ॥ వాటి వివరాలు కలిగిన పూర్తి ఇ-వేలం ప్రాసెస్ ఇన్ఫర్మేషన్ డాక్యుమెంట్ కొరకు **https://bankauctions.in** లో లేదా ఇ-మెయిల్ : **buttainfraliq@gmail.com** (process specific) ద్వారా లభిస్తుంది.
3) లిక్విడేటర్ ఏ సమయంలో అయినా ఇ-వేలం నియమ నిబంధనలలో వేటినైనా అంగీకరించుటకు లేదా రద్దు చేయుటకు లేదా పొడిగించుటకు లేదా మార్పు చేసేందుకు హక్కు కలిగిఉన్నారు. అతను ఎటువంటి కారణాలు తెలియజేయకుండా ఏదేని బిడ్‌ను తిరస్కరించేందుకు హక్కు కలిగి ఉన్నారు. అతను ఏ సమయంలో అయినా ఇ-వేలాన్ని రద్దు చేసేందుకు హక్కు కలిగిఉన్నారు.
4) సాంకేతిక సహాయం కొరకు సంప్రదించండి : శ్రీ ప్రకాష్, ఫోన్ నెం.8142000064, ఇ-మెయిల్ : **prakash@bankauctions.in**, ఇ-వేలం వివరాల కొరకు సంప్రదించండి : లిక్విడేటర్, ఫోన్ నెం.9884504060, ఇ-మెయిల్ : **buttainfraliq@gmail.com.**
5) ఇ-వేలం ప్లాట్‌ఫారం : **https://bankauctions.in**. ఆసక్తిగల బిడ్డర్లు పైన తెలిపిన వెబ్‌సైట్లను సందర్శించి, బిడ్ దాఖలు చేయవలసిందిగా కోరబడుతున్నారు.

సం/- గోనుగుంట మురళి, లిక్విడేటర్
M/s. బుట్టా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్
IBBI Reg. No.: IBBI/IPA-001/IP-P00654/2017-18/11139
AFA చెల్లుబాటు తేది. 15-11-2023
ఇ-మెయిల్ : buttainfraliq@gmail.com
సంప్రదించవలసిన నెం. : +91 9884504060

తేది. : 22-10-2023
ప్రదేశం : హైదరాబాద్

బీజేపీతో రాజ్యాంగానికి ప్రమాదం..

- దళితుల సమస్యలను ఎన్నికల ఏజెండాలో చేర్చాలి : కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీజేపీతో భారత రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉన్నదనీ, దాని స్థానంలో మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్నదని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దళిత బహుజన ఫ్రంట్ అధ్యక్షులు శంకర్ అధ్యక్షతన దళిత, ప్రజాసంఘాలు సంయుక్తంగా నిర్వహించిన సమావేశంలో వెస్లీ మాట్లాడారు. బీజేపీని అధికారంలోకి రాకుండా ఓడించటం ద్వారానే రాజ్యాంగాన్ని కాపాడుకోగలమన్నారు. అట్టడుగు వర్గాలైన దళితుల్లో చైతన్యం కల్పించడం కోసం ప్రజా సంఘాలు, సామాజిక సంఘాల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేయాలని పిలుపునిచ్చారు. దళితుల మీద దాడులు, దౌర్జన్యాలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు రక్షణగా నిలవాల్సిన ప్రభుత్వం పెత్తందారులకు కొమ్ముకాస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగ హక్కులను అమలు చేయడానికి మోడీ ప్రభుత్వానికి ఏ మాత్రం ఇష్టం లేదని చెప్పారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్నే ఎత్తేయాలని కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. కార్పొరేట్, బహుళజాతి కంపెనీల ఒత్తిడికి తలొగ్గి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరించడం, ప్రభుత్వ రంగ పెట్టుబడులను ఉపసంహరించుకోవడం చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లను అమలు చేయడం లేదన్నారు. విస్తారమైన ప్రయివేట్ రంగంలోని ఉపాధిలో రిజర్వేషన్లను అమలు చేయకపోవడం వలన ఉన్నత విద్య చదివిన దళిత విద్యార్థులు ఉపాధికి దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో జరుగుతున్న భూసేకరణలో దళితుల చేతుల్లో ఉన్న అసైన్డ్ భూములను లాక్కుంటున్నారనీ, ఇదేనా? దళితుల అభివృద్ధి అంటే అని ప్రశ్నించారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నదన్నారు. పెత్తందారుల ఒత్తిడి వలన ఆ చట్టానికి నిధులు తగ్గించారని తెలిపారు. దళితులకు మూడెకరాల భూమి ఎటుపోయిందని ప్రశ్నించారు. పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి ఈ ప్రభుత్వానికి చేతులు రాలేదని తెలిపారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారిపై నడిరోడ్డు మీద పెత్తందార్లు నరికి చంపుతున్నా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని విమర్శించారు. అంటరాని తనం, కుల వివక్షను పాలకులే పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయడానికి సిద్ధపడటం లేదన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు, మంత్రి కోనేరు రంగారావు కమిటీ భూ సిఫార్సులను అమలు చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం ముందుకు రావటం లేదని తెలిపారు.

దళితుల సమస్యలను ఎన్నికల ఏజెండాలలో చేర్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకటరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రసాద్, దళిత హక్కుల పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్, డీబీఎస్‌యూ రాష్ట్ర నాయకులు నరసింహ, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ తెలంగాణ కోఆర్డినేటర్ శివలింగం, డీబీఎఫ్ రాష్ట్ర నాయకురాలు పులి కల్పన తదితరులు పాల్గొన్నారు

జూనియర్, రికార్డు అసిస్టెంటు, ఆఫీసు సబార్డినేటర్లుగా గుర్తించండి

- వీఆర్‌ఏలకు ఐడీ కార్డులను కేటాయించండి : ట్రెసా



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైకోర్టులో కేసు ముగిసినందున వీఆర్‌ఏలకు జూనియర్ అసిస్టెంట్లు, రికార్డు అసిస్టెంట్లు, ఆఫీసు సబార్డినేట్లుగా ఐడీ కార్డులు కేటాయించాలనీ, వెంటనే జీతాలు చెల్లించాలని ట్రెసా రాష్ట్ర అధ్యక్షులు వంగ రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.గౌతమ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం హైదరాబాద్‌లో ఈ మేరకు సీసీఎల్‌ఏ, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్‌ను వారు కలిశారు. మిట్టల్ సానుకూలంగా స్పందించారనీ, తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారని వారు తెలిపారు. కార్యక్రమంలో ట్రెసా ఉపాధ్యక్షులు బాణాల రాంరెడ్డి, రమేష్ పాక, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు రమన్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సుధాకర్, జగిత్యాల్ జిల్లా అధ్యక్షులు వకీల్, వీఆర్‌ఏలు, ఆఫీస్ సభార్డినేట్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఆర్టీసీ కార్మికుల సమస్యలు చేర్చండి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో టీఎస్‌ఆర్టీసీ కార్మికుల సమస్యల్ని చేర్చాలని ఎంప్లాయిస్ యూనియన్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శనివారం యూనియన్ ప్రధాన కార్యదర్శి కే రాజిరెడ్డి, కార్యదర్శి జక్లయ్య, హైదరాబాద్ రీజినల్ అధ్యక్షులు రంగ కిషన్ గౌడ్ తదితరులు కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ చైర్మెన్ డీ శ్రీధర్‌బాబును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలతో కూడిన మూడు పేజీల వినతిపత్రాన్ని అందచేశారు.

అధికారంలోకి వస్తే స్థలమే కాదు...

ఇండ్లు కట్టిస్తాం : డీజేహెచ్‌ఎస్ ప్రతినిధులకు శ్రీధర్ బాబు హామీ

తాము అధికారంలోకి వస్తే జర్నలిస్టులకు ఇంటి స్థలమే కాకుండా ఇండ్లు కూడా కట్టించి ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టో కమిటీ చైర్మెన్ శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రణాళికలో జర్నలిస్టుల ఇంటి స్థలం అంశాన్ని పొందుపరుస్తామని పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం డెక్కన్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ (డీజేహెచ్‌ఎస్) ప్రతినిధులు ఆయనకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బొల్లోజు రవి, ట్రెజరర్ చిలుకూరి అయ్యప్ప, డైరెక్టర్లు ప్రతాప్ రెడ్డి, నాగరాజు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా డీజేహెచ్‌ఎస్ అధ్యక్షులు బొల్లోజు రవి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత హైదరాబాదులో మొదటగా డెక్కన్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఏర్పడిందని పేర్కొన్నారు. హైదరాబాదులో పని చేసే జర్నలిస్టులు ఇంటి స్థలానికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యలు, సంక్షేమంపై కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పొందుపరచాలని కోరుతూ జర్నలిస్టుల అధ్యయన వేదిక ఆధ్వర్యంలో కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ చైర్మెన్ శ్రీధర్‌బాబును కలిసి వినతిపత్రం సమర్పించారు. వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్‌రెడ్డి, సాధిక్, నాయకులు కె. శ్రీనివాస్‌రావు, జె వెంకటేశ్వర్లు, మధు, కోశాధికారి సురేష్, కంచరాజు తదితరులు ఉన్నారు.

ఓలా,ఊబర్ దోపిడీ భరించలేకున్నాం

- ప్యాసింజర్ల మద్దతు కోరుతూ బ్రోచర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఓలా, ఊబర్ సంస్థల తీరుతో క్యాబ్ యజమానులు, డ్రైవర్లు ఆర్థిక దోపిడీకి గురవుతున్నారని తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ (టీజీపీడబ్ల్యూయూ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సలావుద్దీన్ అన్నారు. ఈ దోపిడీని ప్యాసింజర్లకు తెలుపుతూ, వారి మద్దతు కోరుతూ రూపొందించిన ప్రత్యేక బ్రోచర్‌ను శనివారంనాడిక్కడ ఆవిష్కరించారు. ఈ బ్రోచర్లను క్యాబ్‌లో సీట్ల వెనుక ఉంచి, వాటిపై ప్యాసింజర్ల అభిప్రాయాలను ట్విట్టర్ వేదికగా వెల్లడించాలని కోరతామన్నారు. యాప్ ఆధారిత క్యాబ్ సర్వీసుల వల్ల దాదాపు పదివేల మంది నిరుద్యోగ డ్రైవర్లు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. డ్రైవర్లకు కనీస వేతనం హామీ లేదనీ, పెట్రోల్, డీజిల్ రేట్లు పెరిగినప్పుడు ప్రోత్సాహకాలను తగ్గిస్తున్నారనీ, డ్రైవింగ్ నిర్వహణ ఖర్చులు, ప్రమాదబీమా వంటి ఎలాంటి రక్షణ చర్యలు యాప్ ఆధారిత కార్పొరేట్ సంస్థలు ఇవ్వట్లేదని వివరించారు. దీనిపై ఆక్స్‌ఫర్డ్‌కు చెందిన ఫెయిర్‌వర్క్ అనే సంస్థ 2020లో చేసిన అధ్యయనం వివరాలను ఈ బ్రోచర్లలో పొందుపర్చామన్నారు.

వాగులో బోల్తా పడిన ట్రాక్టర్

- ముగ్గురి మృతి . కొల్కూర్‌లో ఘటన



నవతెలంగాణ- సదాశివపేట

ట్రాక్టర్ అదుపుతప్పి వాగులో బోల్తా కొట్టడంతో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం కొల్కూర్‌లో శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొల్కూర్ గ్రామానికి చెందిన మంగళి గోపాల్(40), ఈటల రామన్న(56), ఎంపల్లి మల్లేశం(32) ట్రాక్టర్ నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. ట్రాక్టర్ ట్రాలీ టైరు పంచర్ కావడంతో శనివారం ముగ్గురు కలిసి ట్రాక్టర్ ఇంజిన్‌పై బయలుదేరారు. ఇందులో రామన్న ట్రాక్టర్ నడుపుతున్నాడు. గ్రామం దాటి తరువాత సింగూరు ఎడమ కాల్వలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా కొట్టింది. దీంతో ముగ్గురు ట్రాక్టర్ కింద పడి అక్కడికక్కడే మృతిచెందారు. స్నేహితులు ముగ్గురూ ఒకేసారి ప్రాణం కోల్పోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

వాచాతి గ్రామ వీర మహిళలకు జేజేలు

- ఆ పోరాటం దేశానికే స్ఫూర్తిదాయకం
- మద్రాస్ హైకోర్టు తీర్పును అమలు చేయాలి
- అభినందన కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకుల డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తమిళనాడులోని ధర్మపురం జిల్లా వాచాతి గ్రామ గిరిజన మహిళల పోరాట విజయానికి ప్రజాసంఘాల నాయకులు జేజేలు చెప్పారు. 31 ఏండ్లపాటు సాగిన ఆ పోరాటం దేశానికే స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు. మహిళలకు అనుకూలంగా మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును తమిళనాడు ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద తెలంగాణ రైతుసంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం, ఐద్వా, తెలంగాణ గిరిజన సంఘం, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో అభినందన ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. 'పోరాడదాం వాచాతి గ్రామ మహిళల స్ఫూర్తితో, కొనసాగిద్దాం వాచాతి గ్రామ మహిళల పోరాట స్ఫూర్తిని, మద్రాస్ హైకోర్టు తీర్పును అమలు చేయాలి'అంటూ నినాదాలు చేశారు. తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాంనాయక్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు, ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు ఆర్ అరుణజ్యోతి మాట్లాడుతూ వాచాతి గ్రామంలో గత 31 ఏండ్ల క్రితం రెవెన్యూ, అటవీ అధికారులు, పోలీసులు కలిసి ఆ గ్రామం మీద దాడి చేసి 18 మంది మహిళలపై సామూహికంగా లైంగిక దాడికి పాల్పడ్డారని చెప్పారు. ఈ సంఘటనలో మద్రాసు హైకోర్టు దోషులను కఠినంగా శిక్షించడంతోపాటు లైంగిక దాడి బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలంటూ ఈ ఏడాది సెప్టెంబర్ 29న తీర్పునిచ్చిందని గుర్తు చేశారు. సుదీర్ఘ కాలంపాటు వీరోచితంగా పోరాడి న్యాయస్థానంలో విజయం సాధించిన వీర మహిళలకు జేజేలు చెప్పారు. ఈ విజయం దేశంలోని దళితులు, గిరిజనులు, పేద వర్గాలపై దాడులు, లైంగిక దాడులు చేసే వారికి ఒక హెచ్చరిక అని అన్నారు. గిరిజన ప్రాంతాల్లోని అటవీ సంపదను బడా కార్పొరేట్లకు కట్టబెడుతూ అక్కడున్న గిరిజనులను అడవుల నుంచి గెంటేసే ప్రయత్నాలు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్నదని విమర్శించారు. రాష్ట్రంలోనూ గిరిజన ప్రాంతాల్లో అటవీ భూములను, సంపదను కాపాడుకునేందుకు పోరాటం చేస్తున్న గిరిజనులు, పేదలపై అటవీ అధికారులు, పోలీసులు దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపి నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని చెప్పారు. వారికి తగిన బుద్ధి చెప్పాలని హెచ్చరించారు. అమాయక ప్రజలపై ప్రభుత్వాల అండతో అరాచకాలకు పాల్పడే శక్తులకు మద్రాసు హైకోర్టు తీర్పు ఒక చెంపపెట్టని అన్నారు. అమాయక గిరిజనులపై అటవీ, పోలీసు, రెవెన్యూ అధికారులు సాగించే దాడులు, నిర్బంధాలకు హెచ్చరిక లాంటిదన్నారు. 31 ఏండ్లపాటు చారిత్రాత్మక పోరాటంలో బాధిత ప్రజలకు అండగా నిలిచిన తమిళనాడు రైతు, ట్రైబల్ అసోసియేషన్, ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం, ఇతర ప్రజా సంఘాలకు వారు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతుసంఘం నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, అరిబండి ప్రసాదరావు, మూడు శోభన్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బి ప్రసాద్, తెలంగాణ గిరిజన సంఘం అధ్యక్షులు ఎం ధర్మానాయక్, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు కెఎన్ ఆశాలత, కేవీపీఎస్ నాయకులు బి సుబ్బారావు, బాలపీర్, ఎం ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎంలు ఒక్కటే

- సీఎం అవినీతిపరుడంటూ చర్యలు తీసుకోరు?
- ఎంఐఎం అధినేతను నిఘా సంస్థలు ముట్టుకోవు : ప్రజా సంఘాల మ్యానిఫెస్టోల విడుదల సందర్భంగా జస్టిస్ చంద్రకుమార్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఒక్కటేనని జస్టిస్ చంద్రకుమార్ విమర్శించారు. తెలంగాణ సమాఖ్య (సంఘాలు) ఆర్గనైజింగ్ కన్వీనర్ కరుణాకర్ దేశాయి అధ్యక్షతన శనివారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన తెలంగాణ సమాఖ్య సంఘాల ఉమ్మడి మ్యానిఫెస్టో, ప్రజా సంఘాల మ్యానిఫెస్టోల విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాలు పదే పదే సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం ఏటీఎంలాగా మారిందని విమర్శలు చేస్తారే తప్ప...చర్యలెందుకు తీసుకోరని ప్రశ్నించారు. ఎంఐఎం అధినేత ఓవైసీ మైనార్టీల భద్రత, సంక్షేమం కోసం ఉన్నానంటూ చెప్పుకుంటూ వివిధ రాష్ట్రాల్లో స్వల్ప మెజారిటీతో బీజేపీ ఓడిపోయే స్థానాల్లో కమలాన్ని గెలిపించేందుకు అక్కడికెళుతుంటారని విమర్శించారు. ఇప్పటి వరకు ఎంఐఎం పార్టీ పోటీ చేసిన వివిధ రాష్ట్రాల నియోజకవర్గాలను పూర్తిగా పరిశీలిస్తే ఇదే విషయం స్పష్టమైందని తెలిపారు. ఈ మూడు పార్టీలు బయటికి మాత్రమే విమర్శలు చేసుకుంటూ, లోపల లోపాయికారీ ఒప్పందాలు చేసుకున్నాయని చెప్పారు. మతోన్మాద బీజేపీని ఓడించేందుకు తాము ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. ఆ పార్టీకి సహకరిస్తున్న బీఆర్ఎస్, ఎంఐఎంలను కూడా ఓడించేందుకు ఓట్ల చీలిక జరగకుండా ప్రజాసంఘాలు ప్రయత్నించాలని ఆయన సూచించారు. బీఆర్ఎస్ అభ్యర్థులకు ప్రత్యామ్నాయంగా నిలబడ్డ ప్రజాస్వామిక అభ్యర్థులను, వారూ లేని చోట కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. బీజేపీ మనుష్యుల మధ్య విద్వేషాలు పెంచుతూ, ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడేసిందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్‌తో పాటు నిత్యావసర వస్తువుల ధరలు పెంచేసిందనీ, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా అమ్మేస్తున్నదనీ, బ్యాంకుల నుంచి లక్షల కోట్ల రూపాయలు తీసుకుని ఎగవేసిన వారిని వదిలేసిందనీ, నల్లడబ్బు బయటికి వెలికి తీయలేదని విమర్శించారు. ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లా డుతూ పాలకులతో పాటు పాలనా విధానం కూడా మారాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ఆర్థిక దోపిడీతో ప్రభుత్వ ఆదాయం తగ్గిందన్నారు. విచ్చలవిడి జరిమానాలతో ప్రజలను చితకబాదుతున్నారని తెలిపారు. అప్పులు తెచ్చినా కాళేశ్వరం పూర్తి చేయలేదనీ, దక్షిణ తెలంగాణ పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పక్కన పడేశారని విమర్శించారు. ప్రజా సంఘాల కార్యక్రమాలకు ఎన్నికల కోడ్ అడ్డు కాదని స్పష్టం చేశారు. 40 రోజులు ప్రజల మధ్యకు ఐక్యంగా వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వంతో జరిగిన నష్టాన్ని వివరించాలని సూచించారు. సుప్రీంకోర్టు న్యాయవాది నిరూప్ రెడ్డి మాట్లాడుతూ కర్నాటకలో ప్రజా సంఘాలు ప్రత్యామ్నాయ పాలన రావడానికి చేసిన ప్రయత్నాలను వివరించారు. ప్రధాని మోడీ ప్రచారం చేసిన ప్రతి నియోజకవర్గంలో బీజేపీ ఓడిపోయిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో ప్రజలు కోరుకుంటున్న ప్రత్యామ్నాయం రావడానికి ఇక్కడి ప్రజా సంఘాల అలాంటి క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమలంలో సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవళి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ సమాఖ్య ఉమ్మడి మ్యానిఫెస్టో 28 ప్రజాసంఘాల మ్యానిఫెస్టోలను విడుదల చేశారు.

అమరుల త్యాగాల స్ఫూర్తి

- సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర
- సైబరాబాద్ కమిషరేట్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం



నవతెలంగాణ-మియాపూర్

పోలీసు అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర అన్నారు. శనివారం సైబరాబాద్ కమిషరేట్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ముందుగా అమరవీరుల స్మారక స్థూపానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పోలీసులు జాతి సేవకు పునరంకితం కావాలన్నారు. విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీసుల త్యాగాలను నిత్యం స్మరించుకోవడం అందరి బాధ్యత అన్నారు. దేశ భద్రత చూసుకునే బాధ్యత సైనికులదైతే, దేశంలోని అంతర్గత భద్రత చూసుకునే బాధ్యత పోలీసులదని చెప్పారు. సమాజంలో ఎవరికి ఏ కష్టం, నష్టం, వచ్చినా ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసేనని అన్నారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసులు ప్రజారక్షణ, శాంతి పరిరక్షణ కోసం నిరంతరం ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉండి విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజల కోసం జీవించి, మరణించే పోలీసులకి.. ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం చేసిన త్యాగానికి గౌరవం చూపించడం మనందరి బాధ్యత అన్నారు. పోలీసులు విధి నిర్వహణలో క్రమశిక్షణతో పని చేయాలన్నారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా దాదాపు 189 మంది పోలీసులు విధి నిర్వహణలో అమరులయ్యారని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ అడిషనల్ సీపీ అడ్మిన్ అవినాష్ మహంతి, సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ నారాయణ్‌నాయక్, డీసీపీ అడ్మిన్ రవిచందన్‌రెడ్డి, బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు, మాదాపూర్ డీసీపీ సందీప్, శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి, రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి, మేడ్చల్ డీసీపీ శబరీష్, డీసీపీ రోడ్ సేఫ్టీ ఎల్‌సి నాయక్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, సీస్‌డబ్ల్యూ ఏడీసీపీ శ్రీనివాస్ రావు, ఏడీసీపీలు, ఏసీపీలు, సీఏఓ అకౌంట్స్ చంద్రకళ, సీఏఓ అడ్మిన్ గీత, ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌ఐలు పాల్గొన్నారు.

లండన్‌లో ఆరుగ్యారంటీల పథకాలపై ఎన్‌ఆర్‌ఐల ప్రచారం

- టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ గంప వేణుగోపాల్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఆరు గ్యారంటీ పథకాలపై నూరు గ్యారంటీ సీట్ల లక్ష్యంతో లండన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్టు టీపీసీసీ ఎన్నారై సెల్ యూకే కన్వీనర్ గంప వేణుగోపాల్ తెలిపారు. టీపీసీసీ మ్యానిఫెస్టో కమిటీ చైర్మెన్, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఈమేరకు శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల ప్రచారానికి సంబంధించి ఎన్నారైలకు మార్గదర్శనం చేశారు. యువత, మహిళ, రైతులకు కాంగ్రెస్ ఇవ్వబోయే వివిధ సంక్షేమ పథకాలను వివరించారు. విద్యార్థుల కోసం రూ.5 లక్షల ఏటీఎం కార్డు, రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రభుత్వంలోకి రాగానే మెగా డీఎస్సీ ఏర్పాటు చేసి, ఏకకాలంలో భారీ సంఖ్యలో ఉద్యోగ భర్తీ నింపడం వంటి పథకాలు వివరించారు. గల్ఫ్ సంక్షేమం బోర్డు, ఎన్నారై సెల్ ఏర్పాటుపై మ్యానిఫెస్టోలో పొందుపరిచే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఆరు గ్యారంటీ పథకాలతో ప్రజల్లోకి వెళ్లి 100 సీట్లు గెలిచే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు రంగుల సుధాకర్ గౌడ్, రాకేష్ బిక్కుమండ్ల, మంగళారపు శ్రీధర్ అడ్వైజరరీ బోర్డు సభ్యులు గంగసాని ప్రవీణ్ రెడ్డి, కార్యదర్శి శ్రీధర్ నీలా, మహిళా విభాగం కో ఆర్డినేటర్ మేరీ, టీపీసీసీ ఎన్నారై సెల్ సభ్యులు శ్రీనివాస్, అజయ్, కళ్యాణ్, సయ్యద్, సాయితోపాటు తదితరులు 50 మంది సభ్యులు పాల్గొన్నారు.

భూ సంస్కరణలను విస్మరించిన ఎన్నికల మ్యానిఫెస్టోలు

- తెలంగాణ దళిత సంఘాల జేఏసీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో భూమిలేని 56 శాతం దళితులకు భూ పంపిణీ చేస్తామని ఎ ఒక్క రాజకీయ పార్టీ హామి ఇవ్వకపోవడం సిగ్గుచేటని తెలంగాణ దళిత సంఘాల జేఏసీ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో డీబీఎఫ్, డీబీఎస్‌యు, పీఎంసీల అధ్వర్యంలో '2023 అసెంబ్లీ ఎన్నికలు దళితుల ఎజెండా' పై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, పీఎంసీ రాష్ట్ర కన్వీనర్ ఎస్.శివలింగం, డీబీఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. నర్సింహ , సీనియర్ సామాజిక కార్యకర్త రాంచద్రయ్య, డీబీఎఫ్ రాష్ర కార్యదర్శి పులి కల్పన మాట్లాడుతూ భూమి దళితులకు ఆత్మగౌరవం అందిస్తున్నదని తెలిపారు. నిర్లక్ష్యానికి గురవుతున్న దళితుల సమగ్ర అభివృద్ధికి రాజకీయ పార్టీలు ఎన్నికల మ్యానిపెస్టోల్లో చేర్చకపోవడం తగదని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాల పేరుతో పేదలకు గతంలో పంపిణీ చేసిన భూములను తిరిగి స్వాధీనం చేసుకోబోమని పార్టీలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దాదాపు పది లక్షలకు పైగా వున్న కౌలు రైతులకు వ్యవసాయ పథకాలను, రైతుబంధును అమలు చేస్తామని హమి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. భూ సిలింగ్ పరిమితిని పదెకరాలకు తగ్గించాలనీ, భూ హక్కులను హరిస్తున్న ధరణిలో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. పహణిలో కబ్జాదారు కాలాన్ని తెలంగాణా ప్రభుత్వం తొలగించినందున తిరిగి అనుభవదారు కాలాన్ని తిరిగి చేర్చాలని కోరారు. భూ సంస్కరణలను, భూ అభివృద్ధి పథకాలను అమలు చేస్తామని పార్టీలు హామి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రయివేటుమెడికల్ కాలేజీలు ఉపకారవేతనాలు చెల్లించాలి

- డాక్టర్ రాజీవ్ నాయక్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్


రాష్ట్రంలో ప్రయివేటు మెడికల్ కాలేజీలు ఇంటర్నీలు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు వెంటనే ఉపకారవేతనాలు చెల్లించాలని తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ (టీజూడా) సలహాదారు డాక్టర్ ఎం.రాజీవ్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ రెగ్యులేషన్, 2000 రెగ్యులేషన్ 13 ప్రకారం ప్రభుత్వ మెడికల్ కాలేజీల మాదిరిగా ప్రయివేటు మెడికల్ కాలేజీలు ఉపకారవేతనం ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు కూడా ఇది వరకే ఉత్తర్వులు ఇచ్చిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో వేతనం ఇవ్వకుండా పని చేయించుకోవడమంటే వెట్టిచాకిరి కిందికే వస్తుందని హెచ్చరించారు. ఈ విషయంపై నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ)కి ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు.

కాంట్రాక్ట్ ఏఎన్ఎంల ఎరియర్స్ చెల్లంచాలి- టీయుఎంహెచ్ఇయూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంల ఎరియర్స్ చెల్లించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లో యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్, రాష్ట్ర అధ్యక్షులు ఎండీ ఫసియొద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదానాయక్ లు డీహెచ్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ ఏడాది సెప్టెంబర్ 2న కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలు సమ్మె విరమించిన సందర్భంగా సమ్మె కాలపు వేతనాలు, పీఆర్సీ ఎరియర్స్ చెల్లిస్తామని ప్రభుత్వం తరపున డీహెచ్ ఇచ్చిన హామీని వారు గుర్తుచేశారు. ఈసీ ఏఎన్ఎం, హెచ్‌ఆర్‌డీ ఏఎన్‌ఎంలకు చెల్లించలేదనీ, వాటిని వెంటనే చెల్లించాలని కోరారు. పీఆర్సీ ఎరియర్స్ రూ.33.54 కోట్లు చెల్లించేందుకు అంగీకరించారనీ, సంబంధిత మంత్రిని కలిస్తే వెంటనే విడుదల చేస్తామని చెప్పినప్పటికీ రాలేదని తెలిపారు. దసరా పండుగ నేపథ్యంలో వాటిని వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంల సమస్యలపై వేసిన కమిటీ ప్రభుత్వానికి నివేదిక పంపే ముందు యూనియన్లతో సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ నిర్ణయాలు ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు ప్రభుత్వం తీసుకున్న చర్యలు గనుక ఎన్నికల కోడ్‌తో సంబంధం లేకుండా వెంటనే పూర్తి చేయాలని వారు కోరారు.

దేశంలో రైలు మొహం చూడని ప్రాంతాలు ఎన్నో వున్నాయి. బస్సు సౌకర్యం లేని గ్రామాలు వేలల్లో ఉన్నాయి. పురిటిలోనే చనిపోయే బిడ్డలు, రక్తహీనతతో బతికే మహిళలు కోట్లల్లో ఉన్నారు. దేశంలోని చాలా ప్రాంతాల్లో నేటికీ ఆడపిల్లలకు చదువు నిషిద్ధం. భ్రూణ హత్యలు ఇప్పటికీ సాగుతున్నాయి. వరకట్న పీడితులు కుల, మతాలకతీతంగా కోట్లల్లో ఉన్నారు. పైగా 'సతీ సహగమనం ఉండాల్సిందే'నని నేటి ఉత్తర భారత దేశ బీజేపీ నాయకులు వాదిస్తున్నారు. 'అంటరానితనం నిషేధం' అనే చట్టాన్నే రద్దు చేయమని వి.హెచ్.పి. గతంలోనే డిమాండు చేసిన విషయం మనం మరువరాదు.



థాంక్స్ మోడీజీ!

చందమామ రావే, జాబిల్లి రావే! అంటూ చిన్న పిల్లలకు గోరు ముద్దలు తినిపిస్తూ పాడే పాట తెలుగు వారందరికీ చిరపరిచయమే. ఇన్నేండ్లుగా పిలిచినా సదరు జాబిల్లి రాకపోయే సరికి మనల్నే అక్కడికి పంపే ఏర్పాటు చేస్తున్నారు భారత ప్రధాని. అందుకు ఆయనకు థాంక్స్ చెప్పాలి కదా! కొండ మహ్మద్ గారి దగ్గరికి రాకపోతే మహ్మద్ గారే కొండ దగ్గరికి వెళ్ళారని కదా చెప్తారు. 2035 నాటికి అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారట! 2040 నాటికి తొలి భారతీయుణ్ణి చంద్రుడిపైకి పంపాలని ప్రధాని శాస్త్రవేత్తలకు దిశానిర్దేశం చేశారని మీడియాలో వచ్చింది. శుక్రగ్రహం, అంగారక గ్రహాల్ని కూడా శోధించే పనిలోకి మన శాస్త్రవేత్తలు ఉపక్రమించాలని మోడీ డైరెక్షనట! దానికి సందేహమేముంది? మన సైంటిస్టులు అంతటి ఘటికులే! 'భక్తులు' పారవశ్యంతో ఆనందతాండవం మొదలుపెట్టారు. కొందరు మధ్య తరగతి ఓటర్లు చొంగ కార్చడం కూడా మొదలైంది.

సిద్దిపేట నుండి మనోహరాబాద్‌కు రైలేసినంత తేలిగ్గా, వర్చువల్‌గా దానికి జండా ఊపినంత సులువుగా చంద్రుడిపై మానవ కాపురాలు ఏర్పాటు చేసినట్లు, దాన్లో కొందరు వెంచర్లేసినట్లు ప్రధానికి కలలొస్తున్నాయేమో! పూలల్లోంచి తేనే మోసుకొచ్చి బ్యాంకు లాకర్లలో పోస్తున్నట్లు ఊహా లోకాల్లో విహరిస్తున్నారు మరికొందరు. 'రసపట్టులో తర్కం కూడదని' మాయాబజార్‌లో శ్రీకృష్ణుడు రుక్మిణితో అన్న మాటలు ప్రస్తుత పరిస్థితికి వర్తింపజేస్తే ఎన్నికల రసకందాయంలో ఉండగా మోడీ బృందంతో జనం తర్కించరాదని తాత్పర్యం.

ప్రపంచంలోకి ఒకసారి తొంగి చూద్దాం. అమెరికా దేశానికి చెందిన శత సహస్ర కోటీశ్వరుడు ఎలాన్‌మస్క్ ప్రారంభించిన స్పేస్ - ఎక్స్ అంతరిక్షంలో ఎనిమిది రోజులు తిరిగి రావడానికి అయ్యే ఖర్చు ఒక మనిషికి రూ.415 లక్షల కోట్లు. భూమి నుండి వంద కిలోమీటర్ల దూరానికి అయ్యే ఖర్చది. చంద్రుడు భూమి నుండి 3,84,400 కి.మీ. దూరం. అక్కడికెళ్ళడానికి ఖర్చెంతవుంది? అంత డబ్బు పెట్టగలిగే వారు దేశంలో ఎందరుంటారు? అసలు వెళ్ళే వారెవరు? స్పేస్ ఎక్స్‌ను 2023లో వందసార్లు పంపాలనుకుంటే అక్టోబర్ 18 నాటికి 73 సార్లే పంపగలిగారట అమెరికాలో. మిగిలిన 2 నెలల్లో పాతిక సార్లు పంపగలరా అనే సందేహం ఉంది. ఇప్పటికే ఎలాన్‌మస్క్, జెఫ్ బేజోస్ వంటి వాళ్లు ఒక చెక్కరేసి వచ్చారు. ఇటీవల సముద్ర గర్భంలో ఏమైనా సంపద నిక్షిప్తమై ఉందా అని పరిశీలించేందుకు 'ఓషన్‌గేట్' పేర నలుగురు కూచునే బుల్లి సబ్ మెరీన్ తయారు చేశారు అమెరికన్లు. దాన్లో ప్రయాణించి సముద్ర గర్భ సంపద శోధించాలంటే 2,50,000 అమెరికన్ డాలర్లు... అంటే 2 కోట్ల ఐదు లక్షల యాభై వేల రూపాయలు. నలుగురెక్కాల్సిన దాన్లో ఇటీవల ఒకడ్ని కింద కూచోబెట్టి సముద్రంలోకి దింపితే సముద్ర గర్భంలో అది లోనికి పేలిపోయింది (ఇంప్లోడ్). అందులో ఎక్కిన శతకోటీశ్వర్లు కలికానికి కూడా కనపడకుండా పోయారు. అమెరికా ప్రభుత్వం ప్రస్తుతం ఆ మిషన్‌ను ఆపేసింది. అత్యంత ధనిక దేశంలో కనపడే దృశ్యాలివి.

మన దేశంలో బాగా సంపన్నులు నివసించే అహ్మదాబాద్ - ముంబైల మధ్య బులెట్ ట్రెయిన్ ప్రాజెక్టుకు 2015లోనే తెరలేపాడు మోడీ సాబ్. ఇదిగో... అదిగో అన్న బులెట్ ట్రెయిన్ ఇంకా పురిటినొప్పుల దశలోనే ఉంది. ప్రయాణానికి పట్టే సమయం, అయ్యే ఖర్చు (అప్పటికున్న అంచనాల ప్రకారం) చూసి విమానంలో పోవచ్చు కదా అనే చర్చ ప్రారంభమైంది. మన ప్రధాని తన వైఫల్యాలను కనపడనీయరు కాబట్టే దేశమంతా వందేభారత్ రైళ్ళను ఉరుకులు పెట్టిస్తున్నాడు. మధ్య తరగతి సెల్ఫీలు, సోషల్ మీడియాలో పోస్టులు షరా మామూలే! పాలకుల కాళ్లు, కళ్లు నేలపై ఉంటే పాలన సవ్యంగా ఉంటుంది.

దేశంలో రైలు మొహం చూడని ప్రాంతాలు ఎన్నో వున్నాయి. బస్సు సౌకర్యం లేని గ్రామాలు వేలల్లో ఉన్నాయి. పురిటిలోనే చనిపోయే బిడ్డలు, రక్తహీనతతో బతికే మహిళలు కోట్లల్లో ఉన్నారు. దేశంలోని చాలా ప్రాంతాల్లో నేటికీ ఆడపిల్లలకు చదువు నిషిద్ధం. భ్రూణ హత్యలు ఇప్పటికీ సాగుతున్నాయి. వరకట్న పీడితులు కుల, మతాలకతీతంగా కోట్లల్లో ఉన్నారు. పైగా 'సతీ సహగమనం ఉండాల్సిందే'నని నేటి ఉత్తర భారత దేశ బీజేపీ నాయకులు వాదిస్తున్నారు. 'అంటరానితనం నిషేధం' అనే చట్టాన్నే రద్దు చేయమని వి.హెచ్.పి. గతంలోనే డిమాండు చేసిన విషయం మనం మరువరాదు. తాజా మానవాభివృద్ధి సూచికలో 191 దేశాల్లో మన దేశం 132 వ స్థానంలో ఉంది. రాకెట్లు, చంద్రునిపై నివాసం సంగతి సరే, ముందు ప్రభుత్వాలు వీటిని సరి చేయాలి. లేదా ఆ పాలకుల్ని మనం సరిచేయాలి.

సంపాదకీయం

చంద్రబాబు కేసులు, తెలుగు రాష్ట్రాల రాజకీయాలు


తెలకపల్లి రవి

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఫైబర్‌నెట్ స్కాం కేసులో దాఖలు చేసుకున్న ముందస్తు బెయిలు పిటిషన్‌ను సుప్రీం కోర్టు నవంబర్ తొమ్మిదో తేదీకి వాయిదా వేయడం వూహించిన పరిణామమే. స్పష్టంగా తెలియకపోయినా ఇది త్వరగా ఒక కొలిక్కి రాబోదని మాత్రం అందరూ భావించారు. ఇప్పటి వరకూ ఏసిబి కోర్టు హైకోర్టు సుప్రీంకోర్టు మూడు చోట్ల కూడా న్యాయ మూర్తుల ఆదేశాలు స్పందనలూ ఆ విధమైన సంకేతాలిస్తున్నాయి. వాస్తవానికి మొదట్లోనైతే ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అరెస్టు తర్వాత మాట్లాడుతూ కాస్త ముందు వెనకగా బెయిలు వచ్చేస్తుందన్నట్టే వ్యాఖ్యానించారు. సిద్ధార్థలూథ్రా వంటి ప్రసిద్ధ అడ్వకేట్ ఏసిబి కోర్టుకు వచ్చి వాదించాక ఇక తిరుగుండదనీ చాలామంది అనుకున్నారు. జగన్ ప్రభుత్వం ఆయన్ను పదమూడు రోజులైనా కస్టడీలో వుంచాలని కక్షగా వుందని అది తీరిపోతే పర్వాలేదని లెక్కలేశారు. అయితే ఆ అంచనాలేవీ ఆచరణలో నిజం కాలేదు. ఈ క్షణంలోనైతే చంద్రబాబుపై వున్న కేసుల భవిష్యత్తు అనిశ్చితంగానే వుంది. నవంబరు 9న కూడా విచారణ జరిగేది ఫైబర్‌నెట్ కేసులో ముందస్తు బెయిలు గురించే. 8వ తేదీన క్వాష్ తీర్పు వస్తుందనే అంచనా వుంది. మేము రిజర్వు చేసిన ఆ తీర్పు వచ్చాక ఈ ఫైబర్ కేసు తీసుకుంటే బావుంటుందని జస్టిస్ అనిరుధ్ బోస్ అనడం కూడా అందుకు అవకాశమిస్తున్నది. ఏమైనా చంద్రబాబు అరెస్టు విచారణల తీరుతెన్నులు ప్రధానంగా ఏపీ రాజకీయాల్లోనే గాక తెలంగాణలోనూ ఒకింత చర్చనీయంగా మారాయి.

రెండు వైఖరులు

ప్రాథమికంగా ఈ విషయంలో రెండు వైఖరులు వున్నాయి. ఏదైనా ఆరోపణ వుంటే మామూలుగా అరెస్టు చేసి విచారించవచ్చు గానీ రాజకీయ కక్షతో రాత్రిపూట ఎక్కడో అరెస్టు చేయడం, వరుస కేసుల ఉచ్చు పన్నడం సరికాదన్న అభిప్రాయం అందరి లోనూ వుంది. దేశ వ్యాపితంగానూ ఎక్కువ మంది ఇదే భావం వెలిబుచ్చారు. అసలు తప్పు జరగనేలేదు అన్నీ అభూత కల్పనలేనన్న తెలుగుదేశం వాదన మరొకటి. రాజకీయాభిప్రాయాలు ఎలా వున్నా ఏసిబి కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకూ విచారణ ప్రక్రియలో పాలుపంచుకున్న కొద్ది తీర్పులను బట్టి నిర్ణయాలు వుండే పరిస్థితి సహజంగా వస్తుంది. ఎందుకంటే కేసులు కోర్టుల్లో వున్నప్పుడు నిర్దోషిగా విడుదల చేయాలనే నినాదం ఇతరుల నుంచి వచ్చే అవకాశం వుండదు. గతంలో జగన్ పైన వున్న కేసులతో పోల్చి చూడడం కూడా రాజకీయ విమర్శల వరకూ చెల్లుతుంది గాని చట్టపరంగా నిలిచేది కాదు. మరో వైపున జైలు అధికారుల తీరు, చంద్రబాబు ఆరోగ్యంపై ఫిర్యాదులు వీటిని ప్రజాస్వామిక ప్రమాణాలతోనూ మానవీయంగానూ పరిశీలించి చక్కదిద్దడం అవసరమవుతుంది. ఏసిబి కోర్టు వైద్య నివేదికలు కోరడం, ములాఖత్‌లను పెంచడం వంటివి ఆ విధంగా వచ్చిన చర్యలే. ఇప్పుడు హైకోర్టు వెకేషన్ బెంచ్ ఆయన ఆరోగ్య సంబంధమైన వాదనలను విచారించే అవకాశముంది. ఇవన్నీ కోర్టుల్లో జరుగుతుంటే బయట వైసీపీ నాయకులు మంత్రులు దాడి చేయడం మరో వైపున టీడీపీ నేతలు ఏ పొరపాటూ లేదని రకరకాలుగా వాదించడం ఆ రెండు పార్టీల తగాదాలో భాగమే. టీడీపీ నిరసనలను అడ్డుకోవడం ముందస్తుగా గృహ నిర్బంధాలు అరెస్టులు చేయడం ప్రజాస్వామిక పద్ధతి కానేకాదు.

తనను అరెస్టు చేస్తారని బహిరంగంగా చెబుతూ వచ్చిన చంద్రబాబు ముందస్తు కోసం ఎందుకు ప్రయత్నించలేదనే సందేహాలు, వాటికి చాలా సమాధానాలు వున్నాయి. క్రిమినల్ కేసు గనక బెయిలు రాదనే మాట ఒకటైతే సిఐడి పెట్టిన సెక్షన్లు కూడా ముందస్తుకు అవకాశమిచ్చేలా లేవని న్యాయ నిపుణులు కొందరు చెప్పారు. చంద్రబాబు లాయర్లు ఏసిబి కోర్టు కస్టడీ ఇచ్చాక కూడా బెయిల్ గాకుండా గృహ నిర్బంధం కోరారు. బెయిలు కోసం హైకోర్టుకు వెళ్లడం గాక క్వాష్ పిటిషన్ వేసి మొత్తంగా ఆయనను తప్పించాలని కోరారు. ప్రభుత్వ సేవకులపై చర్య ప్రారంభించే ముందు పై అధికారి అనుమతి తీసుకోవాలని చెప్పే సెక్షన్ 17ఎ అమలు చేయలేదనే పాయింటుపైనే వాదించారు సిద్ధార్థ లూథ్రా. హైకోర్టులో దాన్ని కొట్టివేశాక సుప్రీంకోర్టులోనూ అదే కొనసాగిస్తున్నారు. ఇందులో ఇతర బహుముఖ ప్రయోజనాలు వుండొచ్చు. దీనిపై ఇప్పటికే భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనాయి. 2018లో స్కిల్ కేసు విచారణ ప్రారంభించే నాటికి 17ఎ లేదని, అసలు నేరాలు జరిగాయంటున్నది 2015-16 గనక అది అసలే వర్తించబోదని ప్రభుత్వ న్యాయవాది ముకుల్ రోహత్గీ చెప్పారు. 17ఎ కింద గవర్నర్ అనుమతి తీసుకోవడం అనేది నిజాయితీ పరుల కోసం ఏర్పాటు చేసిన ఒక ముందు జాగ్రత్త తప్ప అవినీతికి రక్షణ ఛత్రం కాదని ప్రభుత్వం తరపున తదితరులు వాదించారు. హైకోర్టులో దీనిపై క్వాష్‌ను కొట్టివేసిన జస్టిస్ శ్రీనివాసరెడ్డి కూడా అవినీతి చట్టం 17ఎ వర్తింపు ఎలా వున్నా ఇతర ఐపిసి సెక్షన్ కింద వున్న అభియోగాలైనా విచారించాలని చెప్పారు.

సుప్రీంలో వాదనలు

ప్రభుత్వాలు కక్ష సాధింపునకు పాల్పడకుండా నిరోధించడం కోసమే 17ఎ ఏర్పాటైందని సిద్ధార్థ లూథ్రా హరీష్ సాల్వే పలుసార్లు చెప్పారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు అధికార విధినిర్వహణలో భాగంగా చేసిన వాటిపై దర్యాప్తు చేసేప్పుడు గవర్నర్ అనుమతి తీసుకోలేదు గనక అరెస్టు, తర్వాత రిమాండు ఉత్తర్వు చెల్లవనీ అప్పుడు కేసు నిలవదనీ వారు వాదించారు. చంద్రబాబుకు సంబంధం లేదంటూనే ఆయన విధినిర్వహణలో భాగంగా చేశారని చెప్పడం ఎలా పొసుగుతుందని రోహత్గీ ఎదురు వాదన చేశారు. అవినీతి కేసులతో పాటు ఐపిసి సెక్షన్లు కూడా వున్నాయి గనక వాటి కోసమైనా ఏసిబి కోర్టు విచారించవలసి వుంటుందని హైకోర్టు చెప్పిన సంగతి గుర్తు చేశారు. ఈ విచారణ చంద్రబాబు ప్రభుత్వ హయాంలోనే కేంద్రం ప్రారంభించింది కనుక కక్షసాధింపు ఆరోపణ అర్థం లేదనీ ఆయన సమర్థించారు. (అది జిఎస్‌టి ఎగవేతకు సంబంధించిందే గానీ స్కిల్‌స్కామ్ కాదన్నది చంద్రబాబు లాయర్ల వాదన)17ఎ తో సమానమైన 6ఎ ఢిల్లీ స్పెషల్ పోలీస్ యాక్ట్(సిబిఐ) విషయంలో గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు తమకు అనుకూలంగా వుందని రోహత్గీ ఉదహరించారు. 17 ఎ సవరణ చేసేప్పుడు ఇది గతకాలానికి కూడా వర్తిస్తుందని నిర్దిష్టంగా పేర్కొనలేదని మరో వాదన తీసుకొచ్చారు. కానీ అసహజ శృంగారం విషయంలో 377 సెక్షన్‌ను



ప్రభుత్వాలు కక్ష సాధింపునకు పాల్పడకుండా నిరోధించడం కోసమే 17ఎ ఏర్పాటైందని సిద్ధార్థ లూథ్రా హరీష్ సాల్వే పలుసార్లు చెప్పారు. ముఖ్య మంత్రిగా చంద్రబాబు అధికార విధి నిర్వహణలో భాగంగా చేసిన వాటిపై దర్యాప్తు చేసేప్పుడు గవర్నర్ అనుమతి తీసుకోలేదు గనక అరెస్టు, తర్వాత రిమాండు ఉత్తర్వు చెల్లవనీ అప్పుడు కేసు నిలవదనీ వారు వాదించారు. చంద్రబాబుకు సంబంధం లేదంటూనే ఆయన విధినిర్వహణలో భాగంగా చేశారని చెప్పడం ఎలా పొసుగుతుందని రోహత్గీ ఎదురు వాదన చేశారు.

సవరించినపుడు అది గతంలో వున్న అలాంటి కేసులకు కూడా వర్తిస్తుంది కదా అని కోర్టు ప్రశ్నించినపుడు దాని స్వభావం వేరని రోహత్గీ వివరించారు. ఫెరా ఫెమా చట్టాలు మారినా పాత తప్పులు అలాగే వుంటాయన్న ఉదాహరణ ఇక్కడ వర్తిస్తుందన్నారు. ఒక నేరం జరిగిన తర్వాత చట్టం మారినా మౌలికంగా నేరం మాసిపోదన్నారు. రఫేల్ కేసులో సుప్రీంకోర్టు స్వయంగా 17ఎ వెనకటి కాలానికి కూడా వర్తిస్తుందని చెప్పినట్టు సాల్వే చెబితే అది కేవలం జస్టిస్ జోసఫ్ ఒక్కరి అభిప్రాయం మాత్రమేననీ, మిగిలిన ఇద్దరూ ఆ ప్రస్తావనే తేలేదని రోహత్గీ తెలిపారు. తాజాగా కర్నాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ అక్రమాస్తుల కేసులోనూ 17ఎ వర్తించబోదని హై కోర్టు చెప్పిన తీర్పును ఉటంకించారు. అదే యడ్యూరప్ప విషయంలో గవర్నర్ అనుమతి నిరాకరించినా సిబిఐ చర్య తీసుకుంది. కానీ17 ఎ వర్తిస్తుందని సుప్రీంకోర్టు ఉపశమనం కలిగించింది.

రెండు రాష్ట్రాలపై ప్రభావం

క్వాష్‌పై తీర్పు ఇచ్చిన తర్వాత ముందస్తు బెయిల్ కేసు దీన్ని వింటే బావుంటుందని జస్టిస్ బోస్ సూచించగా అప్పటివరకూ అరెస్టు చేయకుండా గతంలో వున్న అవగాహనను కొనసాగించాలని లూథ్రా కోరారు. ఇప్పటికే మరోకేసులో కస్టడీలో వున్న వారి విషయంలో మిగిలిన కేసులు కూడా అమలులోకి వస్తాయనీ, సాంకేతికంగా ముందస్తు బెయిలు అమలయ్యే అవకాశమే వుండదని ప్రభుత్వం తరపున రంజిత్ కుమార్ స్పష్టం చేశారు. నవంబరు 8 వరకూ ఆగడానికి సిద్ధమేకానీ ఇప్పటికే వాటిపై ఏసిబి కోర్టు ముందు విచారణ జరుగుతున్నదని తెలిపారు. లూథ్రా అభ్యర్థనపై 9వ తేదీకి కేసు విచారణ వాయిదా పడింది. ఈ లోగా ఆరోగ్యం విషయమై హైకోర్టు వెకేషన్ బెంచిగనక ఏదైనా ఉపశమనం ఇచ్చే అవకాశం మాత్రం ఇంకా వుంది, ఈ కొద్ది రోజుల వ్యవధిలో హైకోర్టు వెకేషన్ బెంచ్ ఆ విధమైన వైఖరి తీసుకుంటుందా అనేది చూడవలసిందే. సాల్వే తన చివరి వాదనల్లో 17ఎ చంద్రబాబుకు మాత్రమే గాక స్కిల్ కేసు నిందితులైన అధికారులందరికీ వర్తిస్తుం దని చెప్పడం,అదివర్తిసే జరిగిన దర్యాప్తు మొత్తం నిలవదని వాదించడం గమనించదగింది. స్కాం అంటూ ఆరోపణలు వచ్చినపుడు మొత్తం వదిలేస్తే ఎలా అన్నట్టు న్యాయమూర్తుల కొన్ని ప్రశ్నలుండటం గమనించదగింది. అవినీతి నిరోధక చట్టంలో ఒక అంశాన్ని చూపి ఆపితే అసలు అవినీతి నిరోధం అన్న మౌలిక లక్ష్యం దెబ్బ తింటుందని కూడా వ్యాఖ్యానించారు. సాంకేతికంగా 17ఎ వర్తింపు గురించి రోహత్గీని కూడా అంతే నిశితంగా ప్రశ్నించారు. చివరకు తీర్పు ఎలా వుంటుందనే దానిపై ఎవరి అంచనాలు ఆశలు వారికి వున్నా అవినీతి కేసుల పేరిట మోడీ హయాంలో చాలా చోట్ల హడావుడి జరుగుతున్న పరిస్థితుల్లో దీన్ని కూడా సుప్రీంకోర్టు తేలిగ్గా తీసుకోకపోవచ్చన్న అభిప్రాయం కూడా వుంది. బెయిల్ కోసం ప్రయత్నించే బదులు 17ఎ పైనే కేంద్రీకరించాల్సింది కాదని క్వాష్ ఈ దశలో చెల్లదని కూడా అభిప్రాయాలున్నాయి.

ఈ మధ్యలో లోకేశ్ హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయినా కేంద్రం చేసిందేమీ లేదు. నిజానికి కేంద్రం ఆశీస్సు లేకుండా చంద్రబాబు అరెస్టు జరిగి వుండదని అత్యధికుల భావన. ఏ విధంగా చూసినా న్యాయపరంగానూ రాజకీయంగానూ చంద్రబాబుకూ తెలుగుదేశం పార్టీకి ఇది పెద్ద సవాలు. దీనిపై నిరసనల గురించి తెలంగాణలోనూ భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనాయి. ఎన్నికల రీత్యా నెమ్మదిగా బీఆర్ఎస్ కూడా గొంతు కలిపిన సందర్భాలున్నాయి. ఇతర దేశాల్లో, రాష్ట్రాల్లో నిరసనల గురించి వార్తలు వస్తున్నా ఏపీలో టీడీపీ ఆశించిన స్థాయిలో లేదనే వ్యాఖ్యలు వచ్చాయి. ఈ మధ్యలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఎన్నికల పొత్తు ప్రకటించినా నిరసనల్లో పాత్ర వహించింది తక్కువ. త్వరలో ఆ రెండు పార్టీల సమావేశంలో కార్యక్రమం నిర్ణయం కావచ్చు. టీడీపీ సీనియర్ నాయకుల కన్నా చంద్రబాబు కుటుంబ సభ్యులే ముందుండటం కొన్ని రాజకీయ సంకేతాలిస్తున్నది. బీజేపీపైన టీడీపీ పెట్టుకున్న ఆశలు కూడా నెరవేరే పరిస్థితి కనిపించడం లేదు, సిఐడి అరెస్టులో కక్ష సాధింపున్నా కేసులు కోర్టులు విచారిస్తున్నందున తీర్పు కోసం చూడటం అనివార్యం.

ఇతర దేశాల్లో, రాష్ట్రాల్లో నిరసనల గురించి వార్తలు వస్తున్నా ఏపీలో టీడీపీ ఆశించిన స్థాయిలో లేదనే వ్యాఖ్యలు వచ్చాయి. ఈ మధ్యలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఎన్నికల పొత్తు ప్రకటించినా నిరసనల్లో పాత్ర వహించింది తక్కువ. త్వరలో ఆ రెండు పార్టీల సమావేశంలో కార్యక్రమం నిర్ణయం కావచ్చు. టీడీపీ సీనియర్ నాయకుల కన్నా చంద్రబాబు కుటుంబ సభ్యులే ముందుండటం కొన్ని రాజకీయ సంకేతా లిస్తున్నది. బీజేపీపైన టీడీపీ పెట్టుకున్న ఆశలు కూడా నెరవేరే పరిస్థితి కనిపించడం లేదు.

సెబ్బాష్ రా నాన్న

సెబ్బాష్ రా నాన్న! సెబ్బాష్!!
ఆడపిల్ల అక్కడే పడుండే పుల్ల కాదనీ
కాపురానికి పిల్లతప్ప కన్నీళ్ళ బిందె కాదనీ
వల్లకాడైనా అత్తింటి కాళ్ళకాడి కట్టెపోగు కాదనీ
చావురేవుల పాతివ్రత్యమే పరమ సత్యం కాదనీ
గతకాలపు సనాతనంపై తిరుగుబాటు కేతనమై
ఎదురేగి కూతురికి స్వాగతం పలికావే
మేళతాళాలతో పుట్టింటి హక్కును చాటావే
అందుకురా నాన్న! అవునన్నా కాదన్నా
నువ్విప్పుడు సెబ్బాష్ నాన్నవయ్యావు

ఇక నుంచి సీత, సావిత్రి కథలే కాదు
కొత్త కథలు .. నాన్న- కూతురు కథలు రాయి
ఆడ పిల్లే కాదు, ఇక్కడకూ పిల్లేనని రాయి
మెట్టినింటి కథలే కాదు, పుట్టింటి కథలూ రాయి
ఆస్తి హక్కే కాదు, ఆత్మరక్షణ హక్కు కథలూ చెక్కు
కూతురే మనిషి జాతికి మళ్ళీ జన్మనే కథ రాయి
లేకుంటే ఆ కథ అక్కడితోనే అంతమనే కథ రాయి

ఇప్పుడేరా అబ్బాయి .. పరువు కథ బరువు దింపి
కూతురి మరోజన్మకు 'నాన్న' సాక్ష్యంగా మిగిలావు
అందుకే అంటున్నా! సెబ్బాష్ రా నాన్న అని
ఆ పేరు నాన్న- అమ్మాయని నిలప గలిగేలా
అమ్మ ఇంటిపై ఇక నుంచి నాన్న పతాకగా ఎగురు

(జార్ఖండ్‌లోని రాంచిలో తన కూతురు విడాకులు తీసుకున్న సందర్భంగా ఆనందంతో ఊరేగింపు చేసిన తండ్రి)

- ఉన్నం వెంకటేశ్వర్లు, 8790068814

రిపోర్టర్స్ డైరీ

రాష్ట్రమంతా గంతేనా !?

ఎవరైనా ఒక్కోపాలీ నోరుజారుతరట! దాన్నే నోటిదూల అని మనం అనుకుంటుంటం. అయితే కాకలు తీరిన మహాయోధుడు, ఉద్యమ నేత సీఎం కేసీఆర్ గజ్వేల్ ఎన్నికల సభలో మాట్లాడిన మాటలు ఇని జనం సోంచాబట్టిరి. ముక్కుమీద వేలేసుకోబట్టిరి. ఏమిటా మాటలు? గంతగానం ఏం చర్చ జరగబట్టే అను కుంటున్నారుల్లా.. గదేమంటే గజ్వేల్ అనుకున్నంత అభివృద్ధి కాలే..మల్లోపాలీ అధికారమిస్తే రాష్ట్రానికే తలమాని కంజేస్తా అని అన్నడు. గదీ జనానికి వేరేతీరుగ అర్థం కాబట్టే. గజ్వేలే అభివృద్ధి చేయకపోతే, ఇగ రాష్ట్రమంతా ఏం జేసినట్టు నువ్వు? అని చెవులు కొరుక్కోబట్టిరి. కేసీఆర్ సార్ అధికారం కోసమే అట్లా అన్నా, జనం ఇంకోతీరుగా అర్థం చేసుకోబట్టిరి. దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రం తెలంగాణ అన్న మన సీఎం, ఎన్నికల సభలో ఉల్టా, పల్టా మాటలకు జనం జరంత నొసలు చిట్లించబట్టిరి. సూడుర్రీ ఎవరికైనా పిసరకాయంత ఎర్రీ ఉంటదంట. సరేగానీ ముచ్చట ఒడిసింది, ఇక మీరు ఇంటికిపోర్రీ. నేను ఓటు ఎవరికి ఎయ్యాలనో జరంత సోంచాయించుకుంట.

- బి.బసవపున్నయ్య

బట్టల షాపుల్లో ఉయ్యాలో...

తెలంగాణలో దసరా పండుగ సంబురాలు వైభవంగా జరుగుతున్నాయి. ఎంగిలి పూల బతుకమ్మ సద్దుల బతుకమ్మ దసరా పండుగ ఇలా పదకొండు రోజు లుగా పండుగ జరుపుకుంటున్నారు. ఈ పండుగను ప్రజలు ఎంత సంతోషంగా జరుపుకుంటారో, వ్యాపార సంస్థలు అంతే సద్వినియోగం చేసుకుంటున్నాయి. దసరా పండుగ సందర్భంగా బంగారు దుకాణాలు, బట్టల షాపులు ఎన్నో ఆఫర్లు ఇస్తున్నాయి. ఒక్కటి కొంటే ఇంకొకటి ఉచితం. సరసమైన ధరలకే కిలోల చొప్పున బట్టలు ఇస్తున్నాం... కొనండి...ఇలా అనేక రకాలుగా ఆఫర్లు ఇచ్చి వినియోగ దారులను ఆకర్షిస్తున్నాయి. వినియోగదారులను ఆకర్షించేందుకు నగలు, బట్టల దుకా ణాలు ఎంతో ఆకర్షణీయంగా అలంకరించారు. దసరా పండుగను ప్రతిబింబించేలా బతుకమ్మ ప్రారంభమైనప్పటి నుంచి ప్రతిరోజు బంతిపువ్వులతో అలకరిస్తున్నారు. ఆయా దుకాణాల్లో పెద్దపెద్ద సౌండ్ బాక్సులు ఏర్పాటు పండుగ పాటలతో మోగిస్తున్నారు. ముఖ్యంగా మహిళలు అమితంగా ఇష్టపడే బతుకమ్మకు సంబంధించిన ఉయ్యాలో... ఉయ్యాలో పాటలతో హోరెత్తిస్తున్నారు. వినసొంపైనా పాటలతో వినియోగదారులను ఆకర్షించడంతో తమ వ్యాపారాలు మూడు పూలు... ఆరుకాయలుగా వర్ధిల్లుతున్నాయి.

- గుడిగ రఘు

ఏమి సేతుర లింగా?

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎన్నికల గోదాలో దూకుడు ప్రదర్శిస్తుంటే..బీజేపీ మాత్రం ఏమి సేతుర లింగా? అంటూ తలలు పట్టుకుంటున్నది. ఏడాది కిందటి దాకా అధికారం మాదే..ఆహా ఓహో అన్నట్టుగా హడావిడి చేసిన బీజేపీ నేతలు సల్లబడ్డారు. ఎన్నికల ముందు బలమైన అభ్యర్థుల్లేక..ఉన్నవారిలో ఎవరిని ప్రకటించాలో అర్థంకాక భేటీల మీద భేటీలు అవుతూ కాలయాపన చేస్తూ కాంగ్రెస్ రెండోలిస్టు విడుదలపై దింపుడు కళ్లెం ఆశపెట్టుకున్నది. షరామామూలే అన్నట్టుగా విభజించు పాలించు.. విద్వేషాలను రెచ్చగొట్టు అనే సూత్రాలను నమ్ముకుని ముందుకు పోతున్నది. ఓట్ల కోసం ప్రజల మధ్య చిచ్చు రాజేస్తున్నది. చరిత్ర వక్రీకరణ ఆధారంగా రూపొందించిన రజాకార్ సినిమాకు మతం రంగు పులిమి లబ్ది పొందాలని చూస్తున్నది. కానీ, తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర ఉన్న గడ్డ కాబట్టి ప్రజలెవ్వరూ ఆ పార్టీని నమ్మే స్థితిలో లేరని స్పష్టమవుతున్నది. రాజకీయ చదరంగం కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్టుగా మారింది. దీంతో గంపెడాశలు పెట్టుకున్న తెలంగాణపై పట్టు దొరక్కపోవడంతో ఏమి సేతుర లింగా? ఏమి సేతూ? అంటూ పాట పాడుకోవాల్సిన పరిస్థితి ఆ పార్టీకొచ్చింది.

- అచ్చిన ప్రశాంత్

యుద్ధం షురూ...


జంధ్యాల రఘుబాబు
9849753298


మేము చిన్నప్పుడు చదువుకునే రోజుల్లో ప్రశ్నలు ఈ విధంగా ఉండేవి, "యుద్ధములు ఎన్ని రకములు? అవి ఏవి? వివరించుము". ఇప్పటిలాగా స్కెచ్ పెన్నులు, మార్కర్లు లేవప్పుడు. ఎర్రపెన్ను వాడరాదు. అందుకే గుండ్రంగా అక్షరాలు ఉండి అక్కడక్కడా అండర్‌లైన్లు చేసే వాళ్ళు. అక్షరాలు గజిబిజిగా ఉన్నోళ్ళకు కొన్ని ఉపయోగాలు కూడా ఉండేవి. ఏదో కొన్ని పేజీలు బర బరా గీకేస్తే బహుశా విషయం రాసి ఉంటాడులే అని మార్కులు వచ్చే అవకాశమూ ఉండేది. ఒక్కోసారి వాళ్ళకే మార్కులు ఎక్కువగా వచ్చేవి కూడా. కాబట్టి మన దగ్గర ఉన్న ప్రత్యేకతను ఉపయోగించుకొని ముందుకుపోతూ ఉంటే ఏదో ఒకనాటికి అందరూ గుర్తిస్తారు.

యుద్ధములలో అంతర్యుద్ధములు, స్వాతంత్ర్య యుద్ధములు, తిరుగుబాటు యుద్ధములు, రెండు దేశాల మధ్య యుద్ధములు, ప్రపంచ యుద్ధములు మొదలైన రకాలు ఉంటాయి అని రాయొచ్చు లేదా ఒకటి, రెండు సంఖ్యలేసీ రాయొచ్చు. అది పేజీలు నింపే వాళ్ళకు బాగా కలిసి వచ్చే అంశం కూడా. ఇప్పుడంటే బుల్లెట్లు వచ్చాయి కానీ అవి అన్నిచోట్లా వాడలేము కదా. ఇకపోతే ఎక్కడికక్కడ ఇలాంటి టెక్నిక్కులు వాడేవాళ్ళే ఎప్పుడూ లాభం పొందుతూ ఉంటారు.

ఇక యుద్ధం వద్దు శాంతి ముద్దు అని అందరూ చెబుతారు. యుద్ధం ఆగిపోయినాక ఓడిపోయినవాడికంటే గెలిచినవాడే ఎక్కువ ఏడుస్తాడు. ఇద్దరికీ జరిగిన నష్టం ఎక్కువగానే ఉంటుంది. ఓడి పోయానని ఒకడేడిస్తే ఎందుకు గెలిచానో అర్థం కాక ఒకడేడుస్తాడు. సినిమా ఫ్లాపవుతే నిర్మాత పరిస్థితి ఏవిధంగా ఉంటుందో యుద్ధంలో ఓడిపోయిన వాడికీ అలాగే ఉంటుంది. ఇంతకీ సినిమా పేరు నాశనం, మునక, చివరికోరిక అన్నరీతిలో ఉంటుంది. వీపున రాయికట్టుకొని దూకినోళ్ళయితే రాయి నీది మునక నాది అని కూడా పెట్టుకోవచ్చు.

ఎవరికైనా యుద్ధమనగానే యుద్ధతంత్రం గుర్తొస్తుంది. తంత్రమంటే అదేదో మంత్రం కాదు. ఎలా పోరాడాలి, ఎవరిని ముందు పంపాలి, ఎవరిని వెనక పంపాలి, ఎవరిని అసలు పంపకూడదు అన్నవి ఓ పద్ధతి ప్రకారం చేసే ప్రణాళిక, టెక్నిక్కు. ఆ వైపు నుండి ఎవరిని పంపితే తమ వైపునుండి ఎవరిని పంపాలి అన్నది కూడా అందులోకే వస్తుంది. అవతలివాళ్ళు అకస్మాత్తుగా తమ ప్లాను మారిస్తే వెంటనే తామూ మార్చాల్సి వస్తుంది. అసలు చదరంగం ఆట ఈ యుద్ధ తంత్రం మీదే ఆధారపడి ఉందని మనందరికీ తెలుసు.

మత్తు పదార్థాలను వాడటం యుద్ధంలో ఒక కళ. కర్ణుడికి రథసారథిగా వస్తున్న శల్యుడనే రాజుకు ముందురోజు బాగా మందుపోయించారు పాండవులు. అతణ్ణి మంచి చేసుకొని కర్ణుడి మనసు విరిగేలా మాట్లాడించి, ఆ అర్జునిడి ముందు నువ్వు దేనికీ పనికి రావన్న పనికి మాలిన మాటలు మాట్లాడి తాను తాగిన మందుకు ఫలితాన్ని చూపిస్తాడు. ఇలా తాగుడుకు బానిసలైన వారిని తమ పనులకు వాడుకోవడం ఒక కళ. అసలు మందు చరిత్ర ఇంద పెద్దదీ, సుదీర్ఘమైనదీనా అనిపిస్తుంది. పోసే వాడుండాలి గాని పోయించుకునే వాళ్ళకు కొదువ లేదు. మంచి చెబితే వినేవాళ్ళకు కరువుంటుంది. ఆరోగ్యం కోసం మందులు వాడమంటే వాడనివాళ్ళు చాలామంది దొరకొచ్చు. ఏదైనా చేయొద్దు అంటే, అదే పనిగా వద్దన్న పని చేసేవాళ్ళను కూడా చూడొచ్చు. మందు పోస్తుంటే వద్దనేవాళ్ళు అరుదు.



సురుకు

రాజకీయాల్లో శాశ్వత మిత్రులుగాని శాశ్వత శత్రువులు కాని ఉండరనేది ఒక మూలసూత్రం. రాజకీయ విశ్లేషకులు చెప్పిన ఈ మాట వందకు వందశాతం నిజం. నీ అంతు చూస్త బిడ్డా అన్నోడే కొన్ని రోజుల తరువాత నీ బాంచెన్ దొరా అనవచ్చు. అదంతా "ఇచ్చి పుచ్చుకునే" దానిపై ఆధారపడి ఉంటుంది. ముగిసిన రాజకీయాలే చరిత్ర, నడుస్తున్న చరిత్రే రాజకీయాలు అని అరిస్టాటిల్ మహాశయుడు ఏనాడో చెప్పిండు. అందుకే చరిత్ర చూసినా, లేదా రాజకీయాలు చూసినా ఈ ఇచ్చిపుచ్చుకునే ధోరణి బాగా కనిపిస్తుంది. అసలు ప్రజలకేమి ఇస్తున్నామనే విషయం పక్కనబెట్టి ప్రజలసొమ్ము ఏవిధంగా పంచుకుంటున్నామన్నదే అజెండా ఐతే కష్టం, నష్టం. ఈత నేర్చుకోవడానికి నీళ్ళలో దూకేటప్పుడు వీపున మునగబెండు కట్టుకున్నావా లేక గాలి నింపిన ట్యూబు కట్టుకున్నావా లేక తెలిసితెలిసీ రాయి కట్టుకున్నావా అని చూసుకోవాలి.

కట్ చేసి పూర్తిగా ప్రస్తుతానికి వస్తే నడుస్తున్న రాజకీయాలను, మిత్ర శత్రువులను, శతృత్వ మిత్రులను, గంతులు వేసే రాజకీయ కప్పలను, మందు పోసేవాళ్ళను, పోయించుకునే వాళ్ళను, అలా పోయించుకుని తమను తామే మోసగించుకునే వాళ్ళను ఇలా అందరినీ చూడవచ్చు. మాటల యుద్ధం మొదలైందన్న దానికి గుర్తుగా హిందీలో, తెలుగులో, ఇంగ్లషులో ఎన్ని రకాల తిట్లు, ఎన్ని రకాల పిట్టకథలు ఉంటాయో అన్నీ వినవచ్చు. ఇంగ్లీషు, హిందీ తిట్లకు, అలాగే పిట్టకథలకు తెలుగు అనువాదాలు సైతం ఉంటాయి.

విమానాలు, హెలికాప్టర్లు, ఇతర వాహనాలు యుద్ధాల్లో మాదిరే ఈ ఎన్నికల్లో కూడా వాడతారు. పైనుండి వేసే బాంబులుండవుగాని దిగాక మీటింగుల్లో రాజకీయ అస్త్రాలు వేస్తారు. ప్రజల సొమ్మును పంచుకోవడానికా మీ మధ్య యుద్ధం? ప్రజల ఓట్లను పంచుకోవడానికా? అసలు ఒక్కో చోట ఒక రకమైన యుద్ధమా మీది? ప్రజలు మా వాళ్ళు అని చెప్పుకుంటూనే వాళ్ళను చీల్చుకుంటూ నీ బాగుకోసం నీ రాజకీయ రోడ్లు వేసుకుంటున్నావా? నిఖార్సుగా ప్రజలవైపు నిలబడి, ప్రజలకోసం యుద్ధాన్ని తలపించే పోరాటాలు చేసినోళ్ళ గురించి అదే ప్రజలు తెలుసుకోకుండా చరిత్రను మార్చడమే నీ యుద్ధమా? ఇంతకీ ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూడదో గ్రహించే, ఆగ్రహించే ప్రజాయుద్ధం మొదలవుతుందా అన్నదే అందరి ఆశ. ప్రజల కోపం యుద్ధం షురూ చేయాలిప్పుడు.

మత్తు పదార్థాలను వాడటం యుద్ధంలో ఒక కళ. కర్ణుడికి రథసారథిగా వస్తున్న శల్యుడనే రాజుకు ముందురోజు బాగా మందుపోయించారు పాండవులు. అతణ్ణి మంచి చేసుకొని కర్ణుడి మనసు విరిగేలా మాట్లాడించి, ఆ అర్జునిడి ముందు నువ్వు దేనికీ పనికి రావన్న పనికిమాలిన మాటలు మాట్లాడి తాను తాగిన మందుకు ఫలితాన్ని చూపిస్తాడు. ఇలా తాగుడుకు బానిసలైన వారిని తమ పనులకు వాడుకోవడం ఒక కళ. అసలు మందు చరిత్ర ఇంద పెద్దదీ, సుదీర్ఘమైనదీనా అనిపిస్తుంది. పోసే వాడుండాలి గాని పోయించుకునే వాళ్ళకు కొదువలేదు. మంచి చెబితే వినేవాళ్ళకు కరువుంటుంది. ఆరోగ్యం కోసం మందులు వాడమంటే వాడనివాళ్ళు చాలామంది దొరకొచ్చు. ఏదైనా చేయొద్దు అంటే, అదే పనిగా వద్దన్న పని చేసేవాళ్ళను కూడా చూడొచ్చు. మందు పోస్తుంటే వద్దనేవాళ్ళు అరుదు.

నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మొవ్వా



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

మియాపూర్, శేరిలింగంపల్లి డివిజన్లలో శ్రీమిత్ర యూత్ మరియు మాతా యూత్ అసోసి యేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గామాత శరన్నవరాత్రోత్సవాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొవ్వా సత్యనారా యణ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాంతి భూషణ్, రాజు శెట్టి, రెడ్డి ప్రసాద్, బొట్టు కిరణ్, శ్రవణ్ పాండే, ప్రశాంత్, జిత్తు, గిరి, బాబు, సాయి రెడ్డి, విఖిల్ గౌడ్, నవీన్, కార్తీక్, రాజు, సందీప్, ముకేశ్, మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ రాగం



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

దసరా పండుగను ప్రజలందరూ ఆనందం గా జరుపుకోవాలని శేరిలింగంపల్లి కార్పొరే టర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలిం గంపల్లి డివిజన్‌లోగల ఆదర్శ్ నగర్‌లో సునీల్ మెమోరి యల్ భవన్‌లో చండీ హెూమం, లింగంపల్లి విలేజ్, రాజీవ్ గృహకల్ప, వివిధ కాలనీలలో నెలకొల్పిన అమ్మవారి మండపా లను ఎమ్మెల్యే అభ్యర్థి అరికపూడి గాంధీతో కలిసి రాగం నాగేందర్‌యాదవ్ సందర్శించారు. ఆదర్శ్ నగర్ కాలనీ మాజీ కౌన్సిలర్ సోమదాస్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, ప్రసాద్, రామకృష్ణ మూర్తి, బసవలింగం, శివయ్య, మహేష్, సత్యనా రాయణ, చింటూ, స్వరూపారాణి, వాణి, దీప, వాక్షయిని, వీణ, బాలమణి, తదితరులు పాల్గొన్నారు.

అమలు కానీ హామీలతో ప్రజలను మోసం చేస్తున్న పార్టీలు



- ప్రజలు ఓట్లతో తగిన బుద్ధిచెప్పాలి
- టీసీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొంతం మాధవ రెడ్డి

నవతెలంగాణ-తుర్కయంజాల్

అమలుకాని హామీలతో ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని తెలంగాణ క మ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(టీసీపీఐ) రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఇబ్రహీం పట్నం అసెంబ్లీ నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కొంతం మాధవ రెడ్డి అన్నారు. శనివారం తుర్కయంజాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు.. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారుస్తూ, అంగట్లో అగ్రాసు పాట పాడినట్లుగా, వినాయక మంటపాల దగ్గర లడ్డూ వేలం పాట పాడినట్లుగా ఒకరు మించి ఇంకొకరు పోటీలుపడి అమలు కాని హామీలు ఇస్తున్నారని అన్నారు. డబ్బు, మద్యం మాయమాటలతో ప్రజలను మరింత మోసం చేయాలని పార్టీలు చూస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి పార్టీలను ఓడించాలన్నారు. ప్రజలకే సేవ చేసే నాయకులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమములో పార్టీ నాయకులు కుర్మేటి శేఖర్, యస్.కె గౌస్, సి.ఈశ్వరయ్య, ఎస్.వెంకట్‌రెడ్డి, జి.సత్తమ్మ, వి.సైదమ్మ, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి కేరాఫ్ బీఆర్ఎస్

- బీజేపీ నేత రవికుమార్‌యాదవ్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

అవినీతికి కేరాఫ్ బీఆర్ఎస్ అని బీజేపీ నేత రవికుమార్ యాదవ్ ఆరో పించారు. లింగంపల్లి డివిజన్ దుబే కాలనీలో గడప గడపకూ రగన్న కార్య క్రమం నిర్వహించారు. ఇంటింటికీ కరపత్రాలు పంచుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయంలో జరిగిన అభివృద్ధి శూన్యం అన్నారు. నియోజకవర్గంలో రోడ్లు, డ్రయినేజీ వ్యవస్థ, స్ట్రీట్ లైట్స్, మంజీర పైప్ లైన్ ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేసింది భిక్షపతి యాదవ్ మాత్రమేనని గుర్తు చేశారు, బీఆర్ఎస్ నాయకుల తీరుతో ప్రజలు విసిగిపోయరని, వచ్చే ఎన్నికల్లో వారికి తగిన బు ద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లేష్, రమేష్, అని ల్‌కుమార్‌యాదవ్, చంద్ర శేఖర్‌రావు, చెన్నయ్య, రెడ్డి ప్రసాద్, అఫ్సర్, అనిల్, గోపాల కృష్ణ, వెంకట స్వామి, జగదీష్, చంద్రమోహన్, బీ రప్ప, శ్రీశైలం, భాస్కర్, నర్సింగ్‌యాదవ్, రాజేష్, విజయలక్ష్మి, అరుణ, సుశీల, లక్ష్మి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతకి కార్పొరేటర్ శ్రీకాంత్ పూజలు



నవతెలంగాణ-మియాపూర్

మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ విలేజ్ , దత్తసాయి నగర్ కాలనీ, డాక్టర్స్ రెడ్డీస్ కాలనీ, ప్రశాంత్ నగర్ కాలనీలలో ఏర్పాటు చేసిన దుర్గామాత సన్నిధిల్లో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోహన్ ముదిరాజ్, మహేందర్ ముదిరాజు, వినయ్, ప్రతాప్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, వంశీ, శివయ్య, దామోదర్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రసాద్, శివ, నరేష్, నాగరాజ్, పాండు, వంశీ, అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగా-శేరిలింగంపల్లి

ప్రముఖ సంఘసేవకులు, ఏఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు రేవంత్ రాజ్ ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా శేరిలింగంపల్లి రైల్వే స్టేషన్ వద్ద శనివా రం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రోటరాక్ట్ క్లబ్, కేర్ హాస్పిటల్స్, మ్యాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, శ్రీ బాలాజీ హాస్పిటల్ బ్లడ్‌బ్యాంక్ వారి సౌజన్యం తో రక్తదాన శిబిరం ద్వారా రక్తదానం చేశారు. ఉచిత కంటి, ఆరోగ్య పరీక్షలు జనరల్ చెక్ అప్, ఫిజిషియన్ కన్సల్టేషన్, ఈసీజీ,, బీ ఎం ఐ, రాండమ్ బ్లడ్, షుగర్, బ్లడ్ ప్రెజర్, ఎత్తు, బరువు వంటి పరీక్షలు నిర్వ హించారు. చిన్న వయసు లోనే ఇలాంటి సేవా కార్యక్రమాలు, ప్రజలకు ఉప యోగపడే కార్యక్రమాలు చేయడం అభినందనీయమని నాయకులు కొని యాడారు. తన పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ఇది ఏడవ సంవత్సరమని, ఇక ముందు కూడా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని రేవంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరికెపూడి గాంధీ, కాంగ్రెస్ నాయకులు జగదీశ్వర్ గౌడ్, జెరిపేటి జైపాల్, మోహన్ గౌడ్, రాజు యాదవ్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



తగ్గేదేలే..

- శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్‌కు తీవ్ర పోటీ
- ఆశావహులు నలుగురు నలుగురే..
- బీ ఫారం అందేది ఎవరికో ?
- రెండో జాబితాపై తీవ్ర ఉత్కంఠ



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ప్రస్తుతం జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో దేశంలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన నియోజకవర్గం శేరిలింగంపల్లి. ఈ సారి ప్రతిపార్టీకీ ఈ ఎన్నికలు ఒక మైలు రాయిగా నిలవనుం డడంతో అన్ని పార్టీలు ప్రతిష్టా త్మకంగా తీసుకు న్నాయి. దీంతో గెలుపు గుర్రాలకు పార్టీలు టికెట్ కేటాయిస్తు న్నాయి. శేరిలిం గంపల్లిలో బీఆర్ ఎస్ ఇప్పటికే సిట్టింగ్‌కు టికెట్ కేటాయించింది. అయితే ఇప్పుడు కాంగ్రెస్ నుంచి ఎవరి టికెట్ వ స్తుందనే విషయంపై ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్ టికెట్ కోసం నలుగురు పోటీ పడుతున్నారు. నలుగురికి నలుగురు తగ్గేదెలే అని టికెట్ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.

రెండు దాఫాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌కి వరుస ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. జీహెచ్ఎంసీ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, ఆయన సతీమణి హఫీజ్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్‌గౌడ్‌లు వారి అనుచరులతో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. ఇటీవల బీఆర్ఎస్ నుంచి ఇద్ద రు కార్పొరేటర్లు జగదీశ్వర్‌గౌడ్ దంపతులు కాంగ్రెస్‌లో చేరడంతో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరిందని అ పార్టీ వర్గాలు తెలి పాయి. అలాగే బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ సైతం ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఇతను కూడా నియోజకవర్గంలో కీలక నేతగా ఉన్నారు. బీఆర్ఎస్ టికెట్ ఆశించి భంగపడ్డ బండి రమేష్ కాంగ్రెస్ నుంచి టికెట్ పక్కా అని ఆ పార్టీ పెద్దలు హామీ ఇవ్వడంతో కాంగ్రెస్‌లో చేరినట్టు తెలుస్తోంది. ఇదిలా ఉంటే 30 ఏండ్ల నుంచి కాంగ్రెస్ లోనే ఉన్న జెరిపేటి జైపాల్, కొంతకాలం క్రితం బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన యువనాయకుడు రఘునాథ్ యాదవ్ పార్టీ కోసం పనిచేస్తున్నారు. ఇప్పుడు వీరంతా టికెట్ ఆశిస్తు న్నారు. నలుగురు నేతలు టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో శేరిలింగంపల్లి కాంగ్రెస్ టికెట్‌కు తీవ్ర పోటీ నెల కొంది. అయితే జైపాల్ మా త్రం తనకే టికెట్ ఇవ్వాలని పట్టుబ డుతున్నా రు. అలాగే రఘునాథ్‌యాదవ్ సైతం తనకు అధిష్టానం పెద్దల నుంచి ఆశీర్వాదం ఉందని, తనకే టికెట్ వస్తుందని దీమాగా ఉన్నారు. ప్రచారం సైతం చురుగ్గా చేసుకుంటున్నారు. అలాగే టికెట్ ఆశించే.. పక్కా హామీతోనే కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్ పార్టీలో చేరినట్టు సమాచారం.

బీ ఫారం ఎవరికో..?

20 ఏండ్ల క్రితం రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన జగదీశ్వర్‌గౌడ్ అంచెలంచెలుగా ఎదిగి ఒకసారి కాంగ్రెస్ నుంచి నుండి, రెండుసార్లు అయన సతీమణితో పాటు అయన బీఆర్ఎస్ కార్పొరేటర్లుగా గెలుపొందారు. ఇటీవల కాంగ్రెస్‌లో చేరి టికెట్ రేసులో ఉన్నాడు. బీజేపీ నుంచి వచ్చిన రఘునాథ్‌యాదవ్ సైతం టికెట్ తనకే అంటుంటే, జైపాల్ కూడా తగ్గేదేలేదు అంటున్నారు. బండి రమేష్ సైతం తనకే టికెట్ ఇవ్వాలని పట్టుబడుతున్నారు. ఇలా ఇద్దరు ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలు, అయితే మరో ఇద్దరు కాంగ్రెస్ నేతలు టికెట్ కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయితే జగదీశ్వర్‌గౌడ్‌కే ఎక్కువ అవకాశ ాలున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అధిష్టానం కూడా ఆయనకే ప్రాధాన్యత నిచ్చి మిగతా నాయకులకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత ఇచ్చి బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నట్టు అ పార్టీ వర్గాలు చెప్తున్నాయి. ఏదిఏమైనా నలుగురిలో ఎవరికి టికెట్ వస్తుందో తేలియాల్సి ఉంది. ఇప్పుడు పార్టీ ప్రకటించే రెండో జాబితాపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది.



ఎన్నికల కోడ్ ఉల్లంఘన
ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్
- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారులకు ఆదేశాలు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సం బంధించి వచ్చే ఫిర్యాదులపై సత్వ రమే స్పందించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ సూచిం చారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో వివిధ అంశాలకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలు, పాటించాల్సిన జాగ్ర త్తలపై శనివారం రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్ యాదవ్ తో కలిసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లకు సీఈఓ దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కో డ్ ఉల్లంఘన ఫిర్యాదులను సత్వరమే పరిశీలిస్తూ, ఎన్నికల సంఘానికి సమగ్ర వివరాలతో కూడిన నివే దికను పంపించాలని సూచించారు. మీడియా సర్టిఫికే షన్ అండ్ మానిటరింగ్ కమిటీ ద్వారా జారీ చేయాల్సిన అనుమతుల విషయంలోనూ జాప్యానికి తావులేకుండా చూడాలని, ప్రతిరోజూ ఎంసిఎంసికి వచ్చే దరఖాస్తులు, ఫిర్యాదులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. సి విజిల్ ఫిర్యాదులను వెంటనే పరిశీలిస్తూ క్షేత్రస్థాయి విచారణ జరిపి నివేదికలు అందించాలన్నారు. సి.విజిల్ యాప్ గురించి ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించేలా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కాగా, నగదు జ ప్తు చేసే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, సా ధారణ ప్రజలు, వ్యాపార వర్గాలు వంటి వారు ఇబ్బం దులు ఎదుర్కోకుండా చూడాలని హితవు పలికారు. రూ. పది లక్షలకు పైగా నగదు పట్టుబడిన సందర్భాలలో ఆదాయ పన్ను శాఖ అధికారులకు స్వాధీనపర్చాలని సూచించారు. నగదు, బంగారం, ఇతర వస్తువులను జప్తు చేసినప్పుడు పూర్తి పారదర్శకతను పాటించాలని, పట్టుబడిన వాటి వివరాలను ఎప్పటికప్పుడు మీడియాకు వెల్లడించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస సదుపాయాలను సరి చూసుకోవాలని, అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు విషయంలోనూ తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇదివ రకు సాధారణ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల సమ యంలో అవాంఛనీయ సంఘట నలు చోటుచేసుకున్న పోలింగ్ కేంద్రాలను అత్యంత సమస్యాత్మక కేంద్రాలుగా పరిగణిస్తూ క్షేత్రస్థాయిలో ప్రస్తుతం తాజాగా నెలకొని ఉన్న పరిస్థితులను పరిశీలించాలని సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఎన్నికలు సజావు గా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో కలెక్టర్ భారతి హెూలీకేరీ, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ పోలీస్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

- వికారాబాద్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం
- అమరవీరులకు నివాళి అర్పించిన కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్పీ కోటిరెడ్డి





నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివని, వారి సేవలను గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా శనివారం స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో కార్యక్రమం నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. ఏ దేశంలో నైనా శాంతి భద్రతల పరిరక్షణ బాగుంటేనే దేశం అభివృద్ధితో పాటు, సంక్షేమ ఫలాలు అందరికీ అందుతాయని అన్నారు. ప్రస్తుత తరుణంలో పలు దేశాలలో శాంతిభద్రతల సమస్యలు తల ఎత్తుతుం టాయని, మనదేశంలో శాంతిభద్రతలను కాపాడుకుంటూ అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తున్నామన్నారు. ఇందుకు దేశంలో పోలీసుల పాత్ర బలియమైన శక్తి అని అన్నారు. పోలీసు వ్యవస్థ ప్రజల ప్రశాంతత కోసం, తమ ప్రశాం తతను కోల్పోయి కూడా సేవలందిస్తున్నందుకు గర్వించా లన్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజల సంరక్షణ కోసం ఇటీ వల కాలంలో 189 మంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోవడం జరిగిందన్నారు. వారి ప్రాణ త్యాగాలను గుర్తు చేసుకోవడం ఎంతైనా అవసరం ఉందన్నారు. జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21 న ఇండియా చైనాకు మధ్య సియాచిన్ అనే ప్రాంతాన్ని అక్రమంగా ఆక్రమించుకునే దశలో జరిగిన పోరాటంలో పంజాబ్ పోలీసులు వీరోచితంగా పోరాడి 21 మంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోయారని గుర్తు చేస్తూ, ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరుల దినోత్సవం పది రోజుల పాటు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికి కూడా ఎంతో మంది పోలీసులు విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేస్తుంటారని, పోలీసు ఉన్నత అధికారుల నుండి చిన్న స్థాయి అధికారులకు నక్సల్ ప్రభావిత ప్రాంతాలలో ప్రాణ త్యాగాలు చేసిన వారిని స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు. వికారాబాద్‌లో కూడా గతంలో మావోయిస్టు ల సంచరించే వారిని, వారిని తరిమికొట్టి ప్రశాంత వాతావరణం నెలకొల్పినట్టు తెలిపా రు. పోలీసులు ఆత్మస్థైర్యంతో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల మాన ప్రాణ ధన రక్షణ కల్పిస్తూ పనిచేయా లన్నారు. ఈ సందర్భంగా అమరుల స్తూపం వద్ద శ్రద్ధాం జలి ఘటిస్తూ నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు మురళీధర్, రవీందర్ రెడ్డిలతో పాటు డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

- స్థానికులకే టికెట్ ఇవ్వాలి
- వికారాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అమేర్ అబ్దుల్లా
- కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలపై పట్టణంలో భారీ ర్యాలీ



నవతెలంగాణ-తాండూరు

తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వికారాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అమేర్ అబ్దుల్లా అన్నారు. శని వారం తాండూర్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూర్ పట్టణ పురవీధుల్లో పాద యాత్ర చేస్తూ ఆరు గ్యారంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని ప్రజలను కోరారు. పట్టణంలోని సమద్ ఫంక్షన్ హాల్ నుంచి మార్వాడి బజార్, భద్రేశ్వర చౌరస్తా, గాంధీ చౌరస్తాలలో ర్యాలీ కొన సాగిస్తూ ప్రజలకు, వ్యాపారులను ప్రతి ఒక్కరిని అమేర్ అబ్దుల్లా కలుస్తూ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా ఉండే నాయకుడికి టికెట్ ఇవ్వాలన్నారు. పార్టీని భారీ మెజార్టీతో గెలిపించుకొని తీరుతా మని స్పష్టం చేశారు. ఎవరికిచ్చినా తాము పార్టీ గెలుపునకు పనిచేస్తామని అన్నారు. గ్యారెంటీ పథకాలను ఇంటింటికీ ప్రచారం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ లింగదళి రవికుమార్, సీనియర్ నాయకులు సయ్యద్ షకూర్, షబ్బీర్, నవాజ్, ఖయ్యూం, యువకులు తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ఆర్‌టీపీలోకి చేరికలు



నవతెలంగాణ-దోమ

దోమ మండల పరిధిలోని దాదాపూర్ తండాలో వివిధ పార్టీల కార్యకర్తలు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీలో చేరారు. పరిగి నియోజ కవర్గ నాయకులు ఎండి గౌస్ పాషా వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్య క్రమంలో మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

- ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి
- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భారతి హెూలీకేరీ
- అధికారులకు ఆదేశాలు జారీ



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిం చేందుకు అధికారులు ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భారతి హెూలీకేరీ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం లోని సమావేశ మందిరంలో మాస్టర్ శిక్షకులు, సెక్టార్ అధికారులకు పీవో, ఏపీవోల విధులపై చేపట్టిన శిక్షణ, అవగాహనా కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భారతి హెూలీకేరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీవో, ఏపీవోలు పోలింగ్, పోలింగ్ యంత్రాల నిర్వ హణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లపై ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటించాలన్నారు. ఎన్నికల అధికారులు, బ్యాలెట్ యూనిట్, ఏజెంట్‌ల సీటింగ్ నమూనా మేరకు చేపట్టాలన్నారు. పోలింగ్ యం త్రాల సమస్యలు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికా రుల దృష్టికి తీసుకువెళ్లాల న్నారు. మాక్ పోలింగ్, పోలింగ్ సందర్భంలో సాంకేతిక సమస్యలు ఎదురయినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ అధికారులు- 1, 2, 3లు ఎన్నికల సందర్భంలో ఏ,ఏ విధులు నిర్వర్తించాలో మార్గదర్శకాల మేరకు నడుచుకోవాల న్నారు. మాక్ పోల్ పూర్తయ్యాక తప్పనిసరిగా క్లియర్ చేయాలన్నారు. బూత్ ఆక్రమణ, అవాంఛనీయ సంఘట నలు జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన ఉండాల న్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఎవరిని అనుమతించాలి, క్యూ నిర్వహణ ఎలా చేయాలి, ఓటర్ల గుర్తింపు ఏ విధంగా చేపట్టాలి, ఓ టింగ్ తర్వాత క్లోజ్ బటన్, ఓ టింగ్ యంత్రాల సీలింగ్, ఎన్ని కల పత్రాల సీలింగ్, చట్టబద్ధమైన ఫారాలు పూరింపులపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ అన్నారు. ఎన్నికల సంఘంచే జారీ చేసిన పీవో హ్యాండ్ బుక్, పూర్తిగా చదివి, ఏ సమయంలో ఏం చేయాలి తూచ తప్పకుండా పాటించాలని ఆయన తెలిపారు. సెక్టార్ అధికారులకు మాస్టర్ ట్రెయినర్లు స్వర్ణలత, ఆనంద్‌లు పవర్ పాయిట్ ప్రజెంటేషన్ ద్వారా పోలింగ్ అధికారుల విధులు, భాధ్యతలపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, మాస్టర్ శిక్షకులు, సెక్టార్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

29న 'ఛలో మోమిన్‌పేట్' మాదిగల విశ్వరూప రథయాత్ర

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

ఈ నెల 29న ఛలో మోమిన్‌పెట్ మాదిగల విశ్వరూప రథయాత్రను విజయవంతం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ మాదిగ, జిల్లా కోఆర్డినే టర్ పి. ఆనంద్ మాదిగ అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్లబ్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మార్పీఎస్- ఎంఎ స్ఎఫ్ వికారాబాద్ జిల్లా ముఖ్యనాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనే లక్ష్యంగా మందకృష్ణమాదిగ పాదయాత్ర చేపట్టినట్టు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఈ నెల 29న జిల్లాకు చేరుకుంటుందన్నారు. నవంబర్ చివరిలో జరిగే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్‌తో నవంబర్ 7న 20లక్షల మందితో మాదిగల విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వికారాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి వీఎస్ రాజు మాదిగ, జిల్లా మహిళా నాయకురాలు పుష్ప రాణి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి రుద్రరం అంజి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.






బొంరాస్ పేట్ మండల పరిధిలోని దేవుల నాయక్ తండాలో బతుకమ్మ పండుగను మహిళలు, యువతులు ఆటపాటలతో ఘనంగా జరుపుకున్నారు.
నవతెలంగాణ-దోమ

జేపీ దర్గా రోడ్డులో రూ.2 లక్షల పట్టివేత

వివరాలు వెల్లడించిన సీఐ శంకర్‌రెడ్డి



నవతెలంగాణ-కొత్తూరు

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని జహంగీర్ పీర్ దర్గా రోడ్డులో శనివారం పోలీసుల తనిఖీల్లో రెండు లక్షలు పట్టుబడ్డాయి. సీఐ శంకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఎన్నికల కోడ్ నేపథ్యంలో కొత్తూరు పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు. శనివారం జరిపిన తనిఖీల్లో జహంగీర్ పీర్ దర్గా రోడ్డులో కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన కుమ్మరి బిక్షపతి తన వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా 2 లక్షల రూపాయలు పట్టుబడ్డాయి. నగదును స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



అగ్నిపథ్ వీరునికి సన్మానం

- ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు ఆదర్శంగా నిలవాలి
- సర్పంచ్ కృష్ణ

నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని దాదాపూర్ గ్రామంలో శ్రీ చైతన్య యువజన సంఘం,గ్రామ సర్పంచ్ ఉరగవాలి కృష్ణ ఆధ్వర్యంలో దాదాపూర్ గ్రామానికి చెందిన తోకని శ్రీను అగ్నిపథ్ కింద దేశ భద్రతలో కీలకంగా వ్యవహరిస్తున్న ఆర్మీలో ఉద్యోగం వచ్చిన సందర్భంగా వీరునికీ సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉరగవాలి కృష్ణ మాట్లాడుతూ గ్రామాల్లోని యువకులు ప్రభుత్వ ఉద్యోగాలు సంపాధించి తాము పుట్టిన గ్రామానికి, అలాగే దేశానికి మంచి పేరు ప్రఖ్యాతాలు తేవాలని తెలిపారు. దేశానికి సేవలు అందించి రేపటి తరానికి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి పెట్టుకున్న లక్ష్యం వైపు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నర్సింలు, కిష్టమోని చందర్, డబ్బు చెన్నయ్య, క్యావారి బాలయ్య తోకని రాములు, సిద్ది ఈశ్వర్, అవుసులోని భాయి, వెంకటయ్య, కోస్గి వెంకయ్య, డబ్బు గోపాల్, చెక్క మహేష్, డబ్బు బుగ్గయ్య, తోకని వెంకటయ్య, కిట్టు, దుద్యాల శేఖర్, శ్రీ చైతన్య యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

- రూల్స్ అతిక్రమించొద్దు
- పోలింగ్ స్టేషన్ల వద్ద 144 సెక్షన్
- పరిగి డీఎస్పీ కరుణాసాగర్ రెడ్డి

నవతెలంగాణ-దోమ

పోలింగ్ కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటన జరగకుండా కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి అన్నారు. శనివారం దోమ మండల పరిధిలోని మోత్కుర గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలను పరిగి డీఎస్పీ సందర్శించారు. ఈ సందర్భంగా మోత్కుర గ్రామంలోని పోలింగ్ స్టేషన్లను పరిశీలించి వసతులు, సక్రమంగ ఉన్నాయా లేదా అనేది గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. పాలింగ్ స్టేషన్ల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో పరిగి సిఐ వెంకట రామయ్య, దోమ ఎస్ఐ రవిగౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే కఠిన చర్యలు

- దోమ ఏఎస్ఐ సూర్య నారాయణ చారి

నవతెలంగాణ-దోమ

వాహనాదారులు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని దోమ ఏఎస్ఐ సూర్య నారాయణచారి అన్నారు. శనివారం దోమ మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో వాహనాల దారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలు అతివేగంగా నడపవద్దని తెలిపారు. ఏదైనా ప్రమాదం జరిగి ఇబ్బందులు పడే కంటే ఎవరూ తాగి వాహనాలు నడపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని వాహన దారులకు సూచించారు. తాగి వాహనాలు నడిపితే వారి లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు అన్ని పత్రాలు పెట్టుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రవీణ్, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్ గౌడ్, నారాయణరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన నేతలు

నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన ఎడెల్లి అంజమ్మ కూతురు చిట్టి, మాదారం నవీన్ అనారోగ్యంతో బాధపడుతు మృతిచెందారు. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్ కడ్తాల్ మండలాల పీఏసీఎస్ ఛైర్మెన్ గంప వెంకటేష్ గుప్తా తదితరులు శనివారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతు చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న చెనమోని శేఖర్‌ను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు జోగు వీరయ్య, సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి, నాయకులు గంప శ్రీనివాస్ గుప్తా, లాయఖ్ అలి, ఉపసర్పంచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌వి మోసపూరిత హామీలు



- అరాచక పాలనకు తగిన బుద్ధి చెబుదాం
- మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్
- కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

నవతెలంగాణ-కేశంపేట

ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ప్రజల సంక్షేమాన్ని విస్మరించి మళ్లీ మోసపూరిత హామీలతో ప్రజలను మరోసారి మోసం చేసేందుకు బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేసిందని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం కేశంపేట మండలం వేముల్ నర్వ, బొదునంపల్లి, దత్తాయపల్లి తదితర గ్రామాల నుంచి వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిని వీర్లపల్లి శంకర్, చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. దత్తయపల్లి గ్రామం నుంచి సర్పంచ్ అలివేల నరసింహ, వేముల్ నర్వ సర్పంచ్ మంజుల మల్లేష్‌లతోపాటు కార్యకర్తలు, బొదినంపల్లి గ్రామం నుండి ఆయా పార్టీల నాయకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చౌలలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో అంతా ఉత్తిదేనని మేనిఫెస్టో చూసి గతంలో మోసపోయి ఆ పార్టీలో చేరానని వెళ్లాక అంతా మోసమని తెలిసిందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌ను ప్రజలు గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన గంటలోనే అన్ని ప్రకటించిన సంక్షేమాల అమలు జరుగుతాయని అన్నారు. రెండుసార్లు తెలియక మోసపోయామని మూడవసారి మోసపోకూ డదన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.తన గెలుపు కోసం కృషి చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తదితర నాయకుల అనుభవంతో అందరం కలిసి నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించుకుందామని పేర్కొన్నారు.పెద్ద ఎత్తున అభివృద్ధి చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని భరోసా ఇచ్చారు. పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో ప్రజలు చేరుతున్నారని ఇది ఎంతో శుభ పరిణామని శంకర్ అన్నారు. ప్రజలు ఈనెల



రోజులపాటు వాస్తవాలు గమనించాలని ఏం జరుగుతుందో తెలుసుకోవాలని హస్తం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి,సీనియర్ నాయకులు తాండ్ర శ్రావణ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, గ్రామ వార్డు సభ్యులు శ్రీను, గోపాల్‌గౌడ్, ఆంజనేయులు, మాజీ ఉప సర్పంచ్ నర్సింలు ముదిరాజ్, సరికొండ రమేష్, వడ్డే మహేష్, ప్రవీణ్, నరేష్, నవీన్, ఇస్తరి, ఇమిడి మల్లేష్, మంగలి చంద్ర శేఖర్,శ్యామల,తైద పర్వతాలు, కోడూరు రాములు, దర్శన్, కొనిటి రమేష్, పిప్పాల మల్లయ్య, చాకలి బాలరాజ్, పిచ్చకుంట్ల వెంకటయ్య, విజయేంద్ర, శ్రీను, ఆంజనేయులు, శ్రినయ్ తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-పరిగి

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని డీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం పరిగి పట్టణ కేంద్రంలోని టీఆర్ఆర్ నివాసంలో పూడూరు మండలం గట్టుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రామ్మోహన్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమయ్యారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉపాధి కల్పనలో పూర్తిగా విఫలమైందన్నారు. కేసీఆర్ పతనం ప్రారంభమైందని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పట్ల ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణంతో పాటు, గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ ధరను 500 రూపాయలకే అందిస్తామన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తాం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్
- అప్పారెడ్డి గూడ, ఎలికట్ట గ్రామాల నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-షాద్ నగర్

అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని, కాంగ్రెస్ హయాంలోనే పేదలకు సరైన న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం అప్పారెడ్డిగూడ, ఎలికట్ట గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలోని ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపును బహుమతిగా ఇచ్చేందుకు ప్రజలు కృతనిచ్చయంతో ఉన్నారన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో చూసిన వెంటనే పేదల సంక్షేమం కోసం పనిచేసే నాయకులు కేవలం కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారనేది స్పష్టమవుతుందన్నారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ నందిగామ మండల్ సోషల్ మీడియా అధ్యక్షుడు వెంకటేష్, వర్కల చెన్నయ్య, యాదయ్య, వడ్ల నారాయణ, మేదరి రాజు, జంగయ్య, సంటి రామయ్య, సంటి పోచయ్య, శేఖర్, రాజు, నాగేష్, మధు, సూరారం జంగయ్య, మల్లయ్య, యాదయ్య, నాయకులు మాజీ సర్పంచ్ మల్లేష్, సత్యనారాయణ, వార్డ్ సభ్యులు నర్సింలు, రవి, ప్రతాప్, ప్రభాకర్, సురేష్,ఎలికట్ట గ్రామం నుండి పార్టీలో చేరిన వారిలో మాజీ సింగిల్ విండో డైరెక్టర్ చాకలి చంద్రయ్య, మాజీ సర్పంచ్ బెండి మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు గూడెపు భీమయ్య, వార్డు సభ్యులు సున్నాల విజయలక్ష్మి, సున్నాల పావని, పిట్టల కేశవులు, పిట్టల పెద్ద రాములు, పిట్టల రాజు, జక్కుల పకీరయ్య, అంతిగారి నరసింహ, అంబటి సత్యనారాయణ, వెల్జర్ల అమర్నాథ్ రెడ్డి, కోడిచెర్ల నర్సింలు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, అప్పారెడ్డి గూడ ఉప సర్పంచ్ సీతారాం ఎలికట్ట గ్రామ కమిటీ అధ్యక్షులు బద్దుల మల్లయ్య, ఎంపీటీసీ సభ్యులు కావలి శ్రీశైలం, వార్డు సభ్యులు సభ్యులు బుడ్డ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

- మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్

నవతెలంగాణ-బంట్వారం



మండల కేంద్రంలోని పంక్షన్ హల్‌లో నిర్వహించిన విజయ సంకల్ప సభలో భాగంగా వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని అన్నారు. సభలో 6 గ్యారంటీ పథకాల గురించి వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే వాటిని అమలు పరుస్తామని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటేశం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి మాజీ జడ్పీటీసీ సునీత శివకుమార్, స్థానిక సర్పంచ్ లావణ్య శ్రీనివాస్, సుల్తాన్ పూర్ సర్పంచ్ నర్సింలు , బంట్వారం వార్డు మెంబర్ లక్ష్మి ,తదితరులను కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.





కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డిని గెలిపించాలి

- ఎన్ఎస్‌యుఐ మండలాధ్యక్షులు రమేష్ నాయక్

నవతెలంగాణ-తలకొండపల్లి

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి అత్యధిక గెలిపించాలని ఎన్ఎస్‌యుఐ మండలాధ్యక్షులు రమేష్ నాయక్ అన్నారు. శనివారం టీపీసీసీ ఆధ్వర్యంలో ఏఐసీసీ నాయుకురాలు సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను మండల పరిధిలోని పడమటితాండ గ్రామంలో ఇంటింటికి వెళ్లి వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగులను ఉద్యోగాల పేరుతో మోసం చేశారని తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, కసిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీను నాయక్, రమేష్ నాయక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆమనగల్

మండల కేంద్రంలోని భక్త మార్కండేయ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ శనివారం మిషన్ భగీరథ వైస్ ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్ తదితరులతో కలిసి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేతో పాటు ఉప్పల వెంకటేష్‌ను సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ఎంగలి బాలకృష్ణయ్య, కోశాధికారి సత్యరాములు, ఆమనగల్ మున్సిపాలిటీ వైస్ ఛైర్మెన్ భీమనపల్లి దుర్గయ్య కమిటీ ఉపాధ్యక్షులు అప్పం శ్రీనివాసులు, యువజన సంఘం అధ్యక్షులు మామిడి చెట్టు రవి, మసున మురళి, వాసు, శివ కుమార్, ఎంపీటీసీ సభ్యులు దోనాదుల కుమార్, పత్య నాయక్, సయ్యద్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా రమణారెడ్డి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా దొండ రమణారెడ్డిని ఆ పార్టీ జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహ్మా రెడ్డి నియమించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికార ప్రతినిధిగా నియమించేందుకు సహకరించిన మాజీ జిల్లా అధ్యక్షులు పోరెడ్డి నర్సింహ రెడ్డి, వనపర్తి జిల్లా ఇన్‌చార్జి బోసుపల్లి ప్రతాప్, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చి రెడ్డి జిల్లా మండల స్థాయిలో వివిధ విభాగాలు పనిచేస్తున్న నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. విధానాలపై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు.



పోచమ్మ ఆలయ నిర్మాణానికి రూ.51 వేలు విరాళాలు



నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల మండల పరిధి లోని రావులపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి బీజేపీ చెవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి రూ. 51వేలు విరాళంగా శని వారం అందజేశారు. కార్య క్రమంలో రావులపల్లి గ్రామ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ యాదవ్, గ్రామస్థులు రమేష్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో ఢిల్లీ జంగయ్య వృద్ధాప్యంతో బాధపడుతు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, దహన సంస్కారాలకు నిమిత్తం రూ. 3వేలు, స్థానిక ఎంపీటీసీ గౌతిరెడ్డి సునీత సుదర్శన్ రెడ్డి రూ.2 వేలు ఆర్థిక సహాయం గ్రామ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో వారక్డు సభ్యులు శ్రీను, రాము, తిరుపతయ్య గ్రామస్తులు ఆంజనేయులు, స్వామి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు నిర్వహించడం అభినందనీయం

- మంచాల సీఐ కాశీ విశ్వనాథ్, నోముల సర్పంచ్ పల్లాటి బాల్‌రాజ్



నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని నోముల గ్రామంలో దసరా పండుగ సందర్భంగా బీఆర్ఎస్ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి గంట విజయ్ యువకులకు క్రికెట్ క్రీడోత్సవాలు నిర్వహించడం అభినదనీయమని మంచాల సీఐ కాశీ విశ్వనాథ్, నోముల సర్పంచ్ పల్లాటి బాల్‌రాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్ష, కార్యదర్శులు బత్తుల కరుణాకర్ రెడ్డి, గంట హనుమంతు, నాయకులు పల్లాటి శ్రీనివాస్, కిరణ్ కుమార్, పోలమోని మహేష్ యాదవ్, విష్ణుయాదవ్, మంగలారం నాగరాజు, పల్లాటి ప్రశాంత్, గ్రామ క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతీ కార్యకర్త నడుం బిగించాలి

- సీనియర్ నాయకులు సరికొండ మల్లేష్



నవతెలంగాణ-కందుకూరు

కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్తా నడుం బిగించాలనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సరికొండ మల్లేష్, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం కందుకూరు మండల కేంద్రంలో కందుకూరులోని కాంగ్రెస్ గ్రామ కార్య కర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ నినాదంతో ముందుకు సాగాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్‌రెడ్డి, సరికొండ పాండు, ఎస్ఎస్, యూఐ రాష్ట్ర కార్యదర్శి వినోద్‌చారి, చెన్నారెడ్డి, శ్రీశైలం,అంజిరెడ్డి, రాములు, గాండ్ల ప్రశాంత్, రంగారెడ్డి, జైపాల్ రెడ్డి, నరసింహ, శ్రీశైలం, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మంతన్ గౌరెల్లి గ్రామ అభివృద్ధే లక్ష్యం

- ఎంపీటీసీ కొర్ర జ్యోతి
- పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



నవతెలంగాణ-యాచారం

మంతన్ గౌరెల్లి గ్రామ అభివృద్ధే లక్ష్యమని ఎంపీటీసీ కొర్ర జ్యోతి అన్నారు. శనివారం ఆమె పారిశుధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివని అన్నారు. గ్రామంలో ప్రజాసేవ చేయడమే తమ అంతిమ లక్ష్యమన్నారు. ఆపద సమయంలో పేద కుటుంబాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొర్ర అరవిందో నాయక్, పఠాన్ అఖిల్ ఖాన్, రామావత్ కిషన్, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ



నవతెలంగాణ-శంకర్‌పల్లి

ఇంద్రారెడ్డి నగర్ ఫేస్ టులో తన సొంత డబ్బులతో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేసినట్టు మిర్జాగూడ గ్రామ ఉపసర్పంచ్ శాంతి కిషన్ సింగ్ అన్నారు. దసరా పండుగను పురస్కరించుకుని బతుకమ్మ సందర్భంగా మహిళలకు తన సొంత నిధులతో కొనుగోలు చేసి శనివారం చీరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నరేష్ సింగ్, ద్రోణాచారి తదితరులు ఉన్నారు.

జంప్ జిలానీలు



- రాజకీయ పార్టీల్లో చేరికల జోరు
- ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది జోరందుకుంటున్న చేరికలపర్వం
- ద్వితీయ శ్రేణి, యువతే టార్గెట్
- పావులు కదుపుతున్న నాయకులు

నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ నియోజకవర్గంలో ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కనుంది, ఎన్నికల నోటిఫికేషన్‌తో రాజకీయ పార్టీల అభ్యర్థులు వలసలు మరింత కీలకంగా భావిస్తున్నారు. ఇప్పటి వరకు చోటా మోటా నాయకులు అడపాదడపా పార్టీలు మారుతుండటంతో ప్రస్తుతం చేరికల పర్వం జోరందుకుంది. అభ్యర్థులు తమ పార్టీల కండువాలు కప్పి ఆహ్వానిస్తున్నారు. ముఖ్యంగా ద్వితీయ శ్రేణి నాయకులపై, యువతపైనే దృష్టి సారించారు. ద్వితీయ శ్రేణి నాయకులను, కొద్దో గొప్పో ఓటర్ల వద్ద పలుకుబడి కలిగిన వారిని చేర్చుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఇదే అదనుగా ఎప్పటి నుంచో పార్టీ మారాలని చూస్తున్న వారు జంప్ చేస్తున్నారు.

పార్టీల్లో వలసల జోరు

బీఆర్ఎస్, కాంగ్రెస్ అనే తేడా లేకుండా రెండు పార్టీల్లోకి వలసలు కొనసాగుతున్నాయి. ఎన్నికల సమయం దగ్గర పడే కొద్ది చేరికలు పెరిగే అవకాశం ఉంది. ఇన్ని రోజులు తగిన సమయం కోసం వేచి చూసిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే ఎన్నికలను అదనుగా భావిస్తున్నారు. దీంతోకి తోడు అభ్యర్థులు కూడా చేరికలతో తమ బలాన్ని, ఓట్లను పెంచుకోవాలని చూస్తున్నారు. నామినేషన్ వేసే సమయానికి గ్రామాల్లోని ప్రధాన నాయకులను తమ పార్టీలోకి చేర్చుకోవాలని ఉవ్విళ్లూరుతున్నారు.

ద్వితీయ శ్రేణి నాయకులు, యువతే టార్గెట్

బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గంల్లోని ప్రతి గ్రామాన్ని సందర్శించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ప్రతి గ్రామంలో చేరికలు ఉండేలా నాయకులు ప్రణాళికలు రచిస్తున్నారు. అన్ని పార్టీలు ప్రధానంగా మండల స్థాయి ద్వితీయ శ్రేణి నాయకులపై దృష్టి కేంద్రీకరించారు. ఇతర పార్టీల సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, మండలాధ్యక్షులు తదితర స్థానాల్లో ఉన్న వారిని చేర్చుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ద్వితీయశ్రేణి నేతలు చేరితే వారికుండే ఓటు బ్యాంకు తమ ఖాతాలో పడిపోతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం పార్టీలో ప్రాధాన్యత లేదనుకున్నవారు, పదవులు ఆశించి భంగపడ్డవారు, ఇతర నేతలతో పొసగని వారు పక్క చూపులు చూస్తున్నారు. మరికొందరు గెలిచే అభ్యర్థిని అంచనా వేసుకుని పార్టీలు మారేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామాల్లోని యువతకు పార్టీలు గాలం వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. కొత్తగా ఓటర్లుగా నమోదైన వారిని తమవైపు తిప్పుకునేందుకు ప్రధాన పార్టీలన్ని పాలువులు కదుపుతున్నాయి. తటస్థంగా ఉంటున్న వారిని మాత్రం అనుకూలంగా మార్చుకోవాలని ఆయా పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నాయి.

నువ్వానేనా అన్నట్టుగా బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల్లో వలసలను పోటాపోటీగా పార్టీల్లోకి ఆహ్వానిస్తున్నారు. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లలోకి వలసలు ఊపందుకున్నాయి.



సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

- 16 మంది ఎంపీటీసీలకు ఏడుగురు మాత్రమే హాజరు
- ఎజెండా పాఠాలు చదివిన అధికారులు
- తీర్మానాలు లేకుండానే ముగిసిన సర్వసభ్య సమావేశం
- 35 మంది సర్పంచులకు ఇద్దరూ మాత్రమే హాజరు..





నవతెలంగాణ-కందుకూరు

కందుకూరు మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా నిర్వహించారు.16 మంది ఎంపీటీసీలకు గాను కేవలం ఏడుగురు ఎంపీటీసీలు మాత్రమే హాజరయ్యారు. 35 మంది సర్పంచులు ఉండగా సర్వసభ్య సమావేశం ముగిసేలోపు ఇద్దరు సర్పంచులు హాజరయ్యారు. అధికారులు ఏజెండాలో ఉన్న అంశాలు పాఠాలుగా చదివారు. ఈ సర్వసభ్య సమావేశం శనివారం కందుకూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మంద జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. మొత్తం 20 అంశాల గాను సభను 50 నిమిషాలలో సభ నిర్వహించారు. విద్యుత్ శాఖ కార్యక్రమాలపై ఏఈ రమేష్ గౌడ్, ప్రాథమిక విద్యా కార్యక్రమాలపై ఇన్‌చార్జి ఎంఈఓ మనోహర్‌రెడ్డి, ప్రాథమిక కార్యక్రమాలపై డాక్టర్ పద్మావతి, పశుసంవర్ధక శాఖ కార్యక్రమాలపై డాక్టర్ రేవతి, మహిళా శిశుసంక్షేమ శాఖ కార్యక్రమాలపై మహేశ్వరం ప్రాజెక్టు సీడీపీఓ షభనా,ఉద్యాన వనశాఖ కార్యక్రమాలపై అధికార సౌమ్య, 20 అంశాల్లో పదిహేను అంశాలపై మాత్రమే వారు చర్చించారు. ఎలాంటి తీర్మాలు లేకుండా సభ ముగిసిపోవడం గమనార్హం. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మహేశ్వరం మార్కెటింగ్ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి, ఎంపీడీవో వెంకట్ రాములు, ఎంపీటీసీలు మంచాల యాదయ్య, ఎల్లారెడ్డి, కాకి రాములు, బక్క మల్లేష్, రాజమ్మ, కో-ఆప్షన్ సభ్యులు సోలేమాన్, సర్పంచులు యాలాల శ్రీనివాస్, సుమన్ నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వహాబ్ స్థాయిని మరిచి మాట్లాడకు

- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నయూం



నవతెలంగాణ-కొడంగల్

బీఆర్ఎస్ నాయకులు వహాబ్ స్థాయిని మరిచి రేవంత్ రెడ్డి, గుర్నాథ్ రెడ్డి, కాంగ్రెస్‌పై మాట్లాడడం నీ స్థాయికి తగదని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నయూం అన్నారు. కొడంగల్‌లోని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలు రావడంతో ప్రజలను మభ్య పెడుతూ రెచ్చగొట్టే విధంగా వాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. మైనార్టీలను కించపరిచే విధంగా వాఖ్యలు చేయడం సబబు కాదన్నారు. బీఆర్ఎస్ మైనార్టీలకు రూ.10 కోట్లు అందించినట్టు చెబుతున్నావు..మరి ఎవరికీ ఇచ్చారో చెప్పాలని నిలదీశారు. మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు, మైనార్టీ కార్పొరేషన్ ఏర్పాటు చేశారా అని ప్రశ్నించారు. భవిష్యత్‌లో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కాంగ్రెస్ గురించి మాట్లాడే ముందు బీఆర్ఎస్ నాయకులు వహాబ్ కాంగ్రెస్ చరిత్ర తెలుసుకోవాలన్నారు. మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ తీసుకువచ్చింది కాంగ్రెస్సేనని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, పేదలకు భూములు పంపిణీ చేసింది కాంగ్రెస్ కాదా అని నిలదీశారు. మజీద్‌కు ఇచ్చిన భూమి ఏమి చేశావో చెప్పాలన్నారు. తమ నాయకులపై, కాంగ్రెస్‌పై మాట్లాడే స్థాయి నీది కాదని హితవు పలికారు.మరోసారి ఇలాంటి ఘటన పునరావృతమైతే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోంరాస్‌పేట్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అనీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు సుమాన్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్, ఎండి ఆరిఫ్, ఎండి జావిద్, అశ్వక్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసిన మంచిరెడ్డికే మరోసారి పట్టం కట్టాలి

- అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే..
- బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చీరాల రమేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య



నవతెలంగాణ-మంచాల

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంను అభివృద్ధి చేసిన మంచిరెడ్డి కిషన్‌రెడ్డికే పట్టం కట్టాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చీరాల రమేష్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య నియోజక ప్రజలను కోరారు. శనివారం మండల పరిధిలోని లింగం పల్లి గ్రామంలో బూత్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని 50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ చేయని అభివృద్ధి పనులు తొమ్మిదేండ్లలోనే సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశారని అన్నారు. అంతేకాకుండా అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ముఖ్యంగా గత పాలకులు ఇబ్రహీంపట్నంను మరుగున పడేశారని, మూడు పర్యాయాలు గెలిచిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందేలా చూశారని చెప్పారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించి తమ అమూల్య మైన ఓటును కారు గుర్తుకు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బుస్సు పుల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి కాట్రోత బహదూర్, నాయకులు దండేటీకార్ రవి, కుకుడాల రాంరెడ్డి, ఎండి. జానీ పాషా, మైసారం ప్రభాకర్, గ్రామశాఖ అధ్యక్షులు పరమేష్, నాయకులు శ్రీరాములు, కసరమోని మహేందర్ యాదవ్, కర్ణాకర్ రెడ్డి, పద్మారెడ్డి, అశోక్, శివ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

1500 ఓటర్లకు ఒక్క పోలింగ్ స్టేషన్ ఏర్పాటు

- కందుకూర్ ఆర్డీవో సూరజ్‌కుమార్
- నాలుగు మండలాల్లో 5 లక్షల27 వేల 64 మంది ఓటర్లు



నవతెలంగాణ-కందుకూరు

1500 వందల ఓటర్లు దాటిన దగ్గర ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్టు కందుకూరు ఆర్డీవో సూరజ్ కుమార్ అన్నారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో పోలింగ్ స్టేషన్లపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1500 వందల ఓటింగ్ దాటిన దగ్గర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు నూతనంగా పోలింగ్ స్టేషను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఇంతవరకు పోలింగ్ స్టేషన్ల సంఖ్య 511 ఉండగా ప్రస్తుతం నూతనముగా 31 పోలింగ్ స్టేషన్లను గుర్తించినట్టు తెలిపారు. ప్రస్తుతం 542 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. 1500 ఓటర్లకు గాను 700 మంది ఓటర్లకు ఒక ఈవీఎం మిషన్ ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

నాలుగు మండలాల్లో ఓట్ల వివరాలు

కందుకూరు ఆర్డీవో పరిధిలో నాలుగు మండలాల్లో ఓట్ల వివరాలు సరూర్‌నగర్ మండలంలో 133 పోలింగ్ స్టేషన్లో 1,21,844మంది ఓటర్లు, బాలాపూర్ మండలంలో పోలింగ్ స్టేషన్లు 245 మంది ఓటర్లు ఉండగా 291215 మంది ఓటర్లు ఉన్నారు. మహేశ్వరం మండలంలో 72 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు, 64,480 మంది ఓటర్లు ఉన్నారు. కందుకూరు మండలంలో 61 పోలింగ్ స్టేషన్లో ఉండగా 49525 ఓటర్లు ఉన్నారు. నాలుగు మండలాల్లో 5,27,064 మంది ఓటు హక్కు కలిగిన వారు ఉన్నారు.



మంచిరెడ్డి కిషన్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

- బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కాట్రోత్ బహదూర్, యువజన విభాగం మండలాధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్తా

నవతెలంగాణ-మంచాల

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కాట్రోత్ బహదూర్, యువజన విభాగం మండల అధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్త అన్నారు. శనివారం మండల పరిధిలోని సత్తి తండాలో నిర్వహించిన బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. అంతేగాక రైతులకు రైతుబంధు, రైతుబీమా పథకాలు అమలు చేస్తూ, భరోసా కల్పిస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటేసి, మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంట్యా నాయక్, రఘునాయాక్, నాయకులు లచ్చిరాం, సాగర్, కిషన్, వెంకటేష్, నితిన్ ఉన్నారు.

టంగుటూరులో ఘనంగా బతుకమ్మ సంబురాలు



నవతెలంగాణ-శంకర్‌పల్లి

శంకర్‌పల్లి మండలంలోని టంగటూరు గ్రామంలో శనివారం బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. గ్రామంలోని మహిళలంతా పెద్ద సంఖ్యలో బతుకమ్మలు ఆడుతూ ఎంత ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మి నివాస్



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామానికి చెందిన టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మి నివాస్ శనివారం నగరంలోని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు.

అంబేద్కర్ అవార్డు గ్రహీత కర్రే భరత్ కుమార్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-కుల్కచర్ల

జాతీయ బహుజన సాహిత్య అంబేద్కర్ అవార్డు గ్రహీత మండల దళిత యువశక్తి యువజన సంఘం అధ్యక్షుడు పరిగి బ్లాక్ బి అధ్యక్షులు కర్రే భరత్ కుమార్‌ను శనివారం బీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దళిత రాష్ట్ర నాయకులు కనకం మొగులయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు, వెంకటయ్య, వెంకట్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఇముల్ నర్వాలో పార్టీ కార్యాలయం ప్రారంభం
- కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్
- బీఆర్ఎస్‌లో పలువురు చేరిక

నవతెలంగాణ-కొత్తూరు

బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని ఇముల్ నర్వ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం విభిన్న రంగాలలో ఎంతో అభివృద్ధి సాధించిందని తెలిపారు. రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలంటే బీఆర్ఎస్ పార్టీకి మరోసారి పట్టం కట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో షాద్‌నగర్ బీఆర్ఎస్ నియోజకవర్గం అభ్యర్థి ఎలగనమోని అంజయ్య యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్య నారాయణ వారికి పార్టీ కాండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

మున్సిపాలిటీలో

మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్ ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ వార్డు సభ్యులు ఇరిగిజ రమేష్, అనురూప రమేష్‌లతో పాటు తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ అజయ్ నాయక్, వైస్ ఎంపీపీ శోభ లింగం నాయక్, ఎంపీటీసీ రాజేందర్ గౌడ్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మెండే కృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు బాతుక దేవేందర్ యాదవ్, పెంట నోళ్ళ యాదగిరి, టిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు కడల శ్రీశైలం, గోపాల్ నాయక్, మిట్టు నాయక్, శంకరయ్య గౌడ్, భాస్కర్ గౌడ్, నర్సింహా గౌడ్, ఇంద్రసేన రెడ్డి, మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి బడ్జెట్‌లో రూ.5వేల కోట్లు కేటాయించాలి

- మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలోని మత్స్యకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వచ్చే బడ్జెట్‌లో రూ.5 వేల కోట్ల నిధులు కేటాయించాలని మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ డిమాండ్ చేశారు. మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం కేంద్రంలో ముదిరాజ్ భవన్ వద్ద సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన మత్స్యకారులకు చట్ట సభల్లో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులను విస్మరించిన పార్టీలను తగిన బుద్ధి చెప్పాలన్నారు. రాజకీయ పార్టీలు మత్స్యకారులకు జనాభా ప్రాతిపదికన చట్ట సభలలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. మేనిఫెస్టోలో మత్స్యకారుల అంశాలను చేర్చాలని కోరారు. ప్రతీ మత్స్య సొసైటీ బ్యాంకు అకౌంట్లలో రూ.10 లక్షల నగదు జమ చేయాలని, లేదంటే మత్స్యకారులు రాజకీయ పార్టీలకు గుణపాఠం చెబుతారని తెలిపారు. మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టి తీసుకుపోయేందుకు మత్స్య కార్మిక సంఘం 2001 అక్టోబర్ 21 ఏర్పడిందన్నారు. నాటి నుండి నేటి వరకు దేశ, రాష్ట్రంలోని అనేక పరిణామాలను, ఘటనలను ఎదుర్కొంటూ సంఘం ముందుకు పోతున్నదన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చనమోని శంకర్, జిల్లా సహాయ కార్యదర్శి భోద్రమోని నర్సింహ్మా, ఇబ్రహీంపట్నం టౌన్ మహిళ సొసైటి అధ్యక్షురాలు సోప్పరి మంగమ్మ, మదాసు మయూరి, మజీద్ పూర్ సొసైటీ అధ్యక్షులు కావాలి నర్సింహ్మా మహిళా సొసైటీ, అధ్యక్షురాలు కాగు లక్ష్మి, సువర్ణ, చనమోని బాలమణి, సోప్పరి అవంతి, వై బాల్ రాజ్, బాల గణెష్, మంజుల, జె రమాదేవి వసంత, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం







- అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి
- మోసపూరిత హామీలను నమ్మకండి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్య యాదవ్

నవతెలంగాణ-కేశంపేట

ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ధ్యేయమని చేసిన అభివృద్ధిని చూసి తనను ఆశీర్వదించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వై.అంజయ్య యాదవ్ ప్రజలను కోరారు. శనివారం కేశంపేట మండలం కోనాయిపల్లి, సంతాపూర్, కొత్తపేట గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల పాలనలో రాష్ట్రం అభివృద్ధి ఎలా ఉన్నది, బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రం ఎంత అభివృద్ధి చెందిందో ప్రజలకు గుర్తించాలన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. బడుగు బలహీన వర్గాలతోపాటు అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం కలిగేలా ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలను రూపొందించారని వివరించారు. సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలిపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను మభ్యపెట్టడానికి చూస్తున్నాయని ఆరోపించారు. గత ప్రభుత్వాల 50 ఏండ్ల పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటు పట్టిపోయిందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలోనే వ్యవసాయ, విద్య, ఆరోగ్యం అభివృద్ధి చెందిందన్నారు. నియోజకవర్గంలోని మండలాలలో ఏ గ్రామానికి వెళ్లి చూసినా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధే దర్శనమిస్తుందన్నారు. మరోసారి తనను గెలిపించి ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని ప్రజలను ఈసందర్భంగా కోరారు. కార్యక్రమంలో సర్పంచులు నవీన్ కుమార్, వెంకట్ రెడ్డి,మల్లేష్ ఎంపీటీసీలు మల్లేష్ యాదవ్, రాజు, నాయకులు మురళీధర్ రెడ్డి జమాల్ ఖాన్, జగదీశ్వర్ గౌడ్, నారాయణరెడ్డి, నర్సింగ్ రావు, వెంకన్న యాదవ్, యాదగిరిరావు, పర్వత్‌రెడ్డి, వెంకటేష్ ముదిరాజ్, వెంకటయ్య, వేణుగోపాల చారి, నరేష్ యాదవ్, గణేష్ గౌడ్, జగన్ రెడ్డి, యాదయ్య గౌడ్, కుమార్ గౌడ్, సాజిద్, యాలాల యాదయ్య,అశోక్, నారాయణరెడ్డి, ప్రేమ్ కుమార్ గౌడ్, లక్ష్మీనారాయణ,చంద్రశేఖర్ శేఖర్, శేఖర్ పంతులు, రాజకుమార్, శశి నేత, రజనీకాంత్ గౌడ్, లక్ష్మయ్య కృష్ణ, ప్రభాకర్ రెడ్డి, యాదగిరి, యాదయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరించాలి





- కాంగ్రెస్ కల్వకుర్తి అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ-తలకొండపల్లి

కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్, చెన్నంపల్లి గ్రామ పంచాయతీలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరించారు.అనంతరం కసిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఇండ్లు లేని పేదవారికి రూ. 5 లక్షల సాయం చేస్తుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కల్వకుర్తిలో కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు పదవులు తప్ప అభివృద్ధి ఎక్కడ చేపట్టలేదన్నారు. మండలంలో గవర్నమెంట్ కళాశాల కాగితాలకే పరిమితం అయ్యిందన్నారు. బీఆర్ఎస్ ప్రకటించిన పథకాలు పేదలు ఎవరికి చేరలేదన్నారు. డబుల్ ఇండ్లు ఏ ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భగవాన్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్, ఆల్ ఇండియా సేవాదళ్ కార్యదర్శి దశరథం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ అజీమ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ, మండల మైనారిటీ అధ్యక్షులు అరిఫ్, ఎస్సీ సెల్ చైర్మన్ చెన్నకేశవులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్, దేవుని పడకల్ సర్పంచ్ శ్రీశైలం, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, వెంకటాపూర్ ఎంపీటీసీ సునీత సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ రమేష్ యాదవ్, ఉప్ప సర్పంచ్ లలిత, తిరుపతయ్య, వెల్జాల్ ఎంపీటీసీ అంబాజీ, ఉప సర్పంచ్ అజీజ్, వద్దే రాజు, అశోక్, మాజీ ఎంపీపీ, మాజీ ఎంపిటిసి రాములు, తిరుపతి రెడ్డి, సీనియర్ వార్డు మెంబర్ పబ్బతి వెంకటయ్య, నాయకుడు డేవిడ్, తలకొండపల్లి, కడ్తాల మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు తలకొండపల్లి సోషల్ మీడియా ఇన్‌చార్జి శశిధర్ రెడ్డి, వెంకటాపూర్ సీనియర్ నాయకులు చొప్పరి మల్లేష్ ,రవి, శేఖర్, మహేష్, శ్రీను, తిరుపతి, రవీందర్, రాములు, ఢిల్లీ కాజా, ఢిల్లీ ఆంజనేయులు, జింకల శేఖర్ ,శంకర్ ,వడ్ల యాదయ్య ,ఆంజనేయులు , చిన్న జంగ్లీ, చంద్రు కృష్ణయ్య ఆంజనేయులు, శ్రీకాంత్, సొప్పరి శీను, గ్రామస్తులు కార్యకర్తలు సీనియర్ కార్యకర్తలు కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-షాద్‌నగర్

బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసిందని, అలాంటి ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మకూడదని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలో కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతాప్ రెడ్డి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ చేసిన మోసాన్ని గమనించాలని, పదేండ్లు ప్రజలు పడిన ఇబ్బందులు చాలని ఆయన అన్నారు. నీళ్లు నిధులు నియామకాల పేరుతో తెలంగాణ ఉద్యమం చేపడితే దానికి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పట్లో సహకరించిందని, తెలంగాణ ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రజలు కేసీఆర్ పార్టీని నమ్మి అధికారం కట్టబెడితే వారు ఇచ్చిన మేనిఫెస్టోలలో ఎన్ని హామీలు నెరవేర్చారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. మళ్లీ నియోజకవర్గంలో ప్రజలను మోసం చేసేందుకు బీఆర్ఎస్ నాయకులు తిరుగుతున్నారని తెలిపారు. ప్రజలు వీరి మోసాలను గమనించాలని సూచించారు. కాంగ్రెస్ పథకాలను కాపీ పేస్టు చేసి మరోసారి ప్రజలను వంచించేందుకు వస్తున్నారని వారిని నిలదీయాలని తెలిపారు. సమస్యలపై మాట్లాడిన ప్రతి ఒక్కరిపై కేసులు పెట్టి జైలుకు పంపిన మీలాంటి వారు మళ్ళీ గెలువకూడదని ప్రజలు కోరుకుంటున్నారని వివరించారు. ప్రజల్లో ప్రభుత్వం పై వ్యతిరేకత ఏర్పడిందని, ఇప్పుడు కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వీర్లపల్లి శంకర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రఘు, బాలరాజ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, రాజు, కృష్ణా రెడ్డి, చెన్నయ్య, తిరుపతి రెడ్డి, పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి, బాదేపల్లి సిద్ధార్థ పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE AT KOTHAGUDEM
OS No. 111/2019

Between:
Shyamala Narayanamma & another ... Plaintiffs
AND
Gangireddy Sundar Reddy & others ... Defendant

To
Defendant No. 2 Smt. Gangireddy Deva Mani, W/o. Challa Satish, D/o. Sundar Reddy, 44 years, Housewife, R/o. H.No. 1-69/195/16, Madhapur, Hyderabad.

Whereas the Plaintiff has filed the above suit against you for specific performance and the said suit is posted on **31.10.2023.**

Hence, you are hereby informed to appear before this court on **31.10.2023 at 10.30 A.M.** either by yourself or through your Council. Failing which the matter will be decided Exparte.

//BY ORDER OF THE COURT //
MSR RAVI CHANDRA
SK KHADAR
Advocates-Kothagudem
Kothagudem
Dt. 21-10-2023
Cell : 9866344930

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Vanasthalipuram Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri. Kanthikekar Srikanth, S/o. Kanthikekar Sathyanarayana,** approached our client for finance and accepted to deposit his title deeds in respct of his property i.e. All that the open Plot bearing No.556 South Part, admeasuring 100 Sq .yards, in Survey No.177/A, 177/AA, 177E, 177/EE, 177/U, 177/UU, 177/R, 177/RR, 177/LU & 177/LU, Situated at Air Port Town, Tooprakhurd Village and Grampanchayath, Maheshwaram Mandal, Ranga Reddy District and Bounded as follows:- NORTH: Plot No.556 North Part, SOUTH: Plot No.555, EAST: Layout Road, WEST: Plot No.549.towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

S.SIRINIVAS RAO
A.SUPRIYA
Advocates
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Eextn, East Kalyanpur, Uppal, Hyderabad - 500 039
Cell : 9948104019

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE : RANGA REDDY DISTRICT AT CHEVELLA
O.S.NO. 273 OF 2023

Between:
Setty Aparna ....PLAINTIFF
AND
1. G. Bal Reddy
2. All concerned ...DEFENDANTS

NOTICE

To,
Whomsoever it may concern

The above named Plaintiff have filed the above suit for Declaration for declaring the plaintiff as legal heir of Late Setty Shekar and Late smt.Setty Sridevi w/o.Late Setty Shekar . And the plaintiff intended to sale house bearing No.8-85/1 in Sy.No.142, an extent of 45.47 Sq.Yards equivalent to 38.012 Sq. Meters, **Build up area 416.00 S.F.T situated at Shankarpally village & Mandal, Ranga Reddy District and** the case is posted to 28-11-2023.If anybody having any objections, they are hereby directed to appear before the above mentioned court on the above said date at 10:30AM either in person or through an advocate.If failed to appear before the court, the matter will be decided as per law.

Schedule of the property
NORTH : House belongs to Smt. Sathyamma.
SOUTH : 9'-0" Wide Road.
EAST : 16'-0" Wide Road.
WEST : 6'-0" Wide Line (Galli).

//By the order of the court//
SD/-
M. RAGHUNANDHAN REDDY
B.BACHI REDDY
K.KAVYA SHREE
Advocates
R/o: #1-87/3, Kyasaram village, Patancheru Mandal, Sanga ReddyDistrict – 502307

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT AT: IBRAHIMPATNAM
O.S. No. 87 of 2022

Between:
Smt.Kummari @ Komala Sujatha & another .....Plaintiffs
AND
Smt. Miryala Susheela & others .....Defendants

NOTICE

To,
1. Miryala Susheela, W/o.Late Laxmaiah, Aged about 58 years, Occ: Agriculture,
2. Miryala Jyothi, W/o. Late Venkatesh, Aged about 32 years, Occ: Agriculture,
3. Miryala Yashwanth, S/o. Late Venkatesh, Aged about: 11 years, Occ: Student,
4. Miryala Sunny, S/o. Late Venkatesh, Aged about: 9 years, Occ:Student,
5. Miryala Chandana, D/o. Late Venkatesh, Aged about: 6 years, Occ: Student,

The Defendant No. 3 to 5 are minors under guardianship of natural mother Defendant No. 2. All the R/o. Adibatla Village, Ibrahimpatnam Mandal, Ranga Reddy District.

Please take notice that the above mentioned case Plaintiffs filed Suit for Partition and Separate Possession to divide 1/9th shares and allot 2/9th shares to Plaintiffs and same is coming for defendants appearance. The Hon'ble Court posted for Defendant No. 1 to 5 summonses on 03.11.2023. If you having any claims or objection, you may appear before the above mentioned Hon'ble Court on 03.11.2023 at 10-30 am either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

// BY COURT ORDER//
M/s. MUDDAM VENKATESHAM
Advocates
Plot No. 64, Tirumala Hills, Ibrahimpatnam, Ranga Reddy Dist.
Cell No. 9640834569.

IN THE COURT OF THE HON BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: IBRAHIMPATNAM, RANGA REDDY DISTRICT : AT IBRAHIMPATNAM.
I.A.NO. 363 OF 2023
IN
O.S.NO. 670 OF 2021

BETWEEN:
Kolan Jangamma ... Petitioner/Plaintiff
AND
Pannala Ram Reddy & others ...Respondents/Defendants No.1 to 19
Saraswathi Andalu & others ...Respondents/proposed Defendants No.20 to 24

To:
The Proposed Defendant No.24
Koppula Yella Reddy S/o. Ram Reddy, aged about 55 years, Occ: Employee, R/o. H.No.11-14-34, Plot No.21, Road No.1, Haripuri Colony, Alkapuri, Saroorngar, Hyde rabad, Ranga Reddy District.
Sir,

Please take notice that, the Petitioner/Plaintiff has filed a suit against Pannala Ram Reddy and others, for the relief of Partition and Separate Possession, in respect of the suit schedule properties, vide O.S.No.670/2021, on the file of the Hon'ble Principal Senior Civil Judge Court, Ranga Reddy District. At. Ibrahimpatnam. In the said suit the Petitioner has filed petition to implead you as Defendant No.24 and the said petition is posted on 30-10-2023, at 10:30 a.m. for your appearance and filing of counter affidavit.

Hence, you have to appear before the Hon'ble Principal Senior Civil Judge Court, Ranga Reddy District. At. Ibrahimpatnam, on 30-10-2023, at 10:30 a.m. by personally or through an Advocate. If you fail to appear on the said date and time the matter will be heard and decided on merits.

//BY ORDER OF THE COURT//
MOKILLA SRINIVAS REDDY,
ADVOCATE,
H.No. 7-742, Opp: Government Junior College, Ibrahimpatnam, Ranga Reddy District-501506.

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT, AT: RAJENDRA NAGAR
O.S.No. 152 of 2023

Between :-
Kandhada Yadamma & Others ....Plaintiffs
AND
The Tahsildar, Gandipet Mandal, R.R.District & Another ....Defendants

To.
All Concerned

NOTICE

Please take notice that the above named plaintiffs have filed the above suit for Declaration of Legal Heirs Declaring them as legal heirs of Late Kandhada Krishna Reddy lie the purpose rif legal status against the defendants. Before the Hon'ble Pri Junior Civil Judge RR.District, Kajendra Nagar. The same is posted on 31-10-2023 at 10:30 AM for your appearance and if at all any person is having any objection. Be present on the above: date and time with concern documents, when the case will be taken up for consideration You can appear in person or through your Advocate, failing which, the matter will be heard and decided as per the Law and Rules.

SCHEDULE OF PROPERTY

All that the Plot No. 355 in Sy.No. 24, Part No. 8, admeasuring 267 Sq Yards or 223.21 Sq Meters, situated at Peeramcheruvu Village and Grampanchayath, Gandipet Mandal, R.R.Distrit and bounded by :
NORTH : Plot No. 356
SOUTH : Plot No. 354,
EAST : 40 Wide Road
WEST : Plot No. 341

// BY ORDER OF THE COURT //
Sd/-
N.SUDHAKAR RAO
T.S.PRATAP
ADVOCATE
Off: 2-1-13, Beside Court Building Upperpally (V). Rajendranagar, GHMC Ranga Reddy Distriel 500048 Telangana State, INDIA
Mobile Nos. 93911 50790 98668 59604

IN THE COURT OF THE HON'BLE ADDL SENIOR CIVIL JUDGE: R.R.DISTRICT. AT. IBRAHIMPATAN:
I.A.NO. 718 OF 2023
IN
O.S.NO.29 OF 2016

BETWEEN:
M/s.Vaisali Estates ...Petitioner/Plaintiff
AND
S.Nithin & others ....Respondents/Defendants
Y.Sunitha & others ...Respondents/proposed Defendants No.9 to 12.

To,
1. Yampalla Nikhil Reddy S/o Late Niranjan Reddy, aged 29 years,
2. Yampalla Tejashwini Reddy D/o Late Niranjan Reddy, aged 26 years,
3. Yampalla Rajavardhan Reddy S/o Late Niranjan Reddy, aged 23 years, All are R/o Karnamguda village, Ibrahimpatan Mandal, R.R. District.

Presently residing at Thirumala hills colony, Ibrahimpatan village, Ibra himpatan Mandal, R.R.District.
....Respondents/proposed Defendants No.10 to 12.

Please take notice that the above named the petitioner/plaintiff has filed a suit for cancellation of decree passed in OS.No. 1934/ 2007 dated 11-7-2008, followed by Final decree passed in I.A.No. 1861/2011, dated 20-8-2015 and for consequential injunction against the Respondents/Defendants No.1 to 8 herein in respect of the suit schedule property and the same is pending and also the petitioner/ plaintiff has filed petition **U/O 22, R. 4 r/w 151 CPC 7 Rule 128 CRP vide I.A.No.718 of 2023 in OS.NO.29 of 2016** to Permit the petitioner/plaintiff to bring the following L.Rs. of original defendant No.6 in the array of defendants, as Defendants No.9 to 12 herein and the above said I.A. is Posted on.02-11-2023 for your appearance and your counter.

Therefore you are hereby requested to appear in the above said I.A., proceedings either in person or through an advocate on.**02-11-2023** at 10:30am before the above Hon'ble court, otherwise the matter will be diced in your absence as per law.

//BY ORDER OF THE HON'BLE COURT//
D.JAGAN
T.SAIKUMAR,
G.Bhanukumar
Advocates
Ibrahimpatan, R.R.Dist.
Cell No.9849072118

IN THE COURT OF THE HON'BLE ADDL SENIOR CIVIL JUDGE: R.R.DISTRICT. AT. IBRAHIMPATAN:
I.A.NO. 719 OF 2023
IN
O.S.NO. 29 OF 2016

BETWEEN:
M/s.Vaisali Estates ...Petitioner/Plaintiff
AND
S.Nithin & others ....Respondents/Defendants
Y.Sunitha & others ...Respondents/proposed Defendants No.9 to 12.

To,
1. Yampalla Nikhil Reddy S/o Late Niranjan Reddy, aged 29 years,
2. Yampalla Tejashwini Reddy D/o Late Niranjan Reddy, aged 26 years,
3. Yampalla Rajavardhan Reddy S/o Late Niranjan Reddy, aged 23 years, All are R/o Karnamguda village, Ibrahimpatan Mandal, R.R. District.

Presently residing at Thirumala hills colony, Ibrahimpatan village, Ibra himpatan Mandal, R.R.District.
....Respondents/proposed Defendants No.10 to 12.

Please take notice that the above named the petitioner/ plaintiff has filed a suit for cancellation of decree passed in OS.No.1934/ 2007 dated 11-7-2008, followed by Final decree passed in I.A.No. 1861/2011, dated 20-8-2015 and for consequential injunction against the Respondents/Defendants No.1 to 8 herein in respect of the suit schedule property and the same is pending and also the petitioner/ plaintiff has filed petition **U/O 22, R.9 r/w 151 CPC vide I.A.No. 719 of 2023 in OS.NO.29 of 2016** to set-aside the order of abatement in the above case for brought on record the Respondents/Proposed Defen dants No.9 to 12 in the array of defendants as defendants No.9 to 12 being the legal heirs of deceased defendant No.6 in the above suit and the above said I.A. is Posted on.02-11-2023 for your appearance and your counter.

Therefore you are hereby requested to appear in the above said I.A., proceedings either in person or through an advocate on. **02-11-2023 at 10:30am** before the above Hon'ble court, otherwise the matter will be diced in your absence as per law.

//BY ORDER OF THE HON'BLE COURT//
D.JAGAN
T.SAIKUMAR,
G.Bhanukumar
Advocates
Ibrahimpatan, R.R.Dist.
Cell No.9849072118

IN THE COURT OF THE HON'BLE ADDL SENIOR CIVIL JUDGE: R.R.DISTRICT. AT. IBRAHIMPATAN:
I.A.NO. 720 OF 2023
IN
O.S.NO. 29 OF 2016

BETWEEN:
M/s.Vaisali Estates ...Petitioner/Plaintiff
AND
S.Nithin & others ....Respondents/Defendants
Y.Sunitha & others ...Respondents/proposed Defendants No.9 to 12.

To,
1. Yampalla Nikhil Reddy S/o Late Niranjan Reddy, aged 29 years,
2. Yampalla Tejashwini Reddy D/o Late Niranjan Reddy, aged 26 years,
3. Yampalla Rajavardhan Reddy S/o Late Niranjan Reddy, aged 23 years, All are R/o Karnamguda village, Ibrahimpatan Mandal, R.R. District.

Presently residing at Thirumala hills colony, Ibrahimpatan village, Ibra himpatan Mandal, R.R.District.
....Respondents/proposed Defendants No.10 to 12.

Please take notice that the above named the petitioner/plaintiff has filed a suit for cancellation of decree passed in OS.No. 1934/ 2007 dated 11-7- 2008, followed by Final decree passed in I.A.No. 1861/2011, dated 20-8-2015 and for consequential injunction against the Respondents/Defendants No.1 to 8 herein in respect of the suit schedule property and the same is pending and also the petitioner/ plaintiff has filed petition under **Section 5 of the Limitation Act r/w 151 CPC and vide I.A.No.720 of 2023 in OS.NO.29 of 2016** to condone the delay of (782) days of filing the I.A. U/O 22, R. 4 r/w 151 CPC to bring the L.Rs of defendant No.6 in the array of defendants as defendants No.9 to 12 in the above case and the above said I.A. is Posted on.02-11-2023 for your appearance and your counter.

Therefore you are hereby requested to appear in the above said I.A., proceedings either in person or through an advocate on.**02-11-2023 at 10:30am** before the above Hon'ble court, otherwise the matter will be diced in your absence as per law.

//BY ORDER OF THE HON'BLE COURT//
D.JAGAN
T.SAIKUMAR,
G.Bhanukumar
Advocates
Ibrahimpatan, R.R.Dist.
Cell No.9849072118

నవతెలంగాణ
రంగారెడ్డి - వికారాబాద్
ఆదివారం | అక్టోబర్ 22 2023 | www.navatelangana.com

గ్రామాభివృద్ధిలో పారిశుధ్య కార్మికుల పాత్ర అమోఘం



నవతెలంగాణ-కొత్తూరు

గ్రామ అభివృద్ధిలో పారిశుధ్య కార్మికుల పాత్ర అమోఘమని సిద్దపూర్ సర్పంచ్ వడ్డే తులసమ్మ బాలయ్య అన్నారు. దసరా పండుగను పురస్కరించుకొని పారిశుధ్య కార్మికులకు శనివారం ఆమె బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరోనా కట్టడిలో వారి సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులు



నవతెలంగాణ-ఆమనగల్

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్స వం సందర్భంగా శనివారం ఆమనగల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో అమరవీరుల సేవలను స్మరిస్తూ ఎస్ఐ బాల్‌రామ్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అసువులు బాసిన ఎస్ఐ హన్మంత్ రెడ్డి విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక పోలీసులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఆమనగల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రక్షిత కౌలు రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతాం

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జంగారెడ్డి
- ప్రజా సంఘాల నాయకులతో కలిసి తెనెంట్ భూముల పరిశీలన



రక్షిత కౌవులు రైతుల భూములను పరిశీలించి మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. జంగారెడ్డి

నవతెలంగాణ-యాచారం

నాలుగు తరాల నుంచి సాగు చేసుకుంటున్న రక్షిత కౌలు రైతులకు న్యాయం చేసే వరకూ పోరాడుతామని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. జంగారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం యాచారం మండల పరిధిలోని నందివనపర్తి, సింగారం, కుర్మిద్ద, తాడిపర్తి రెవెన్యూ పరిధిలో ఉన్న 1400 ఎకరాల టేనెంటు భూముల రైతులతో కలిసి రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ 1950 రక్షిత కౌలుదారు చట్టం ప్రకారం సాగు చేసుకుంటున్న రైతులకు ప్రభుత్వం వెంటనే హక్కు పత్రాలు ఇవ్వాలని అన్నారు. నాలుగు గ్రామాల రైతులు స్వాతంత్రం పూర్వం నుంచే సాగులో ఉన్నారని తెలిపారు. 1950లో పీటీ, 37, 36 టెనెట్ అప్పటి ప్రభుత్వం రైతులకు ఇచ్చిందని వెల్లడించారు. 1970లో రెవిన్యూ రికార్డుకు సంబంధించి రైతులకు తెలియకుండానే ఓంకారేశ్వర ఆలయం పేరుమీద కొందరు స్వార్థంతో నమోదు చేసుకున్నారని ఆరోపించారు. రైతులు సాగు చేసుకుంటూ తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నామని తనతో ఆవేదన వెలిబుచ్చారని వివరించారు. రికార్డులో ఉన్న తమ పేరును తొలగించి దేవాలయ పేరుమీద ఎలా నమోదు చేసి, ఏలాంటి ప్రొసిడింగ్ లేకుండా చేశారని తెలిపారు. కౌలు రైతులంతా నాటి నుంచి పడుతున్న బాధను తనకు తెలియజేశారని ఆయన వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కౌలు రైతులకు హక్కు పత్రాలు అందజేసి, దేవాలయం పేరుపై ఉన్న రికార్డులను పూర్తిగా తొలగించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.మధుసూదన్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం బి.అంజయ్య, కార్యదర్శి కందుకూరి జగన్, డి. రామచంద్ర ర్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆలంపల్లి నరసింహ, జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి అమీర్‌పేట మల్లేష్, నాయకులు సర్పంచ్ ఎం. భాషయ్య, ముసలయ్య, కె.తావునాయక్, ఎం. జంగయ్య, రాములు, జె.రాములు, ఎం. సురేష్, ఉప సర్పంచ్ నరసింహ, సంజీవ, రాములు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కష్టాలకు పరిష్కారమే గ్యారెంటీ పథకాలు

- ఇంటింటి ప్రచారంలో ఎంపీటీసీ మంజులదస్తప్ప



నవతెలంగాణ-కొడంగల్

పేద ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారాలకు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలు అని ఎంపీటీసీ మంజుల దస్తప్ప అన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని సోనియాగాంధీ ఇచ్చిందని, ప్రస్తుత పథకాలు కూడా అమలు అవుతాయని తెలిపారు. మహాలక్ష్మి గ్యారెంటీ పథకంలో మహిళలకు ప్రతినెలా రూ. 2500, రూ.500 లకు గ్యాస్ సిలిండర్, రైతు భరోసా కింద ప్రతి ఏటా రూ.15000, కౌలు రైతులకు రూ.12 వేలు, వరి పంటకు రూ. 500లు బోనస్ ఇస్తుందని తెలిపారు. గృహజ్యోతి కింద ప్రతి ఇంటికీ 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు అందించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజి, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపును ఎవరూ అడ్డుకోలేరు

- జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్
- వాసుదేవ్ పూర్, కర్కల్ పహాడ్ బూత్ కమిటీల ఎన్నిక



నవతెలంగాణ-ఆమనగల్

కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపును ఎవరు అడ్డుకోలేరని జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కంబాలపల్లి పరమేష్ ఆధ్వర్యంలో శనివారం వాసుదేవ్ పూర్, కర్కల్ పహాడ్ గ్రామాల బీఆర్ఎస్ బూత్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కర్కల్ పహాడ్ గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ సభ్యులు హాజరై, మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారిని చైతన్య పర్చాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఆదిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు లచ్చిరామ్ నాయక్, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు జోగు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలి

- కాంగ్రెస్ నాయకులు బుయ్యని మనోహర్ రెడ్డి, డాక్టర్ సంపత్ కుమార్, బుయ్యని శ్రీనివాస్ రెడ్డి
- వాడవాడలా ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రచారం



నవతెలంగాణ-తాండూరు

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా ఉండాలని కాంగ్రెస్ నాయకులు బుయ్యని మనోహర్‌రెడ్డి, డాక్టర్ సంపత్ కుమార్, బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం తాండూరు పట్టణంలోని వివిధ వార్డుల్లో ఇంటింటికీ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని ఇంటింటికీ ఆరు గ్యారెంటీ పథకాల కరపత్రాలను పంచుతూ కాంగ్రెస్‌కు అండగా నిలచి ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలను వారు కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నిరుపేదలను ఆదుకునే పార్టీ కాంగ్రెస్సేనని తెలిపారు. ప్రజలందరికీ న్యాయం జరగాలంటే కాంగ్రెస్ చెయ్యి గుర్తుకు అధిక ఓట్లు వేసి, గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న కసిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ-ఆమనగల్

కల్వకుర్తి నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి దూసుకుపోతున్నారు. శనివారం నియోజకవర్గంలోని కడ్తాల్ ఆమనగల్‌తోపాటు పలు మండలాల్లో స్థానిక నాయకులు నిర్వహించిన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఒక్కసారి అవకాశం కల్పించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే సేవకుడిగా పనిచేసి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. అదేవిధంగా కడ్తాల్ మండలంలోని జమ్ములబాయి తండా, పుల్లేరుబోడుతండాల్లో మండల అధ్యక్షులు బిచ్యానాయక్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించి కసిరెడ్డి నారాయణరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి బీక్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, కోఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, సర్పంచ్ శంకర్, జవాహర్ లాల్ నాయక్, శేఖర్ గౌడ్, హన్మా నాయక్, భాస్కర్ రెడ్డి, వేణు పంతులు, జహంగీర్, శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మయ్య, ఎక్బాల్ పాషా, రాంచందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లకు ఆకర్షణగా ఎన్నికల ప్రచార రథాలు

- ప్రచార రథంపైనే సకల సౌకర్యాలు
- మారుతున్న ట్రెండ్‌ను కట్టుకునేలా అభ్యర్థుల వాహనాలు
- గుర్తులను ఆకర్షించేలా లైటింగ్ ఏర్పాట్లు





నవతెలంగాణ-కొడంగల్

ఎన్నికలు అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది ప్రచారమే, ఓటర్లను అన్ని రకాలుగా ఆకర్షించేందుకు ఎవరి శైలిలో వారు ప్రచారం సాగిస్తుంటారు. ఈ ప్రచారంలో ప్రస్తుతం ప్రధాన భూమిక పోషిస్తున్నాయి ప్రచార రథాలు, అందుకే చూడగానే ఆకట్టుకునేలా అభ్యర్థులు పోటాపోటీగా వీటిని సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే అధికార బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్ రెడ్డిల ప్రచార రథలు సిద్ధం చేశారు.

పోటీ అభ్యర్థులు ప్రచార రథాలను వినూత్నంగా, ఓటర్లను ఆకట్టుకునే రీతుల్లో తయారు చేయించుకుంటున్నారు. గతంలో జీపులు, ఆటో రిక్షాలకు సాధారణ మైకులు పెట్టుకుని గ్రామాల్లో, కాలనీల్లో తిరిగి ప్రచారాలు సాగించేవారు. ప్రస్తుతం ట్రెండ్ మారిపోయింది, ప్రచారరథం పైకి ఎక్కితే సకల సౌకర్యాలు ఉండేలా ఏర్పాటు చేసుకుంటున్నారు. మైక్, రథానికి నాయకుల చిత్రపటాలు, కార్డులెస్ మైకు, కార్డుతో కూడిన మైకు రథంపై ఐదు నుంచి పది మంది ముఖ్యులు నిల్చొనేలా డయాస్, నిలబడి మాట్లాడే నాయకుడు కనిపించేలా లైటింగ్ ఏర్పాటు చేస్తున్నారు. తమ పార్టీల అధినేతల ఫొటోలు, గుర్తులతో ఆకర్షించేలా రథాలను తయారు చేసుకుంటున్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

- కాంగ్రెస్ మండలాధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు ఎడమ నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-మంచాల

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మంచాల మండల ప్రజలు కాంగ్రెస్ చెయ్యి గుర్తుకే ఓటేసి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థినీ అధిక మెజార్టీతో గెలిపించానలి కాంగ్రెస్ మండలాధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు ఎడమ నరేందర్ రెడ్డి ప్రజలను కోరారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల సమన్వయ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేండ్ల క్రితం మండలంలో అధిక శాతం సర్పంచ్, ఎంపీటీసీలు కాంగ్రెస్ నుంచి గెలిచారని తెలిపారు. ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలను కూడా కాంగ్రెస్సే దక్కించుకుందని వివరించారు. అధికార బీఆర్ఎస్ కొంత మంది సర్పంచ్‌లను, ఎంపీటీసీలను, ఎంపీపీని, అనేక ప్రలోభాలకు గురిచేసి, ఆ పార్టీలో చేర్చుకున్నట్టు వెల్లడించారు. మండలంలో సీపీఐ(ఎం) కూడా బలంగా ఉందనీ, ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ(ఎం) లు పొత్తు ఉందనీ, ఈ రెండు పార్టీలు ఏకంకావడంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో నాలుగు మండలాలు, నాలుగు మున్సిపాలిటీల్లో తిరుగులేని శక్తిగా కాంగ్రెస్ అభ్యర్థికి ఓట్లు పడతాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అదే విధంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో గెలువడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కావున కాంగ్రెస్ శ్రేణులు రు గ్యారెంటీల మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. బీఆర్ఎస్ చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడూ ప్రజలకు వివరించాలన్నారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేదిరే హనుమంతు రెడ్డి, ఎండీ.వాజిద్, కందకట్ల జైపాల్ రెడ్డి, లింగం గౌడ్, మండల సమన్వయ కమిటీ సభ్యులు జె.సత్తయ్య, జీ.దాసు, ఐలయ్య , ఓ.లింగం, మహేందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

తీరొక్క పూలతో బతుకమ్మ సంబురాలు



నవతెలంగాణ-షాబాద్

తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ సందర్భంగా షాబాద్ మండల కేంద్రంలో రామాలయం ఆవరణలో మహిళలు బతుకమ్మ సంబురాలు ధూందాంగా జరుపుకున్నారు. మహిళలు రంగురంగు పువ్వులతో బతుకమ్మలను పేర్చుకొని పాటలు పాడుకుంటూ ఆటలు ఆడారు.

అంగన్‌వాడీ సెంటర్‌లో బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ మండలం అన్నారం అంగన్‌వాడీ సెంటర్‌లలో అంగన్‌వాడీ టీచర్లు అరుణ, సంతోషల ఆధ్వర్యంలో విద్యార్థులతో బతుకమ్మ పండుగ సంబురాలు శనివారం ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పూలు సేకరించి బతుకమ్మను తయారు చేసి బతుకమ్మ పూజ చేసి, బతుకమ్మ ఆటాపాటలతో నృత్యాలు చేశారు.

కొడంగల్ ఎన్నికల బరిలో సీపీఐ



నవతెలంగాణ కొడంగల్

కొడంగల్ నియోజకవర్గం శాసనసభ ఎన్నికల్లో సీపీఐ ఎన్నికల బరిలో నిలిచేందుకు తీర్మానించినట్టు సీపీఐ సీనియర్ నాయకులు ఇంధనూర్ బషీర్ తెలిపారు. కొడంగల్‌లోని సీపీఐ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మూతుల రాజు అధ్యక్షత వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో అనుసరించవలసిన విధానాలు, కొడంగల్ నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో నిలిచేందుకు తీర్మానించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాస్, మండల కార్యదర్శి శ్యాంసుందర్, కావలి లక్ష్మణ్, కురువ మల్లప్ప, కొత్తపల్లి మండల కార్యదర్శి రాజిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అబ్దుల్ రహీం, ఏఐవైఎఫ్ ముస్తఫా, ఏఐటీయూసీ నాయకులు ఖాన్ సాబ్, అనంతమ్మ, వెంకటప్ప పాల్గొన్నారు.

చేవెళ్లలో ఘనంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు



నవతెలంగాణ-చేవెళ్ల

దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు చేవెళ్ల మండలంలో ఘనంగా కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని రచ్చ బండ వద్ద నెలకొల్పిన దుర్గామాత అమ్మ వారికి ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, రాత్రివేళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం అమ్మవారు లలిత త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతిరోజూ అమ్మవారికి భక్తులు, మహిళలు, యువకులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాత్రి షాపూర్ నవదుర్గా అమ్మవారి అర్చకులచే ప్రత్యేక పూజలు, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. చేవెళ్లలోని దుర్గామాత మండలం వద్ద చేవెళ్ల గ్రామస్తులు నత్తి కృష్ణారెడ్డి, కొజ్జంకి సుదర్శన్, చిన్నెంకి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బతుకమ్మ సంస్కృతిక కార్యక్రమంలో మహిళలు తమ ఆటాపాటలతో పలువురిని అలరించారు. గ్రామస్తులందరూ పెద్దఎత్తున హాజరై, కార్యక్రమాలను తిలకించారు.

నక్ష రోడ్డు, గ్రామకంఠ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలి

- చేవెళ్ల ఆర్డీవో సాయిరాంకు పల్గుట్ట గ్రామస్తుల వినతి



నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల మండల పరిధిలోని పల్గుట్ట రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 58లో నక్ష రోడ్డు, గ్రామ కంఠ భూమిని 800 గజాలు కబ్జా చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని శనివారం గ్రామస్తుడు దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల ఆర్డీవో సాయిరాంకు పల్గుట్ట గ్రామస్తులతో కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామ పంచాయతీ, గ్రామస్తుల అనుమతి లేకుండా విలువైన గ్రామకంఠ భూమిని, నక్ష రోడ్డును గ్రామ సర్పంచ్ ఎం. జనార్ధన్‌రెడ్డి అతని అనుచరులు కబ్జా చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. దేవాలయం పేరుతో అనుమతి లేకుండా నిర్మాణం చేపడుతున్నారనీ, ఈ విలువైన భూమి గ్రామపంచాయతీకి ఎంతో అవసరమని, భవిష్యత్‌లో దుకాణ సముదాయం నిర్మిస్తే పంచాయతీకి అదనపు ఆదాయం వస్తుందన్నారు. ఈ అక్రమ నిర్మాణాలను నిలిపివేయించి నక్షరోడ్డు, గ్రామకంఠ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడి కబ్జా చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆర్డీవో సాయిరాం కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎం. శివకుమార్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వార్డు సభ్యులు దేవులపల్లి రాజేశ్‌రెడ్డి, కె. వెంకట్రాంరెడ్డి, ఎం. నర్సింహారెడ్డి, ఎం. మల్లారెడ్డి, జి. రాఘవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

తాండూరులో రోహిత్ రెడ్డి గెలుపు ఖాయం


వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్



నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి రెండవసారి గెలవడం ఖాయమని తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విట్టల్ నాయక్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ..ఎంతమంది బీఆర్ఎస్‌ను వీడినా తాండూరులో గెలుపు మాత్రం బీఆర్ఎస్‌దేనని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారుతున్న నాయకుల పట్ల ఆయన తీవ్రంగా స్పందించారు. కౌరవులు అందరూ ఏకమైనా కూడా విజయదశమికి పాండవులు మాత్రమే గెలుపు సాధించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ వాళ్లు లేనిపోని ఆశలు చూపిస్తూ సర్పంచ్‌లను, ఎంపీటీసీలను కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారని విమర్శించారు. ఎంతమంది బీఆర్ఎస్‌ను వీడినా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి నష్టం లేదని స్పష్టం చేశారు. గుర్రంగుర్రంలాగానే ప్రవర్తిస్తుందని గాడిద గాడిదలానే ఉంటుందనే సామెత చెప్పారు. సీఎం కేసీఆర్ మేనిఫెస్టోలోని హామీలు అన్ని సకల జనులకు అందించే సంక్షేమ పథకాలని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా కేసీఆర్ మూడోసారి గెలుస్తారనీ, అదేవిధంగా తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కూడా రెండవసారి కూడా గెలుపు సాధించి ఎమ్మెల్యేగా తాండూరు నియోజకవర్గంలో కొనసాగుతారని తెలిపారు.

'గగన్‌యాన్' టీవీ-డి ప్రయోగం విజయవంతం



సూళ్లూరుపేట .భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చంద్రయాన్-3, ఆదిత్య-ఎల్1 ప్రయోగ విజయాలతో రెట్టింపు ఉత్సాహంతో చేపట్టిన సరికొత్త ప్రయోగంలో రాకెట్ తొలుత మొరాయించింది. ఆ తర్వాత కొద్దిసేపటికే లోపాన్ని సరిచేసి విజయవంతంగా ప్రయోగించారు. తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి శనివారం ఉదయం 8.45 గంటలకు ప్రయోగించాలనుకున్న టివి డి1 రాకెట్ పైకి లేవకపోవడంతో ప్రయోగాన్ని వాయిదా వేసినట్లు షార్ అధికార వర్గాలు తొలుత ప్రకటించాయి. ఆటోమేటిక్ లాంచ్ సీక్వెన్స్‌లోని ఆన్ బోర్డ్ కంప్యూటర్ ప్రయోగాన్ని ఆపేశారు. కౌన్‌డౌన్ పూర్తయినప్పటికీ సాంకేతిక లోపం వల్ల అనుకున్న సమయానికి రాకెట్ ప్రయోగం చేయలేకపోయారు. ఈ లోపాన్ని సరిచేసి గంటా 15 నిమిషాలు లేటుగా మళ్లీ ప్రయోగించారు. శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రంలోని మొదటి ప్రయోగ వేదికపై నుండి ఉదయం పది గంటలకు ప్రయోగాన్ని విజయవంతం చేశారు. భవిష్యత్తులో మానవ సహిత రాకెట్ ప్రయోగాల కోసం జరిపే పరిశోధనల్లో భాగంగా మానవ రహిత కృమాడ్యులును ప్రయోగించారు. 4,520 కిలోల బరువున్న ఈ మాడ్యూల్ 17 కిలోమీటర్లు ఎత్తు వరకు వెళ్లి అక్కడ నుండి ప్యారాచూట్ల సహాయంతో శ్రీహరికోటకు సరిగ్గా పది కిలోమీటర్ల దూరంలో బంగాళాఖాతం సముద్రంలో పడిపోయింది. నేవీ సహాయంతో తిరిగి ఈ మాడ్యూల్‌ను వెనక్కు తీసుకురావడంతో ప్రయోగం విజయవంతమైనట్లు షార్ అధికారులు ప్రకటించారు. భవిష్యత్‌లో ఇలాంటి మాడ్యూళ్లలో మనుషులను పెట్టి పైకిపంపనున్నారు. అవి తిరిగి సురక్షితంగా భూమి మీదకు చేరుకునేలా పరీక్షల నిమిత్తం ఈ ప్రయోగాన్ని ఇస్రో నిర్వహించింది. ఇలాంటి ప్రయోగాలు విజయవంతమైతే అంతరిక్ష పర్యటనలు సులభతరం కానున్నాయి.

బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన డాక్టర్ చెరుకు సుధాకర్

- గులాబీ కండువా కప్పిన కేటీఆర్. హరీశ్ రావు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నల్లగొండ జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ చెరుకు సుధాకర్ బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రి హరీశ్ రావు కలిసి ఆయన గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బీసీ నేతల విషయంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ నేతల తీరును నిరసిస్తూ డాక్టర్ చెరుకు సుధాకర్ ఆ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఏ పదవీ లేకపోయినా భరించవచ్చు గానీ ఆత్మగౌరవం లేని రాజకీయ ప్రయాణం నిష్ప్రయోజనం అని భావించి రాజీనామా చేస్తున్నట్టు శుక్రవారం ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీలో ఆర్థిక పరిపుష్టి కలిగిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి వంటి వారికే ప్రాధాన్యం ఇస్తున్నారనీ, మధుయాష్కీ వంటి బీసీ నేతల స్థాయిని తగ్గిస్తూ అవమానకరంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ చెప్తున్న సామాజిక న్యాయం కేవలం రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ మాటల్లో తప్ప ఆచరణలో లేదని విమర్శించారు. ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు సీట్లు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ చివరకు మోసం చేసిందని దుయ్యబట్టారు. బీసీలకు కేటాయించిన 12 సీట్లలో ఐదు చోట్ల ఎప్పుడూ కాంగ్రెస్‌కు డిపాజిట్ రాలేదని చెప్పారు. వీటిని పట్టుకుని బీసీలకు 12 సీట్లు ఇచ్చామంటూ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెక్కిరింపు మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పొన్నాల లక్ష్మయ్య రాజీనామా సమయంలో రేవంత్‌రెడ్డి అత్యంత అవమానకరంగా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

ఈ కార్యక్రమంలో మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, చిరుమర్తి లింగయ్య, గాయకుడు ఏపూరి సోమన్నతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

భూపాలపల్లిలో ఉద్రిక్తత

- పేదల గుడిసెలను తొలగించే యత్నం
- డోజర్‌ను అడ్డుకున్న గుడిసెవాసులు

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లిలో పేదలు గుడిసెలు వేసుకున్న ప్రాంతంలో శనివారం ఉద్రిక్తత ఏర్పడింది. గుడిసెలను రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ అధికారులు తొలగించే ప్రయత్నం చేశారు. డోజర్‌ను గుడిసెవాసులు అడ్డుకోవడంతో అధికారులు వెనుదిరిగారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పాత ఎర్ర చెరువు సర్వే నంబర్ 280లో సీపీఐ ఆధ్వర్యంలో ఏడాది కిందట పేదలు గుడిసెలు వేసుకున్నారు. శనివారం రాత్రి భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ కె.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు పోలీసు బందోబస్తు నడుమ డోజర్‌తో గుడిసెలను తొలగించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో గుడిసెవాసులు డోజర్‌కు అడ్డంగా నిలబడ్డారు. డోజర్ ముందుకు కదలకుండా సీపీఐ పట్టణ కార్యదర్శి సొత్కు ప్రవీణ్ కుమార్ పడుకొని నిరసన వ్యక్తం చేశారు. గుడిసెలను తొలగిస్తే ఆత్మహత్య చేసుకుంటామని పేదలు హెచ్చరించారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సంవత్సర కాలంగా స్పందించిన అధికారులు ఇప్పుడు గుడిసెలను తొలగించడం ఏంటని సీపీఐ నాయకులు ప్రశ్నించారు. పై అధికారుల ఆదేశం మేరకు తొలగిస్తున్నామని రెవెన్యూ అధికారులు చెప్పారు. కలెక్టర్‌ను కలిసి వివరిస్తామని సీపీఐ నాయకులు చెప్పడంతో అధికారులు వెనుదిరిగారు.

ఢిల్లీలో స్విట్జర్లాండ్ మహిళ హత్య.. అనుమానమే కారణం..

న్యూఢిల్లీ: ఢిల్లీలోని తిలక్ నగర్ ప్రాంతంలో శుక్రవారం స్విట్జర్లాండ్ మహిళ హత్యకు గురైంది. ఈ కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. లీనా బెర్గర్(30) అనే మహిళ మతదేహాన్ని శుక్రవారం ఉదయం ప్రభుత్వ పాఠశాల సమీపంలోని బ్యాగులో గుర్తించారు. ఈ కేసులో గురుప్రీత్ సింగ్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. స్విట్జర్లాండ్ లో పరిచమైన లీనాతో గురుప్రీత్ సింగ్ రిలేషన్‌షిప్ లో ఉన్నాడు. వీరిద్దరి మధ్య గత కొంతకాలంగా ఎఫైర్ నడుస్తోందని పోలీసులు తెలిపారు. అయితే ఆమెకు వేరే వ్యక్తితో అక్రమ సంబంధం ఉందని అందుకే హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. తరుచుగా గురుప్రీత్ ఆమెను కలుసుకునేందుకు స్విట్జర్లాండ్ వెళ్లే వాడని, అయితే ఆమెపై అనుమానం పెంచుకున్న నిందితుడు ఈ సారి లీనాను ఇండియాకు వచ్చే విధంగా ప్లాన్ చేసి హత్య చేశాడు.



టీడీపీ ఎన్‌టీఆర్ భవన్‌లో బతుకమ్మ సంబురాలు

నేతల 'ఆత్మీయత'

ప్రముఖుల ఇండ్ల చుట్టూ చక్కర్లు

- పోటాపోటీగా చేర్పులు
- దీటుగా సమావేశాలు..సమ్మేళనాలు
- ఆరోపణలు,ప్రత్యారోపణలు





నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

నేతలు ఎన్నడూ లేని ఆత్మీయత ఒలకబోస్తున్నారు. ప్రముఖుల ఇండ్ల చుట్టూ చక్కర్లు కొడుతూ 'నా కోసం మీరు.. మీ కోసం నేను' అన్నట్టుగా నమ్మబలుకుతున్నారు. ఏ హామీలు ఇస్తున్నారో.. ఏమి చేస్తున్నారో తెలియదుకానీ రోజుకు ఒకరిద్దరు ప్రముఖులైనా పార్టీలు మారుతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పట్టణ ప్రాంత నియోజకవర్గాలతో పాటు రాష్ట్రంలోనే హాట్ సీటు పాలేరులో చేర్పులు మార్పులు గణనీయంగా జరుగుతున్నాయి.

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంపై ఫోకస్ చేసినప్పటి నుంచి ఆత్మీయ కలయికలపై దృష్టి సారించారు. రోజూ పలువురు వ్యాపార, రాజకీయ, ఉద్యోగసంఘాలు, వివిధ రంగాల ప్రముఖుల ఇండ్లకు వెళ్లి భేటీ అవుతున్నారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సైతం ఇదే పని మీద ఉన్నారు. మొన్నటి వరకు ఆత్మీయ సమ్మేళనాలకు ప్రాధాన్యత ఇచ్చిన పువ్వాడ.. ఇప్పుడు ఆత్మీయ కలయికలూ చేపడుతున్నారు. ఇదే ప్రక్రియను కొత్తగూడెం, సత్తుపల్లి, పాలేరు, ఇల్లెందు తదితర నియోజకవర్గాల బీఆర్‌ఎస్ అభ్యర్థులు సైతం ముమ్మరం చేశారు.

నచ్చజెప్పుతూ.. బుజ్జగిస్తూ..

సొంత పార్టీ నేతలు, న్యూట్రల్‌గా ఉండే ప్రముఖుల ఇండ్లకు తరచూ వెళ్తున్నారు. మంచి చెడులు మాట్లాడుతున్నారు. నెగ్గితే తన నుంచి ఎలాంటి సహాయ సహకారాలు అందుతాయో వివరిస్తున్నారు. గతంలో తమకు ఎదురైన అవమానాలు, పరాభవాలను ఆయా ప్రముఖులు నేతల దృష్టికి తీసుకొస్తున్నారు. ఖమ్మం నియోజకవర్గంలో అధికార బీఆర్‌ఎస్ నేతల కారణంగా తాము పడిన ఇబ్బందులను మాజీ మంత్రి తుమ్మలకు పలువురు ప్రముఖులు ఏకరువు పెడుతున్నారు. దీనిపై ఆయన ఆత్మీయ సమ్మేళనాల్లో తీవ్రంగా స్పందిస్తున్నారు. ఖమ్మంలో ఇంతటి తీవ్ర పరిస్థితులు ఉన్నాయని తాము ఊహించలేదని.. అవినీతి, అక్రమార్కులు, కబ్జాకోరుల నుంచి ఖమ్మం ప్రజలు స్వేచ్ఛ కోరుకుంటున్నారని ఆయన అంటున్నారు. ప్రజలు హాయిగా జీవించేందుకు కావాల్సిన వాతావరణాన్ని కల్పిస్తానని హామీ ఇస్తున్నారు. మరోవైపు బీఆర్‌ఎస్ అభ్యర్థి అజయ్ తన పాలనా తీరుపై ప్రత్యర్థులు ఉద్దేశపూర్వకంగా విషం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లేనిపోని ఆరోపణలు చేస్తూ తన స్థాయిని తగ్గించే కుట్రలు చేస్తున్నా రంటున్నారు. కొత్తగూడెం, ఇల్లెందుల్లో సైతం అధికారపార్టీ అభ్యర్థులపై ఇలాంటి ఆరోపణలే ప్రత్యర్థుల నుంచి వస్తు న్నాయి. దీనిపై వారికి నచ్చజెప్పే ప్రయత్నాలు సాగుతు న్నాయి. పలుచోట్ల అసంతృప్తితో ఉన్న అధికారపార్టీ నేతల ను అభ్యర్థులు, ఎన్నికల ఇన్‌చార్జీలు బుజ్జగిస్తున్నారు. మరీ వినకపోతే కేటీఆర్, హరీశ్‌రావుతో ఫోన్‌లో మాట్లాడిస్తు న్నారు. అయినప్పటికీ కొందరు పార్టీ వీడుతుండటం గమనార్హం.

ఆత్మీయ సమ్మేళనాలతో అభయం

రోజుకు ఐదారు ఆత్మీయ సమ్మేళనాల చొప్పున నేతలు నిర్వహిస్తున్నారు. కులాలు, ప్రాంతాలు, వర్గాల వారీగా చేపడుతున్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థులను ముందుగానే ప్రకటించడంతో ఎక్కువ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించే వెసులుబాటు లభించింది. కాంగ్రెస్ ఖమ్మం, పాలేరు మరికొన్ని నియోజకవర్గాల్లో ఇప్పుడిప్పుడే ఈ ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తోంది. ఆత్మీయ సమ్మేళనాల్లో బీఆర్‌ఎస్ నేతలు తమ లోపాలను సరిచేసుకుంటామని, గతంలో జరిగిన లోటుపాట్లను సరిదిద్దుకుంటామని, ఎలాంటి కష్ట నష్టాలు చోటుచేసుకోకుండా చూస్తామని అభయమిచ్చి ప్రముఖులు, వారి తరపు ఓట్లకు గాలం వేస్తున్నారు. గత పాలనా వైఫల్యాలు, ఎవరెవరు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారో వివరిస్తూ.. భవిష్యత్‌లో బీఆర్‌ఎస్ నుంచి అలాంటి పరిణామాలు చోటుచేసుకోవని గ్యారెంటీ ఏంటి? ఆలోచించి తమను సపోర్టు చేయాలని కాంగ్రెస్, విపక్షాలు కోరుతున్నాయి.

గత ఆదివారం ఖమ్మంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కొనసాగించిన స్టింగ్ ఆపరేషన్.. పండుగ తర్వాత మళ్లీ ఉంటుందని కాంగ్రెస్ శ్రేణులు చెబుతున్నాయి. ఈసారి పాలేరు నియోజకవర్గంలో ఆకస్మిక ఆపరేషన్ భారీగా ఉంటుందని, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పార్టీ వీడతారని సమాచారం. ముందుగా తిరుమలాయపాలెం మండలం నుంచి ఇది ప్రారంభమవుతుందని చర్చసాగుతోంది. మొన్న ఇల్లెందు నియోజకవర్గం గార్లలో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు పలువురు పార్టీ వీడినట్టుగానే.. పాలేరులోనూ పునరావృతం అవుతుందని కాంగ్రెస్ శ్రేణులంటున్నాయి. ఈ నేపథ్యంలో అధికార పార్టీ అప్రమత్తమై బుజ్జగింపుల పర్వం కొనసాగిస్తోంది. నజరానాలు, భరోసా హామీలు ఇస్తోంది. అవసరమైతే ఆర్థిక మూలాలను దెబ్బతీస్తామని నేతలు బెదిరింపులకు కూడా దిగుతున్నట్టు తెలుస్తోంది.

భారత్‌తో దౌత్యవివాదం.. కెనడాకు మద్దతుగా అమెరికా, యూకే..

న్యూఢిల్లీ: ఖలిస్తాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య ఇండియా-కెనడా దేశాల మధ్య తీవ్ర దౌత్య వివాదానికి కారణమైంది. ఈ మంటలు ఇప్పట్లో చల్లారేలా కనిపించడం లేదు. పదేపదే కావాలనే కెనడా, ఇండియాను టార్గెట్ చేస్తూ పలు వ్యాఖ్యలు చేస్తోంది. ఇదిలా ఉంటే దౌత్య సమానత్వం కోసం ఇండియా, కెనడాకు సంబంధించిన 41 మంది దౌత్యవేత్తలను ఉపసంహరించుకోవాని కోరింది. అక్టోబర్ 10 వరకు డెడ్ లైన్ విధించింది. లేకపోతే వారికి దౌత్యవేత్తలకు ఇస్తున్న రక్షణలను తొలగిస్తామని తెలిపింది. అయితే ఇరు పక్షాల చర్యల కారణంగా ఇది అక్టోబర్ 20 గడువు ఇచ్చింది. ఈ నేపథ్యంలో నిన్న కెనడా తన 41 మంది దౌత్యవేత్తలను ఇండియా నుంచి తిరిగి రప్పించుకుంది. ఇదిలా ఉంటే భారత్ వియన్నా కన్వెన్షన్ ను ఉల్లంఘిస్తుందని కెనడా గగ్గోలు పెడుతోంది. అయితే దౌత్య సమానత్వాన్ని కోరుకోవడాన్ని నిబంధనల ఉల్లంఘనగా చెప్పుకోవద్దని భారత్ కెనడాకు సూటిగా సూచించింది. ప్రస్తుతం భారత్, కెనడాల్లో ఇరు వైపుల 21 మంది దౌత్యవేత్తలు ఉన్నారు. ఈ నేపథ్యంలో మరోసారి కెనడాకు అమెరికా, యూకే దేశాలు వత్తాసు పలికాయి. వియన్నా ఒప్పంద సూత్రాలను, దౌత్యసంబంధాలపై భారత్ తన బాధ్యతలను నిర్వర్తించాలని తాము ఆశిస్తున్నట్లు అమెరికా వ్యాఖ్యానించాంది. మరోవైపు యూకే కూడా కెనడాకు మద్దతు ప్రకటిస్తూ వ్యాఖ్యానించింది. "భారత్ నుంచి కెనడా దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించాలనే భారత నిర్ణయాన్ని మేం అంగీకరించలేము. దౌత్యపరమైన రక్షణలను ఏకపక్షంగా ఎత్తివేయడం, వియన్నా ఒప్పందానికి అనుగుణంగా లేదు" అంటూ యూకే విదేశాంగ కార్యాలయ అధికార ప్రతినిధి వెల్లడించారు. "కెనడా-ఇండియాల మధ్య పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. విబేధాల పరిష్కారానికి దౌత్యవెత్తలు ఉండటం చాలా అవసరం. దౌత్యవేత్తలను తగ్గించుకోవాలని కెనడాపై భారత్ ఒత్తిడి చేయవద్దని న్యూఢిల్లీని కోరాం. నిజ్జర్ హత్య కేసులో కెనడాకు సహకరించాలని అభ్యర్థిచాం. 1961 నాటి వియన్నా ఒప్పంద సూత్రాల కింద దౌత్య సంబంధాలపై భారత్ తన బాధ్యతను నిర్వర్తించాలి" అని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖలిస్తాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ ని గుర్తుతెలియని వ్యక్తులు జూన్ నెలలో కెనడాలో కాల్చి చంపారు.

అయితే ఈ హత్యలో భారత ఏజెంట్ల ప్రమేయం ఉందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించారు. ఇదే కాకుండా కెనడాలోని భారత దౌత్యవేత్తను బహిష్కరించారు. భారత్ కూడా సీనియర్ కెనడియన్ దౌత్యవేత్తను దేశం వదిలివెళ్లాని ఆదేశించింది.

ఈ నేపథ్యంలో ఇటీవల కెనడా, భారత్ దేశాల్లో దౌత్యవేత్తల సమానం కొరకు ఇండియాలో ఎక్కువగా ఉన్న కెనడియన్ దౌత్యవేత్తలను ఉపసంహరించుకోవాలని కెనడాకు సూచింది. ఈ నిర్ణయం రెండు దేశాల్లోని లక్షల మంది ప్రజల్ని ఇబ్బందులకు గురిచేస్తుందని జస్టిన్ ట్రూడో అన్నారు.

తనిఖీల్లో నగదు పట్టివేత



నవతెలంగాణ - బంజారాహిల్స్/విలేకరులు

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల అధికారులు, పోలీసులు ఎక్కడికక్కడ విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భారీగా నగదును పోలీసులు పట్టుకుంటున్నారు. శనివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో బంజారాహిల్స్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా ఏఎమ్మార్ గ్రూప్ సంస్థల చైర్మెన్ మహేశ్ రెడ్డి కారులో సుమారు రూ.3. 50 కోట్లు లభ్యమైంది. ఎటువంటి పత్రాలు లేకపోవడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగించారు. పక్క రాష్ట్రాల నుంచి డబ్బులు తీసుకొచ్చి రాజకీయ పార్టీలకు అందజేస్తున్నట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో మహేశ్ రెడ్డికి సంబంధించిన ఏఎంఆర్ గ్రూప్ సంస్థల్లో కూడా తనిఖీలు చేపట్టారు. ఆయన ఏ పార్టీ కోసం డబ్బులు తెస్తున్నారనే దానిపై ఐటీ అధికారులు ఆరా తీస్తున్నారు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని జహంగీర్ పీర్ దర్గా రోడ్డులో పోలీసుల తనిఖీల్లో రూ.రెండు లక్షలు పట్టుబడ్డాయి. కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన కుమ్మరి భిక్షపతి బ్యాగును తనిఖీ చేయగా నగదు లభ్యమైంది. వాటికి ఎలాంటి పత్రాలూ లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నట్టు సీఐ శంకర్‌రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా బేల మండల సరిహద్దులో ఉన్న శంకర్‌గూడ చెక్‌పోస్టు వద్ద రూ.10లక్షలను పోలీసులు పట్టుకున్నారు. గడ్‌చందూర్ నుంచి నాందేడ్ వెళుతున్న హరిబాబు వద్ద ఈ నగదు లభ్యమైనట్టు ఎస్‌ఐ రాధిక తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలంలో అంతర్రాష్ట్ర రహదారిలోగల వెంకట్‌రావ్‌పేట్ గ్రామం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద ఎస్‌ఐ దీకొండ రమేష్ వాహనాలు తనిఖీ చేస్తుండగా రూ.4.20 లక్షలు పట్టుకున్నారు. పెద్దపెల్లి జిల్లాకు చెందిన కుర్ర రమేష్ వద్ద ఉన్న నగదును సీజ్ చేశారు.

పురుగుల మందు డబ్బాతో మోత్కుపల్లి

కేసీఆర్ దళితులను మోసం చేశాడు

- ఎన్టీఆర్ ఘాట్ దగ్గర హల్‌చల్
- కేసీఆర్ దళితులను మోసం చేశాడు
- ప్రవళిక ఆత్మహత్యకు ఆయనే కారణం
- బీఆర్‌ఎస్‌ను ఓడించేది కాంగ్రేస్సే



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ట్యాంక్‌బండ్ ఎన్టీఆర్ ఘాట్ దగ్గర మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు పురుగుల మందు డబ్బాతో హల్‌చల్ చేశారు. సీఎం కేసీఆర్‌ను సమర్థించి తప్పుచేశానని మోత్కుపల్లి పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. "దళితబంధు అమలు కాకుంటే చస్తానని గతంలో చెప్పాను. ఇప్పుడది అమలు కావటం లేదు. నన్ను చనిపోమ్మని దళిత యువత నాకు మెసేజ్‌లు చేస్తున్నారు. యాదగిరిగుట్ట దగ్గర చెప్పిన మాటను నిలబెట్టుకోమని దళిత యువత కోరుతున్నది. కేసీఆర్ ముహూర్తం పెడితే మందు తాగి చనిపోతాను. దళితులకు అన్యాయం జరిగితే పురుగుల మందు తాగి చచ్చిపోతాను. కేసీఆర్ గట్టిగా ఉన్నాడు. ఆయన ఎలాగూ చావడు. నేనైనా చచ్చిపోతాను. నా పెద్దన్న కేసీఆర్ మాటకు విలువే లేదు. మోసాలకు కేరాఫ్ అడ్రస్ సీఎం కేసీఆర్. మా ఇద్దరికీ మాటలు లేకున్నా.. దళితబంధు పెడుతున్నా.. రావాలని స్వయంగా కేసీఆర్ పిలిస్తే వెళ్లాను. దళితబంధుతో దళిత జాతికి మేలు జరుగుతుందని కేసీఆర్‌ను సమర్థించాను.కానీ, మాదిగ కులానికి కేసీఆర్ మంత్రి పదవి కూడా ఇవ్వలేదు." అని మోత్కుపల్లి ఆవేదన వ్యక్తం చేశారు.

కేసీఆరే కారణం

"ప్రవళిక ఆత్మహత్యకు కేసీఆరే కారణం. తెలంగాణలో ఆల్రెడీ బీఆర్‌ఎస్ ఓడిపోయింది. చంద్రబాబు అరెస్ట్‌తో గ్రేటర్ చుట్టూ బీఆర్‌ఎస్ 30 సీట్లు కోల్పోనుంది. సోనియా తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ నష్టపోయింది. కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజలు ఒక్క అవకాశం ఇవ్వాలి. ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని నిర్ణయించుకున్నారు . కానీ సీనియర్లు కలిసి పనిచేయకుంటే నష్టం తప్పదు. రేవంత్ రెడ్డి అందరి ఇండ్లకు పోతున్నాడు. దళితుడైన నా ఇంటికి మాత్రం రావటం లేదు. దళితుల ఓట్లు పడకపోతే ఏ పార్టీ అధికారంలోకి రాదు. తుంగతుర్తి సీటు నాకివ్వకపోతే కాంగ్రెస్‌కు నష్టమే. బలహీన అభ్యర్థిని పెడితే సీటు బీఆర్‌ఎస్ గెలుచుకుపోతుంది. నేను మద్దతు ఇస్తానంటే కాంగ్రెస్ పెద్దలు తీసుకోవటం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ మాత్రమే బీఆర్‌ఎస్‌ను ఓడించగలదు." అని వ్యాఖ్యానించారు.

చంద్రబాబును చంపాలనుకుంటున్నారు

రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబుకు ఏదైనా జరిగితే ఏపీ సీఎం జగన్‌దే బాధ్యత అని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. ఆరోగ్యాన్ని దెబ్బతీసి చంపాలనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. 'చంద్రబాబు ఆరోగ్యాన్ని దెబ్బతీసీ చంపాలని చూస్తున్నారు..ఆయన్ను హింసించి బాధపెడుతున్నారు.జగన్ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నా.రాజధాని లేని రాష్ట్రాన్ని పాలిస్తున్న ఏకైక సీఎం జగన్. చంద్రబాబు కుటుంబానికి భద్రత లేదు. ఏపీలో పేద ప్రజలు బతికే పరిస్థితి లేకుండా చేశారు..చంద్రబాబును బయటకు రాకుండా చేసి ఓట్లను సాధించాలని ప్రయత్నమా ? ఎన్నికల్లో డబ్బులు ఇచ్చి జగన్ మళ్లీ గెలవాలని చూస్తున్నారు" అని మోత్కుపల్లి విమర్శించారు.

నూతన అధ్యాపకులకు ఏహెచ్‌ఆర్‌ఏ, ఎస్‌సీఏ అలవెన్సులివ్వాలి

- డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీకి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ కళాశాలల్లో నూతన అధ్యాపకులుగా చేరిన ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న నూతన అధ్యాపకులకు అడిషనల్ హౌస్ రెంట్ అలవెన్స్ (ఏహెచ్‌ఆర్‌ఏ), స్పెషల్ కంపెన్సేటరీ అలవెన్స్ (ఎస్‌సీఏ) ఇవ్వాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లో డైరెక్టర్ ట్రెజరీని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల అసోసియేషన్ (టీజీజేఎల్ఏ-475) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్‌తో కలిసి ఆయన వినతిపత్రం సమర్పించారు. మేలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు మూడు వేల మందికి పైగా కాంట్రాక్టు అధ్యాపకులు క్రమబద్ధీకరణ అయ్యారని వివరించారు. వారు ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్నారని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న నూతన అధ్యాపకులకు కొన్ని జిల్లాల్లో కోశాధికారులు ఏజెన్సీ అలవెన్సులు చెల్లించడంలో ఇబ్బందులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ విషయంపై ట్రెజరీ శాఖ అధికారులు సానుకూలంగా స్పందించారనీ, అతి త్వరలో ఈ సమస్యను పరిష్కరిస్తామంటూ హామీ ఇచ్చారని తెలిపారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో నూతన అధ్యాపకుల పెండింగ్ వేతనాలను చెల్లించాలని కోరుతూ ఆర్థిక శాఖ ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈనెల ఒకటి, రెండు తేదీల్లో పాఠశాల విద్య పరిధిలో స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ ఉపాధ్యాయుల బదిలీలు అయ్యాయని తెలిపారు. వారు ఈనెల మూడు నుంచి ఎనిమిదో తేదీ మధ్య బదిలీ అయిన బడుల్లో చేరారని పేర్కొన్నారు. వారికి గతనెల 30 వరకు జీతం బదిలీకి ముందు పాఠశాలలో చెల్లించారని వివరించారు. వారికి చివరి జీతం సర్టిఫికెట్ గతనెల 30 వరకు చెల్లించినట్టు ఈనెల రెండు నుంచి ఏడురోజులపాటు జీతం చెల్లించలేదని నాన్ డ్రాయల్ సర్టిఫికెట్ ఇచ్చారని తెలిపారు. కొత్త చేరిన పాఠశాల డ్రాయింగ్ ఆఫీసర్ ఈనెల ఒకటి నుంచి బిల్లులు చేసేందుకు ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్ అనుకూలంగా లేదని పేర్కొన్నారు. కావున ఆ పోర్టల్‌లో తగు మార్పు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, మల్లయ్య, బండి ప్రసాద్, అడపాల ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

నీట్‌కు వ్యతిరేకంగా.. సంతకాల ప్రచారాన్ని ప్రారంభించిన డీఎంకే

చెన్నై: దేశ వ్యాప్తంగా ప్రముఖ వైద్య విద్యా సంస్థల్లో వైద్య కోర్సుల ప్రవేశం కోసం నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)కు వ్యతిరేకంగా తమిళనాడు ప్రభుత్వం పోరాడుతున్నది. ఇందులో భాగంగా అధికార డీఎంకే శనివారం రాష్ట్ర వ్యాప్తంగా సంతకాల ప్రచారాన్ని ప్రారంభించింది. డీఎంకే అధ్యక్షుడు, సీఎం ఎంకే స్టాలిన్ తొలి సంతకం చేశారు. నీట్‌కు వ్యతిరేకంగా 50 రోజుల్లో 50 లక్షల సంతకాలు సేకరించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపనున్నారు. కాగా, నీట్ పరీక్ష రాసి అర్హత సాధించని సుమారు 22 మంది తమిళ విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన డీఎంకే ప్రభుత్వం నీట్‌కు వ్యతిరేకంగా గళమెత్తింది. సామాజిక న్యాయానికి విరుద్ధంగా ఇది ఉందని విమర్శించింది. పట్టణ విద్యార్థులు, కోచింగ్ సెంటర్‌లకు అనుకూలంగా ఉన్న నీట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేసింది. అలాగే తమిళనాడుకు నీట్‌ను మినహాయించాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానించిన బిల్లును రాష్ట్రపతికి పంపింది. ఈ బిల్లు ఆమోదం కోసం డీఎంకే ప్రభుత్వం ఎదురుచూస్తున్నది.

రాజస్థాన్‌లో ఎట్టకేలకు తొలి జాబితా ప్రకటించిన కాంగ్రెస్..

సదర్‌పుర నుంచే సీఎం గెహ్లాట్ పోటీ

జైపూర్: రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలై రెండు వారాలు కావస్తున్నా ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికపై కసరత్తు పూర్తి చేయని ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎట్టకేలకు ఇవాళ అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించింది. తొలి జాబితాలో మొత్తం 33 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఈసారి కూడా సదర్‌పుర అసెంబ్లీ స్థానం నుంచే బరిలో దిగనున్నారు. అదేవిధంగా రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ టోంకు నియోజకవర్గం నుంచి, అసెంబ్లీ స్పీకర్ సీపీ జోషి నత్‌ద్వారా అసెంబ్లీ స్థానం నుంచి, యువ నాయకురాలు దివ్య మాడెర్నా ఓసియన్ స్థానం నుంచి, పీసీసీ అధ్యక్షుడు గోవింద్ సింగ్ దొతసారా లఛ్‌మన్‌గఢ్ అసెంబ్లీ స్థానం నుంచి, డిస్కస్ త్రో క్రీడాకారిణి, అంతర్జాతీయ టోర్నీలో గోల్డ్ మెడలిస్ట్ కష్ణ పూనియా సాదుల్‌పూర్ నుంచి బరిలో దిగబోతున్నారు.

పాక్‌లో గుర్తు తెలియని వ్యక్తుల కాల్పులు..!

- ఉగ్రవాది మసూద్ అజార్ సన్నితుడు దావూద్ మాలిక్ హతం..!

లాహోర్ : మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్, జైష్ ఏ మహ్మద్ ఉగ్రవాది మసూద్ అజార్‌కు అత్యంత సన్నిహితుడు, లష్కర్ ఏ జబ్బార్ వ్యవస్థాపకుడు దావూద్ మాలిక్ హత్యకు గురయ్యాడు. పాకిస్థాన్‌లోని ఉత్తర వజీరిస్థాన్ దావూద్ మాలిక్‌పై గుర్తు తెలియని వ్యక్తులు తుపాకీతో కాల్పులు జరిపారు. ముసుగులు ధరించిన వ్యక్తులు అతనిపై కాల్పులు జరుపడంతో ప్రాణాలు కోల్పోయాడు. దావూద్ మాలిక్ ఓ ప్రైవేట్ క్లినికల్‌లో ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు అతనిపై కాల్పులు జరిపి.. అక్కడి నుంచి పారిపోయారని తెలుస్తున్నది. ఇదిలా ఉండగా.. భారత్ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టుల జాబితాలో ఇటీవల పాక్‌లో హత్యకు గురవుతున్నారు.

ఇప్పటికే పఠాన్‌కోట్ దాడి సూత్రధారి షాహిద్ లతీఫ్‌తో పాటు ఐఎస్‌ఐ ఏజెంట్ ముల్లా బహూర్ అలియాస్ హెూర్ముజ్‌పై కాల్పులు మతి చెందారు. తాజా లతీఫ్‌కు అత్యంత సన్నిహితుడైన దావూద్ మాలిక్‌పై గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. దావూద్ మాలిక్‌కు లష్కరే జాంగ్వీలతో సంబంధాలున్నాయి.

మసూద్ అజార్, హఫీజ్ సయీద్, లఖ్వీ, దావూద్ ఇబ్రహీంతో పలువురిని భారత ప్రభుత్వం ఉగ్రవాదులుగా ప్రకటించింది. పుల్వామా దాడి తర్వాత బాలాకోట్‌పై భారత సైన్యం వైమానిక దాడులు చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో దావూద్ మాలిక్ అక్కడే ఉన్నాడు. దాడి నుంచి తప్పించుకున్నట్లు తర్వాత తేలింది. ఈ ఉగ్రవాదులకు పాక్ ఐఎస్‌ఐ రక్షణ కల్పిస్తున్నట్లుగా విమర్శలున్నాయి.

కర్ణాటకలో వింత నిరసన.. కరెంట్ ఇవ్వలేదని సబ్ స్టేషన్లో మొసలిని వదిలిన రైతు

బెంగళూరు : సకాలంలో కరెంటు ఇవ్వకపోవడంతో కర్ణాటక రైతులు విసుగు చెందిపోయారు. దీంతో హెస్కామ్ సబ్ స్టేషన్ యూనిట్ ఆవరణలోకి మొసలిని తీసుకొచ్చిన ఘటన విజయపూర్ జిల్లా కొల్హార తాలూకా రోనిహాల్ గ్రామంలో చోటుచేసుకుంది. రాత్రుళ్లు ఆలస్యంగా కరెంటు ఇస్తున్నారని, చీకట్లో పొలాలకు వెళ్లి నీరందిస్తే ఎలా అని రైతులు వాపోయారు. చీకట్లో జలచరాల నుంచి ఇబ్బందులు ఎదురవుతున్నాయని.. వారికి కూడా ఇలాంటివి గుర్తు చేసేందుకు రైతు ఈ చర్యకు పాల్పడ్డాడు. రాత్రిపూట కరెంటు ఇస్తే ఏం లాభం? మా సమస్యను అధికారులు అర్థం చేసుకునేందుకే మొసలిని తీసుకొచ్చామన్నారు. రైతుల భూములకు పగటిపూట త్రీఫేజ్ విద్యుత్ అందడం లేదు.



నాన్ స్టిక్ వాడుతున్నారా?

దోశలు వేయడానికి నాన్ స్టిక్ పెనం వాడుతున్నారా? అయితే ఇకపై వాటిని పక్కన పెట్టేయండి. ఇనుప దోసె పెనం వాడండి చాలు అంటు న్నారు ఆరోగ్య నిపుణులు. నాన్‌స్టిక్ పెనంపై దోసెలు అంటుకోకుండా వస్తాయి. కానీ ఆరోగ్యానికి మాత్రం మంచివి కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

వీటిపై టెఫ్లాన్ అనే రసాయన పదార్థం పూతలా వుంటుంది. ఆరోగ్యానికి కీడు చేస్తుంది. రసాయనాలు, ఆమ్లాలతో తయారయ్యే నాన్ స్టిక్ వస్తువులను వాడటం ద్వారా కిడ్నీ, కాలేయ సంబంధిత వ్యాధులు ఏర్పడుతాయి.

నాన్‌స్టిక్‌లోని టెఫ్లాన్ అనే రసాయన పదార్థం.. వేడి చేయడం ద్వారా కరిగి తద్వారా ఆహారంలో కలుస్తుందని.. ఫలితంగా అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఇనుప దోసె పెనంపై దోసెలు పోయడం వాటిని ఆహా రంగా తీసుకోవడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుంది. ఇనుప పెనంపై దోసె లను పోయడం ద్వారా రసాయ నాల ప్రభావం వుండదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

ఈ ఐదూ తినండి..

శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుకోవటం అత్యంత ఆవశ్యకం... లేదంటే చిన్న చిన్న మార్పులకే అనారోగ్య సమస్యలు వెంటాడతాయి. మన వంటింట్లో ఉండే కొన్నింటి వల్ల రోగనిరోధక శక్తిని త్వరగా పెంచుకోవచ్చు. మరి అవేంటో చూద్దాం.



❍ పసుపు పాలు... చక్కని ఔషధం. ఇది యాంటీ బాక్టీరి యల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్‌గా పని చేస్తుంది. పసుపు పాలను తీసుకుంటే జలుబు వంటి సమస్యలు దరిచేరవు.

❍ ఉసిరికాయ... కొందరు నేరుగా తింటే మరికొందరు జ్యూస్ చేసుకొని తాగుతారు. ఉసిరిని ఎలా తిన్నా ఆరోగ్యానికి మంచిదే. యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉండడం వల్ల శీతాకాలంలో ఉసిరి ఎంతో మేలు చేస్తుంది.

❍ నెయ్యి... తక్షణం శక్తిని అందిస్తుంది. చలికాలంలో క్రమం తప్పకుండా ఆహారంలో నెయ్యి తీసుకుంటే ఎంతో మంచిది.

❍ బెల్లంలో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. బెల్లం తినడం వల్ల చలికాలంలో దగ్గు, జలుబు సమస్యలు దరిచేరవు.

❍ శీతాకాలంలో నువ్వులు తింటే శరీరానికి లోపలి నుంచి వేడి అందుతుంది. రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఈ ఐదు పదార్థాలను తింటే శీతాకాలంలో కరోనా వైరస్‌ను అడ్డుకోవచ్చు.



పుడమికి పుష్పాభిషేకం...

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ. ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక. బంధాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే పండుగ బతుకమ్మ. ఇదో పూల పండుగ, ప్రకృతిని పూజించే పండుగ. తొమ్మిది రోజుల పాటు జరిగే ప్రత్యేకమైన పూల సంబరం బతుకమ్మ పండుగ.

ఆశ్వయుజ అమావాస్య నాడు ఎంగిలిపూల బతుకమ్మగా ప్రారంభమయ్యే సంబరాలు తొమ్మిదిరోజులపాటు సాగి సద్దుల బతుకమ్మ రోజు ముగుస్తాయి. ఈ తొమ్మిది రోజుల పాటు మహిళలు చేసే హడావిడి అంతా ఇంతా కాదు. ప్రకృతిలో లభించే ప్రతి పువ్వులను ఏరికోరి తెచ్చి, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి తమ ఆటపాటలతో పూజిస్తారు. అందరూ కలిసి సంతోషంగా పాటలు పాడుతూ, బతుకమ్మ ఆటలు ఆడతారు. ఒకరు పాడుతుంటే మిగతా వారంతా వారికి వంత పాడతారు. ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమయ్యే ఈ వేడుకలు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. పిత్ర అమావాస్య రోజు పెద్దలను గౌరవించుకుంటయికూ, అదే సమయంలో బతుకమ్మలను పేర్చి మహిళలు సంబరాలు జరుపుకుంటారు.

బతుకమ్మ పూలకు ప్రత్యేకతలెన్నో

బతుకమ్మ పండుగ జరుపుకోవడానికి ఉపయోగించే పూలకు కూడా ఒక విశేషం ఉంది. ఔషధ గుణాలు ఉన్న పువ్వులను బతుకమ్మలుగా పేర్చడం కోసం ఉపయోగిస్తారు. తంగేడు, గునుగు, బంతి, చేమంతి, కట్ల, సంపెంగ, మొల్ల, సీత జడలు, రుద్రాక్ష, పోక బంతి, మల్లె, మందార, మరువం, పారిజాతం, కమలం, తామర, గన్నేరు గుమ్మడి, గులాబీ, పట్టుకుచ్చులు పూలతో చక్కగా బతుకమ్మలను పేర్చి బతుకమ్మ సంబరాలను జరుపుకుంటారు. బతుకమ్మ సంబరాలలో భాగంగా మహిళలు చక్కగా ముస్తాబై అత్యంత శ్రద్ధతో తయారుచేసిన బతుకమ్మలను తీసుకొని వీధుల్లో అందరూ గుంపుగా కూడి సంబరాలు జరుపుకుంటారు. చిన్న, పెద్ద, ముసలి, ముతక తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఈ సంబరాలలో పాలుపంచుకుంటారు. తెలంగాణ సంస్కృతిని, తెలంగాణ గ్రామీణ జీవనాన్ని ప్రతిబింబించేలా జానపదాలను పాడుతూ ఈ పండుగ జరుపుకుంటారు.

తొమ్మిదిరోజుల వేడుకలు

ఎంగిలిపూల బతుకమ్మగా మొదటి రోజు ఉదయం అత్యంత శ్రద్ధలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడతారు. నువ్వులు, బియ్యం పిండి, నూకలు కలిపి ప్రసాదం తయారు చేస్తారు. 2వ రోజు ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నాడు అటుకుల బతుకమ్మను జరుపుకుంటారు. అటుకులు, పప్పు, బెల్లంతో నైవేద్యం తయారు చేసి అందరూ పంచుకుంటారు. మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మతో మహిళలు సంబరాలు చేసుకుంటారు. ముద్దపప్పు, పాలు, బెల్లంతో నైవేద్యం తయారు చేసి స్వీకరిస్తారు. నాలుగవ రోజు నానుబియ్యం బతుకమ్మను జరుపుకుంటారు. నానబెట్టిన బియ్యం, బెల్లం, పాలు కలిపి నైవేద్యం తయారు చేస్తారు. ఇక ఐదవ రోజు అట్ల బతుకమ్మను జరుపుకుంటారు. ఆరవ రోజు బతుకమ్మను జరుపుకోరు. ఆరోజు అలిగిన బతుకమ్మ పేరుతో సంబరాలకు దూరంగా ఉంటారు. మళ్లీ ఏడవ రోజు వేపకాయల బతుకమ్మతో వేడుక చేసుకుంటారు. వేప పండ్లలా బియ్యంపిండిని చుట్టి, వాటిని బాగా వేయించి, వాటిని నైవేద్యంగా సమర్పిస్తారు. ఎనిమిదవ రోజు వెన్నముద్దల బతుకమ్మతో సంబరాలు జరుపుకుంటారు. వెన్న, నువ్వులు, బెల్లం కలిపి నైవేద్యంగా తయారుచేస్తారు. తృణధాన్యాలతో తయారు చేసిన ఈ నైవేద్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇక తొమ్మిదవ రోజు చివరగా అత్యంత ముఖ్యమైన సద్దుల బతుకమ్మను జరుపుకుంటారు. ఆశ్వయుజ అష్టమి నాడు, అంటే దుర్గాష్టమి నాడు ఐదు రకాల నైవేద్యాలతో సద్దుల బతుకమ్మను ఘనంగా చేసుకుంటారు. సద్దుల బతుకమ్మ రోజు నైవేద్యంగా పెరుగన్నం, చింతపండు పులిహోర, నిమ్మకాయ అన్నం, కొబ్బరి అన్నం, నువ్వుల అన్నం తయారు చేసుకుంటారు. ఇందులో కూడా రక రకాల తృణధాన్యాలను వినియోగిస్తారు.



మహిళల ఆటా పాట

అప్పటి వరకు ఇల్లు, బాధ్యతలు తప్ప మరో ప్రపంచం తెలియని మహిళలు బతుకమ్మ పండుగను మాత్రం సరదాగా జరుపుకుంటారు. ఆనందంగా ఆడుతూ పాడుతూ ఉత్సాహంగా గడిపేస్తారు. అందుకే దీన్ని మహిళల పండుగ అంటారు. రాగిపళ్ళెంలో తంగేడు ఆకులు అమర్చి వాటిపై తంగేడు పూల కట్టలు పేర్చి, మధ్య మధ్యలో ఇతర పూలను వినియోగిస్తూ ఎంతో అందంగా బతుకమ్మను పేరుస్తారు. ముఖ్యంగా బతుకమ్మను పేర్చడానికి తంగేడు, గునుగు, కట్ల పూలను ఎక్కువగా ఉపయోగిస్తారు. పువ్వులతో చక్కగా బతుకమ్మను త్రికోణాకారంలో పేర్చి దానిపై పసుపుతో గౌరమ్మను తయారుచేసి పెడతారు. సాయంత్ర సమయంలో అందరూ తమ బతుకమ్మలను తీసుకుని, ఒక్క చోట చేరి ఆడి పాడి ఆపై బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేస్తారు. నైవేద్యంగా పెట్టిన ప్రసాదాలను మహిళలు ఒకరికొకరు పంచుకుంటారు. ఇస్తినమ్మ వాయనం పుచ్చుకుంటినమ్మ వాయనం అంటూ పళ్లెంలో తెచ్చిన నీళ్లతో వాయినాలు ఇచ్చి పుచ్చుకుంటారు. ఈ ఊరు ఆ ఊరు అన్న తేడా లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు అంబరాన్ని తాకుతాయి. లక్షలాదిగా మహిళలు పట్టు చీరలు కట్టుకొని, పుత్తడి బొమ్మల్లా ముస్తాబై సద్దుల బతుకమ్మను జరుపుకుంటారు. పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఒక్క చోట చేరి ఆడి పాడి సంతోషంగా గడుపుతారు.



ఆచార, సాంప్రదాయాల ప్రతిబింబం

బతుకమ్మ పాటలు ఆచారాలు, సాంప్రదాయాలు, పద్ధతులు తెలిపేలా బతుకమ్మ పాటలను పాడతారు. బతుకమ్మ పాటలలో పురాణ, ఇతిహాస కథలు మొదలుకొని తెలంగాణ వీరుల కథలు, జానపద ఇతివృత్తాలు కూడా ఉంటాయి. ముఖ్యంగా బతుకమ్మ పాటల్లో తెలంగాణ సంస్కృతి ప్రతిబింబిస్తుంది. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాడే పాటలు మొదలుకొని ఒక్కేసి పువ్వేసి చందమామ ఒక్క జాములాయె చందమామ, చిత్రా చిత్రాల బొమ్మ శివుడీ ముద్దుల గుమ్మ అంటూ పాటలు మహిళల నోటి నుండి జాలువారుతాయి. ఇంత చక్కని, అందరూ సమిష్టిగా జరుపుకునే అందమైన, అద్భుతమైన పండుగ ప్రపంచంలోనే బతుకమ్మ ఒక్కటే అని చెప్పటం మన రాష్ట్రానికే గర్వకారణం.

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో ...

ఎంగిలి పూలతో మొదలై...
సద్దుల బతుకమ్మ దాకా ముచ్చటైన
ఈ తొమ్మిది రోజుల పండగ లో
నువ్వుల, పిండిల నైవేద్యాలతో
ఎత్తుకుని ఊరేగి ఒక్కోచోట గుమిగూడి
ఒక్కేసి పువ్వేసి చందమామ ...
లాలించి, బుజ్జగించి ఆటపాటలతో
ఆరాధించి, ఆనందించి ప్రకృతి కి
నీరాజనం అందించే పండగ
మన తెలంగాణ బతుకమ్మ !
తంగేడుతో తన్మయం ...
గునుగుపూలతో గుండె సందడి
చామంతి తో చప్పట్ల సవ్వడి
ముద్దబంతి తో మురిపాలు
పారిజాత పరిమళాలు..
మల్లెలతో మధురిమలు
..ఎన్నో ఇంకెన్నో పువ్వులతో
నడిమిట్ల తామర పువ్వులో
పసుపు ముద్ద గౌరమ్మగా !
పువ్వులన్ని కలకాలం వర్ధిల్లాలని
కథలు - కథలుగా అట పాటలతో
ఎలుగెత్తిన గొంతుకలు అంబరాన్ని
తాకేలా ఆరాధనతో పూజలు ...!
పువ్వులు వికసించాలంటే
తరువులు తాజాగా ఉండాలని
ప్రకృతి పదిలంగా ఉంటేనే
భావితరాలకు భవిష్యత్తు అన్న
సత్యాన్ని బతుకమ్మతో ప్రపంచానికి
చాటి చెప్పడం మన తెలంగాణ
అదృష్టంగా ఈ బతుకమ్మ !
కట్టు, బొట్టు, పసుపు, పారాణి, పట్టు
వస్త్రాల ముస్తాబుతో మహిళలు
సంబరంగా జరుపుకునే పండగ
తెలంగాణ సంప్రదాయాలను
మారుమోగించే పండగ మన
బతుకమ్మ!

- న్యాలకంటి నారాయణ,
9550833490

24 గంటల్లో 9.69 కోట్లు స్వాధీనం

తేదీ ఉదయం 9 నుంచి 21వ తేదీ ఉదయం 9 గంటల వరకు జరిగిన తనిఖీల్లో రూ.3.81 కోట్ల విలువైన 3.162 కిలోల బంగారం, 11.407 కిలోల వెండిని జప్తు చేశారు. దీనితో ఈనెల 9 నుంచి 21వ తేదీ వరకు మొత్తం రూ.145.67 కోట్లు విలువైన బంగారం, వెండి, వజ్రాలను స్వాధీనం చేసుకున్నట్టు ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. అలాగే ఉచితాల పేరుతో ప్రజలకు పంచేందుకు సిద్ధం చేసిన రూ.26.93 కోట్లు విలువైన బియ్యం, చీరలు, ల్యాప్‌టాప్‌లు, కుక్కర్లు, క్రీడా సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. గడచిన 24 గంటల్లో మొత్తం స్వాధీనాల విలువ రూ.18.01 కోట్లు కాగా, ఈనెల 9 నుంచి 21వ తేదీ వరకు స్వాధీనం చేసుకున్న వాటి విలువ రూ.307.02 కోట్లుగా ఉన్నదని అధికారులు తెలిపారు.

ఎన్నికల ఏర్పాట్లు పూర్తిచేయండి:
క్షేత్రస్థాయి అధికారులకు సీఈఓ వికాస్‌రాజ్ ఆదేశాలు

అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ తేదీకి గడువు సమీపిస్తున్నందున అన్ని రకాల ఏర్పాట్లు త్వరితగతిన పూర్తిచేయాలని ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) వికాస్‌రాజ్ క్షేత్రస్థాయి అధికారుల్ని ఆదేశించారు. శనివారంనాడాయన ఆయా జిల్లాల్లోని ఈఆర్‌ఓలు, ఆర్‌ఓలు, సీనియర్ అధికారులతో తన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. పలుచోట్ల పనులు ఇంకా అసంపూర్తిగా ఉన్నాయనీ, వాటిని తక్షణం పూర్తిచేయాలని చెప్పారు. ప్రజలు, రాజకీయపార్టీల నుంచి వస్తున్న ఫిర్యాదులను వారి దృష్టికి తెచ్చారు. జిల్లా గ్రీవెన్సెస్ కమిటీని అవసరాన్ని బట్టి సమావేశపర్చాలనీ, హేతుబద్ధమైన కేసులను పరిష్కరించాలని ఆదేశించారు. తనిఖీల్లో జప్తు చేస్తే, తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలనీ, దానికి సంబంధించి ఎవరైనా అసంతృప్తితో ఉంటే ఎవరికి అప్పీలు చేసుకోవాలో కూడా చెప్పాలని సూచించారు. ఫిర్యాదుల కమిటీ గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. డీజీపీ అంజనీకుమార్ మాట్లాడుతూ ఓటర్లలో విశ్వాసాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు నిఘా, పనితీరు ప్రజల దృష్టిని ఆకర్షించేలా ఫ్లాగ్‌మార్చ్, డ్రోన్లతో చిత్రీకరణ వంటి చర్యలు చేపట్టాలన్నారు. నగదు, మద్యం, బంగారం వంటివి పట్టుబడినప్పుడు తప్పకుండా రశీదులు ఇవ్వాలని రాష్ట్ర వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి మహేశ్ భగవత్ చెప్పారు. ఎన్నికల విధుల్లోని అధికారులు అసంపూర్తి నివేదికలు కాకుండా, స్పష్టమైన తీర్మానాలను పంపాలని అడిషనల్ సీఈఓ లోకేష్‌కుమార్ కోరారు. ఏప ఫారాల్ని దేనికోసం వినియోగించాలనే వివరణల్ని జాయింట్ సీఈఓ సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ అవసరమైన వారికి 12-డి ఫారమ్‌ను వెబ్‌సైట్లలో అప్‌లోడ్ చేయాలని డిప్యూటీ సీఈఓ సత్యవాణి కోరారు.

ఊరికి దారేదీ..!

(మొదటిపేజి తరువాయి)

చెయ్యరు. గ్రామంలో వైద్యం అందక గతంలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలున్నాయి.

ఆ వూరి యువకులకు బయటి ప్రాంతాల నుంచి సంబంధాలు రావడం లేదు. ఊళ్లో, ఊళ్లో సంబంధాలే తప్ప బయటి నుంచి పిల్లనివ్వడానికి ఎవరూ ముందుకు రావటంలేదు. దశాబ్ద కాలం నుంచి ఉన్న తమ సమస్యలు పరిష్కరించాలని మొత్తుకుంటున్నా.. ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు ఇస్తున్నా ప్రయోజనం ఉండట్లేదు. బీఆర్ఎస్ నేతలు కూడా హామీలు ఇస్తున్నారే తప్ప అమలు చెయ్యట్లేదని గ్రామస్తులు తెలిపారు. కాజ్‌వే బ్రిడ్జిని నిర్మిస్తామని ఇచ్చిన హామీ అమలవ్వలేదు. ఆ దిశగా ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రయత్నమూ జరగలేదు. 2018 ఎన్నికల శంఖారావంలో ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్రంగడ్డ బ్రిడ్జిని 9 నెలల్లోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రెండు నెలల తర్వాత ఆర్డర్ కాపీ ఇచ్చారు. పనులు మొదలుపెట్టినా 10శాతం కూడా పూర్తి కాలేదు. దీంతో ఆ ఊరి ప్రజల కష్టాలు తీరని వెతలుగా మారాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

గుర్రంగడ్డ పూర్తి చేసి ప్రజల కష్టాలు తీర్చాలి
వెంకటస్వామి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, గద్వాల

రాష్ట్ర ప్రభుత్వం 2018లో ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి. ఎన్నికల సందర్భంగా గద్వాల నడిబొడ్డున ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ గుర్రంగడ్డ బ్రిడ్జిని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఐదు సంవత్సరాలు కావస్తున్నా బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి కాలేదు. పనులు పూర్తి చేసి గుర్రంగడ్డ ప్రజల కష్టాలు తీర్చాలి.

ఇజ్రాయిల్ వెనుక అమెరికా సామ్రాజ్యవాదం

(మొదటిపేజీ తరువాయి)

సామ్రాజ్యవాదం ఉందని, ప్రపంచంలో జరుగుతున్న అనేక ఇతర యుద్ధాల వెనుక కూడా ఇది స్పష్టంగా కనపడుతుందని ఆయన అన్నారు. పాలస్తీనాకు మద్దతుగా, ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా యుకెలోనూ మిగిలిన ప్రపంచంలోనూ ఇటీవల నిర్వహించిన భారీ నిరసన ప్రదర్శనల గురించి వివరించారు. ఆయన వెంటనే తిరిగి లండన్‌కు బయలుదేరి అక్కడ భారీ నిరసన ప్రదర్శనలో పాల్గొనబోతున్నానని తెలిపారు. పాలస్తీనా ప్రజలకు ప్రపంచ మద్దతును పెంచేందుకు 2,00,000 మంది ప్రజలతో ఆందోళనలు నిర్వహిస్తున్నామని అన్నారు. లాటిన్ అమెరికా, ఐరోపాలో వివిధ వామపక్ష ఉద్యమాలను ఆయన ప్రశంసించారు. పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి జ్యోతిబసుతో తన చిరస్మరణీయ సమావేశాలను వివరిస్తూ ఆయన ఆనందించారు.

లాటిన్ అమెరికాలోని వివిధ ప్రగతిశీల ఉద్యమాలపై జెరెమీతో కలిసి శాంతి, న్యాయ ప్రాజెక్ట్ వ్యవస్థాపకురాలు లారా అల్వారెజ్ ప్రసంగించారు. ఆమె భారతదేశంలో తన అనుభవాల గురించి, ప్రగతిశీల, సామాజిక ఉద్యమాలు ప్రజాపక్షానికి నాయకత్వం వహించడం ఎలా కష్టతరంగా మారుతుందో తెలిపారు. మోడీ ప్రభుత్వం ఇంటర్నెట్ షట్‌డౌన్‌లు, టెలికమ్యూనికేషన్ దిగ్బంధాలపై ఆమె తన వేదనను వ్యక్తం చేశారు. ఎంత ప్రతికూల పరిస్థితులు ఎదురైనా భారతదేశంలో వామపక్షాలు, అభ్యుదయవాదులు చేస్తున్న కృషిని ఆమె కొనియాడారు.

ఏఐకేఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అశోక్ ధావలే జెరెమీ కార్బిన్ దృఢమైన సామ్రాజ్యవాద వ్యతిరేక, సామ్యవాద నిబద్ధతను అర్ధ శతాబ్దానికి పైగా నొక్కి చెప్పారని వివరించారు. ఇది ఆయనను ఒక గొప్ప వ్యక్తిగా నిలిపిందన్నారు. ఆయన 1983 నుండి గత 40 సంవత్సరాలుగా బ్రిటిష్ పార్లమెంటుకు నిరంతరం ఎన్నికయ్యారన్నారు. 2015 నుండి 2019 వరకు అతను లేబర్ పార్టీ నాయకుడిగా, పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడిగా కూడా ఉన్నారని తెలిపారు. ఆయన ఎల్లప్పుడూ భారతదేశానికి మిత్రుడని, చారిత్రాత్మక రైతుల పోరాటానికి గట్టిగా మద్దతు ఇచ్చారని తెలిపారు. అశోక్ ధావలే వచ్చే ఏడాది భారతదేశంలో, యుకె రెండు దేశాల్లో సాధారణ ఎన్నికలలో ప్రజాస్వామ్య రాజకీయ మార్పును సాధించడానికి అన్ని ప్రయత్నాలను ఏకం చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశమంతటా భారీ ప్రదర్శనలతో పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలియజేయాలని కూడా ఆయన పిలుపునిచ్చారు.

వామపక్షాల తరపున సీపీఐ ప్రకాష్ రెడ్డి జెరెమీ కార్బిన్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానించగా, ప్రముఖ సినీ నిర్మాత ఆనంద్ పట్వర్ధన్ లారా అల్వారెజ్‌ను, ప్రజా మేధావి సంజీవ్ చందోర్కర్ వర్ష జీఎస్‌ను అభినందించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఉదయ్ నార్కర్‌ను జెరెమీకి నెహ్రూ జాకెట్‌ను బహూకరించారు. దానిని ఆయన అక్కడే వేసుకున్నారు. ఐద్వా ప్రధాన కార్యదర్శి మరియం ధావలే లారా అల్వారెజ్‌కు శాలువా కప్పి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వివేక్ మోంటెరోలు జెరెమీ, లారాలకు జ్ఞాపికలను అందజేశారు. చివరగా డాక్టర్ అశోక్ ధావలే భారతదేశం, మహారాష్ట్రలో రైతుల పోరాటాలపై మూడు పుస్తకాలను జెరెమీకి అందించారు.అనంతరం సభకు హాజరైన వారి ప్రశ్నలకు జెరెమీ క్లుప్తంగా సమాధానం ఇచ్చారు. ఈ సమావేశ విశాల స్వభావాన్ని ప్రశంసించారు. మహారాష్ట్రలోని దాదాపు 35 మంది వామపక్ష నేతలు, ప్రగతిశీల మేధావులు ఈ సమావేశానికి హాజరయ్యారు. వారిలో ట్రేడ్ యూనియన్, బ్యాంక్ యూనియన్, ఉపాధ్యాయ సంఘాల నేతలు, పాత్రికేయులు, ప్రగతిశీల మేధావులు, సాంస్కృతిక కార్యకర్తలు, మహిళా సంఘాల, విద్యార్థి నాయకులు, మహారాష్ట్రలోని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) నాయకులు పాల్గొన్నారు.

కార్మికులకు ఏం చేస్తారో మ్యానిఫెస్టోల్లో చేర్చాలి

(మొదటిపేజి తరువాయి)

కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో టీపీసీ అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డికి వినతిపత్రంతో పాటు వర్కర్స్ మ్యానిఫెస్టోను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు, హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెబ్బా రామారావు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం, టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎంకే బోసు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు. రాష్ట్రంలో పదేండ్లుగా కార్మికులు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సమ్మెలు, ఉద్యమాలు చేపట్టినా బీఆర్ఎస్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించలేదని విమర్శించారు. ఎన్నికల సందర్భంలో కార్మికులకు అనేక హామీలిచ్చి విస్మరించడం పార్టీలకు ఆనవాయితీగా మారిందన్నారు. కోటి మందికిపైగా కార్మికులు, ఉద్యోగుల న్యాయమైన సమస్యలను తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ, కార్మిక సంఘాలు ఉమ్మడిగా చర్చించి వర్కర్స్ మ్యానిఫెస్టోను రూపొందించాయన్నారు. దీనిని పలు పార్టీల అధ్యక్షులకు అందజేస్తామన్నారు.

వర్కర్స్ మ్యానిఫెస్టోలోని అంశాలపై కాంగ్రెస్ పార్టీ సానుకూలంగా స్పందించాలని కోరారు. రాష్ట్రంలో కోటి మందికి ప్రయోజనం కల్గించే 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ కనీస వేతనాలను సవరించాలనీ, కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్‌ల రద్దు, కాంట్రాక్టు-ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు, పరిష్కారాలు, పాత పెన్షన్ పునరుద్ధరణ, మెడిసిన్‌పై జీఎస్టీ ఎత్తేసి ధరలు తగ్గించడం, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, స్కీమ్ వర్కర్లు, స్థానిక సంస్థల్లో పనిచేసే మున్సిపల్, గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యల పరిష్కారం, ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లలో పనిచేసే కార్మికులు, ఉద్యోగులు, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను మ్యానిఫెస్టోలో పొందుపర్చామని తెలిపారు. వాటన్నింటిపైనా పార్టీలు తమ వైఖరిని స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

త్యాగాలతోనే విజయాలు సాధ్యం

(మొదటిపేజి తరువాయి)

అమరవీరుల సంస్మరణ, ఫ్లాగ్‌డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం లభించాక అంతర్గత భద్రతలు సుభీక్షంగా ఉంచడానికి వందలాది మంది పోలీసులు విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించారని ఆయన కొనియాడారు. దేశవ్యాప్తంగా ఈ సంవత్సరం ఇప్పటి వరకు విధి నిర్వహణలో 189 మంది పోలీసులు అమరులయ్యారని ఆయన వారికి శ్రద్ధాంజలి ఘటించారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా మొక్కవోని దీక్షతో పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆసరాగా చేసుకొని నేరస్థుల కుట్రలను ఎప్పటికప్పుడు భగ్నం చేయాల్సినవసరం ఉన్నదని అన్నారు.

దేశంలోనే అత్యుత్తమ పోలీసు వ్యవస్థగా రాష్ట్ర పోలీసు శాఖ నిలిచిందనీ, ముఖ్యంగా షీ టీమ్స్ మహిళల భద్రత విషయంలో సాధిస్తున్న విజయాలకు దేశవ్యాప్తంగా గుర్తింపు లభించిందనీ, పలు అవార్డులు కూడా లభించాయని ఆయన అన్నారు. అలాగే, పాస్‌పోర్టు జారీ వ్యవస్థలో పోలీసు శాఖ విధులు అత్యంత చురుకుగా సాగి అందరి మన్ననలు అందుకున్నాయని ఆయన అన్నారు. పిన్నలు మొదలుకొని పెద్దల వరకు వారి సురక్ష విషయంలో రాష్ట్ర పోలీసు శాఖ అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నదని ఆయన తెలిపారు.

అంతకముందు పోలీసు అమరవీరుల స్థూపం వద్ద డీజీపీ అంజనీకుమార్‌తో పాటు నగర పోలీసు కమిషనర్లు సందీప్ శాండిల్య, ఇంటెలిజెన్స్ అదనపు డీజీ అనిల్ కుమార్, ఇతర సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్లు శివధర్‌రెడ్డి, సౌమ్య మిశ్రా, జితేందర్, కె. శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్ జైన్ లు పుష్ప గుచ్ఛాలుంచి శ్రద్ధాంజలి ఘటించారు.

వీరితో పాటు పలువురు రిటైర్డ్ డీజీపీలు, సీనియర్ ఐపీఎస్ అధికారులు కూడా స్థూపం వద్ద పుష్ప గుచ్ఛాలుంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సాయుధ పోలీసులు నిర్వహించిన అమరవీరుల సంస్మరణ కవాతు అత్యంత ఆకర్షణీయంగా నిలిచింది. ఈ కార్యక్రమంలోనే 'అమరులు వీరు' అనే పుస్తకాన్ని డీజీపీ ఆవిష్కరించారు. అలాగే, పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలిగా పలువురు పోలీసులు రక్తదానం చేశారు.

ఉద్యోగాలు తగ్గాయ్

(మొదటిపేజి తరువాయి)



చేయడానికి సహాయపడుతుంది. నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ (ఎన్ఎస్ఓ) కూడా దేశంలో ఉపాధి పోకడలను విశ్లేషించడానికి ఈపీఎఫ్ఓ డేటాను ఉపయోగిస్తుంది. మరోవైపు గడిచిన ఆగస్ట్‌లో ఈపీఎఫ్ నికర చందాదారులు 0.8 శాతం పెరిగి 16.9 లక్షలుగా నమోదయ్యారు. జులైలో ఇది 16.8 లక్షలుగా ఉంది. ప్రస్తుత పండగ సీజన్‌లో కొత్త చందాదారుల్లో పెరుగుదల చోటు చేసుకోవచ్చని టీమ్‌లీజ్ సర్వీసెస్ ప్రతినిధి రితుపర్ణ చక్రవర్తి తెలిపారు. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) ప్రకారం.. ఆగస్టులో దేశంలో నిరుద్యోగం జులైలో 7.9 శాతం నుంచి 8.1 శాతానికి పెరిగింది. ఆర్థిక వ్యవస్థ కొత్త ఉద్యోగాలను సృష్టించలేకపోయిందని పేర్కొంది.

న్యూస్‌క్లిక్ కేసులో... జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు

(మొదటిపేజి తరువాయి)

చేశారు. చైనా అనుకూల వార్తలు ప్రసారం చేస్తున్నదన్న ఆరోపణలపై ఉగ్రవాద వ్యతిరేక చట్టం యూఏపీఏ కింద ఢిల్లీ పోలీసులు ఈనెల 3న ప్రబీర్ పుర్కాయస్థ, అమిత్ చక్రవర్తిలపై కేసు నమోదు చేసి అరెస్టు చేసిన విషయం విదితమే. వీరి అరెస్టులకు దేశవ్యాప్తంగా జర్నలిస్టు సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. మోడీ సర్కారు మీడియాపై కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నదని జర్నలిస్టులు ఆరోపించారు.

మేమే ముందుంటాం

(మొదటిపేజి తరువాయి)

అగ్రనేత రాహుల్ గాంధీ... బీఆర్ఎస్‌ది కుటుంబ పార్టీ, కేసీఆర్ హయాంలో ఇసుక మాఫియా, అవినీతి పెరిగిందంటూ వ్యాఖ్యానించటం విడ్డూరంగా ఉందన్నారు. ఈసారి రాష్ట్రానికి వచ్చేటప్పుడు కొంచెం తెలుసుకుని రండంటూ రాహుల్‌కు చురకలంటించారు. కర్నాటక ఎన్నికల్లో అనేక హామీలను గుప్పించిన కాంగ్రెస్... ఇప్పుడు అక్కడ ఐదు గంటలపాటు కరెంట్ కోతలు విధిస్తోందని విమర్శించారు. తెలంగాణలో మాదిరిగా చత్తీస్‌ఘడ్‌లో పండిన ప్రతీ గింజనూ అక్కడి ప్రభుత్వం కొంటున్నదా..? అని ప్రశ్నించారు. వీటిపై సమాధానం చెప్పకుండా సుద్దులు చెబితే ఎలా అంటూ నిలదీశారు.

ఎన్నికల సమయం కాబట్టి వివిధ పార్టీల్లో చేరికలు కొనసాగుతుండటం సహజమేనని కేటీఆర్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. అయితే బీఆర్ఎస్ నుంచి నాయకులు వెళ్లిపోయినంత మాత్రాన ఓటర్లు మాత్రం మారబోరని చెప్పారు. గత ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో పార్టీకి నేతలు అనేక మంది ఉన్నా... ఒక్క సీటును గెలిచాం, కానీ ఇప్పుడు అనేక మంది పార్టీని వీడారు, అందువల్ల అక్కడ సీట్లు పెరుగుతాయని భావిస్తున్నామని వ్యాఖ్యానించారు. వ్యక్తులు మారినంత మాత్రాన వ్యవస్థ మారబోదని యన కామెంట్ చేశారు. ఖమ్మం జిల్లాలో కొంత మంది నేతలు పార్టీని శాసించే స్థితికి వెళ్లిపోయారు, అందువల్ల కఠినంగా ఆలోచించి ధృఢ నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. లెఫ్ట్ పార్టీలను ఎందుకు దూరం చేసుకున్నారంటూ విలేకరులు అడగ్గా... 'వామపక్షాలంటే మాకు గౌరవం లేక కాదు.. లెక్క కుదరలేదంతే...ప్రతిపక్షాలకు అవకాశమివ్వకూడదని భావించాం. ఏదేమైనా అయా పార్టీలకు బీఆర్ఎస్ దూరమవటం దురదృష్టకరం...' అని సమాధానమిచ్చారు. రాష్ట్రంలో బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతున్నది బీఆర్ఎస్, వామపక్షాలేనని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు సీఎం కేసీఆర్ నాయకత్వ పటిమపై ఉన్న అచంచల విశ్వాసమే తమ పార్టీని విజయ తీరాలకు చేరుస్తుందని కేటీఆర్ ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

మారో తీన్‌మార్




ప్రపంచకప్‌లో నేడు
భారత్ X న్యూజిలాండ్
వేదిక : ధర్మశాల
సమయం : మ॥ 2.00
స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం..

భారత్‌లోనే ఐపీఎల్ 2024



ధర్మశాల : 2024 ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సీజన్‌ను భారత్‌లోనే నిర్వహిస్తామని ఐపీఎల్ చైర్మెన్ అరుణ్ కుమార్ ధుమాల్ తెలిపారు. వచ్చే ఏడాది ఐపీఎల్ సమయంలో భారత్‌లో సార్వత్రిక ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నికల సమయంలో క్రికెట్ మ్యాచులకు భద్రత కల్పించటం కష్టతరం అవుతుంది. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత ఐపీఎల్ షెడ్యూల్ ప్రకటిస్తామని తెలిపారు.



సమవుజ్జీల సమరం

- నేడు భారత్, న్యూజిలాండ్ ఢీ
- ఐదో విజయంపై ఇరు జట్ల గురి

మ॥ 2 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో...

వన్డే వరల్డ్‌కప్ వేటలో టీమ్ ఇండియా ఇప్పటికే ఆస్ట్రేలియా, పాకిస్థాన్‌లను ఎదుర్కొంది. అయినా, ఆ మ్యాచ్‌లను సమవుజ్జీల సమరంగా చూడలేదు. ధర్మశాలలో నేడు న్యూజిలాండ్‌తో ఢీకొట్టనున్న రోహిత్‌సేన.. ప్రపంచకప్ గ్రూప్ దశలో తొలిసారి సమవుజ్జీతో సై అంటోంది. ప్రపంచకప్‌లో భారత్, న్యూజిలాండ్ మాత్రమే అంచనాలను అందుకుంటూ.. వరుసగా నాలుగు మ్యాచుల్లో విజయాలు సాధించాయి. ఇప్పుడు గ్రూప్ దశ ఐదో మ్యాచ్‌లో ముఖాముఖి పోరుకు సిద్ధమయ్యాయి. ఇరు జట్లు ఐదో విజయంపై కన్నేసి బరిలోకి దిగుతుండగా భారత్, కివీస్ పోరు నేడే.

నవతెలంగాణ-ధర్మశాల

ఆస్ట్రేలియా, అఫ్గనిస్థాన్, పాకిస్థాన్, బంగ్లాదేశ్.. గ్రూప్ దశలో టీమ్ ఇండియా చేతిలో చిత్తయిన జట్లు. ఇంగ్లాండ్, నెదర్లాండ్స్, బంగ్లాదేశ్, అఫ్గనిస్థాన్.. న్యూజిలాండ్ దూకుడుకు బలైన జట్లు. ఇటు ఆతిథ్య భారత్, ఇటు న్యూజిలాండ్ వరుసగా నాలుగేసి విజయాలతో దండయాత్ర చేస్తున్న తరుణంలో.. ధర్మశాల వేదికగా ఈ రెండు జట్ల సమరానికి సైరన్ మోగింది. 2015, 2019 ప్రపంచకప్ రన్నరప్ న్యూజిలాండ్ ఈసారి మరింత మెరుగ్గా రాణిస్తోంది. సొంతగడ్డపై పుష్కర కాలం విరామం అనంతరం మళ్లీ ప్రపంచకప్ విజయం సాధించాలనే సంకల్పంతో ఉన్న టీమ్ ఇండియాను నేడు న్యూజిలాండ్ ఢీకొట్టనుంది. సమవుజ్జీలు తలపడుతున్న సమరంలో ఇరు జట్లూ విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతున్నాయి.

టీమ్ ఇండియాకు తిరుగులేదు :

బ్యాటర్లు, బౌలర్లు భారత్‌ను అగ్రపథాన నడిపిస్తున్నారు. ఏ మ్యాచ్‌లోనూ రోహిత్‌సేన 4 కంటే ఎక్కువ వికెట్లు చేజార్చుకోలేదు. బౌలర్లు నాలుగు మ్యాచుల్లో ఏకంగా 36 వికెట్లు పడగొట్టారు. ఏ జట్టుకూ ఈ స్థాయిలో గణాంకాలు లేవు. టాప్ ఆర్డర్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి భీకర ఫామ్‌లో ఉన్నారు. కోహ్లి, రోహిత్ చెరో సెంచరీతో కదం తొక్కగా.. గిల్ ఓ అర్థ శతకంతో జోరందుకున్నాడు. కెఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్‌లు సైతం మంచి ఫామ్‌లో ఉన్నారు. దీంతో బ్యాట్‌తో భారత్‌కు తిరుగులేదు. బుమ్రా, సిరాజ్, కుల్దీప్, జడేజాలతో కూడిన బౌలింగ్ దళం ప్రత్యర్థులకు దడ పుట్టిస్తోంది. కొత్త బంతితో బుమ్రా, సిరాజ్‌ను ఎదుర్కోవటం నేడు కివీస్ బ్యాటర్లకు సవాల్ కానుంది. కుల్దీప్ యాదవ్‌కు ధర్మశాలలో మంచి రికార్డుంది. జడేజాతో కలిసి కుల్దీప్ కివీస్‌ను మాయ చేసేందుకు రెఢీగా ఉన్నాడు.

ఉరకలేసే ఉత్సాహం :

కీలక బ్యాటర్, కెప్టెన్ కేన్ విలియమ్సన్ గాయంతో దూరమైనా న్యూజిలాండ్ దూకుడు తగ్గలేదు. టామ్ లేథమ్ నాయకత్వం కివీస్‌ను మరింత ఉత్సాహంగా నడిపిస్తుంది. ప్రపంచకప్‌లో ఆ జట్టు ఆటగాళ్లు అందరూ ఫామ్ చాటారు. డెవాన్ కాన్వే, విల్ యంగ్, రచిన్ రవీంద్ర, టామ్ లేథమ్, గ్లెన్ ఫిలిప్స్, మార్క్‌చాప్‌మాన్ ఇలా అందరూ బ్యాట్‌తో సత్తా చాటారు. రచిన్ రవీంద్ర బ్యాటింగ్ విన్యాసాలు న్యూజిలాండ్ అదనపు బలం చేకూర్చుతున్నాయి. లక్ష్యాన్ని నిర్దేశించినా,



ఛేదించినా కివీస్ బ్యాటర్లు కదం తొక్కుతున్నారు. సహజంగానే న్యూజిలాండ్‌ది బలమైన బౌలింగ్ విభాగం. ట్రెంట్ బౌల్ట్, మాట్ హెన్రీ, లాకీ ఫెర్గుసన్ ధర్మశాల పిచ్‌పై స్వింగ్ రాబట్టి భారత బ్యాటర్లను ఇబ్బంది పెట్టేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మిచెల్ శాంట్నర్ గతంలోనూ భారత బ్యాటర్లను మాయ చేశాడు. ఇప్పుడు ధర్మశాలలోనూ అదే ప్రదర్శన పునరావృతం చేయాలని భావిస్తున్నాడు.

సూర్య, షమి ఇన్?

ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య గాయం రోహిత్‌సేనను దెబ్బకొట్టింది. చీలమండ గాయంతో పాండ్య కివీస్‌తో మ్యాచ్‌కు దూరమయ్యాడు. పాండ్య లోటు భర్తీ చేసేందుకు జట్టు మేనేజ్‌మెంట్ ఇద్దరు ఆటగాళ్లను తుది జట్టులోకి చేర్చే ఆలోచనలో ఉంది. హార్దిక్ పాండ్య స్థానాన్ని బ్యాట్‌తో సూర్యకుమార్ యాదవ్, బంతితో మహ్మద్ షమి భర్తీ చేయనున్నారు!.

పిచ్, వాతావరణం

భారత్‌లో అత్యధికంగా స్వింగ్, పేస్ లభించే పిచ్ ధర్మశాల. ప్రపంచకప్‌లోనూ స్వింగ్ బౌలర్లు ఇక్కడ సక్సెస్ సాధిస్తున్నారు. పేసర్లకు అనుకూలించినా ధర్మశాల భారీ స్కోర్లకు వేదిక. భారత్, కివీస్ మ్యాచ్‌లో బంతిని మెరుగ్గా స్వింగ్ చేయగల జట్టు పైచేయి సాధించగలదు. మ్యాచ్ సమయంలో ఎటువంటి వర్షం సూచనలు లేవు. టాస్ నెగ్గిన తొలుత బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం ఉంది.

తుది జట్లు (అంచనా)

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్, సూర్యకుమార్ యాదవ్, రవీంద్ర జడేజా, మహ్మద్ షమి, మహ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్.

న్యూజిలాండ్ : డెవాన్ కాన్వే, విల్ యంగ్, రచిన్ రవీంద్ర, డార్లీ మిచెల్, టామ్ లేథమ్ (కెప్టెన్), గ్లెన్ ఫిలిప్స్, మార్క్ చాప్‌మాన్, మిచెల్ శాంట్నర్, మాట్ హెన్రీ, ఫెర్గుసన్, బౌల్ట్.

శ్రీలంక బోణీ

సమరవిక్రమ అజేయ అర్ధసెంచరీ
నెదర్లాండ్స్‌పై ఘన విజయం

లక్నో: వన్డే ప్రపంచకప్‌లో శ్రీలంక ఎట్టకేలకు బోణీ కొట్టింది. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓటములు ఎదుర్కొన్న లంకేయులు..శనివారం నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఐదు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించారు. ఏకానా స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో నెదర్లాండ్స్ నిర్దేశించిన 263 పరుగుల లక్ష్యాన్ని లంక 48.2 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి అందుకుంది. ఆర్యన్ దత్(3/44) ధాటికి 52 పరుగులకే కుశాల్ పెరెరా(5), కెప్టెన్ కుశాల్ మెండిస్(11) వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ తరుణంలో పతున్ నిస్సనక(54), సదీరా సమరవిక్రమ(107 బంతుల్లో 91 నాటౌట్, 7ఫోర్లు) ఇన్నింగ్స్‌ను గాడిలో పడేశారు. వీరిద్దరు కలిసి డచ్ బౌలింగ్ దాడిని సమర్థంగా ఎదుర్కొంటూ స్కోరుబోర్డుకు కీలక పరుగులు జోడించారు. ముఖ్యంగా పాక్‌పై సెంచరీతో ఆకట్టుకున్న సమరవిక్రమ..సాధికారిక ఇన్నింగ్స్‌తో కదంతొక్కాడు. ఎక్కడా తడబాటుకు లోనుకాకుండా సింగిల్స్, డబుల్స్‌తో కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. 54 పరుగుల వద్ద నిస్సనక ఔట్ కావడంతో మూడో వికెట్‌కు 52 పరుగుల పార్ట్‌నర్‌షిప్‌నకు బ్రేక్ పడింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన అసలంక(44), ధనంజయ డిసిల్వా(30)తో కలిసి సమరవిక్రమ



జట్టును గెలుపు తీరాలకు చేర్చాడు. వాన్ మీకర్న్, అకెర్మన్ ఒక్కో వికెట్ తీశారు. అంతకుముందు నెదర్లాండ్స్ 49.4 ఓవర్లలో 262 పరుగులకు ఆలౌటైంది. 91 పరుగులకే 6 వికెట్లు కోల్పోయిన దశలో సైబ్రాండ్(70), లోగాన్ వాన్‌బీక్(59) అర్ధసెంచరీలతో రాణించి జట్టుకు పోరాడే స్కోరు కట్టబెట్టారు. వీరిద్దరు ఏడో వికెట్‌కు 130 పరుగులు జోడించారు. మదుశనక(4/49), రజిత(4/50) నాలుగేసి వికెట్లు పడగొట్టారు. సమరవిక్రమకు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. సంక్షిప్త స్కోర్లు: నెదర్లాండ్స్: 49.4 ఓవర్లలో 262 ఆలౌట్(సైబ్రాండ్ 70, వాన్‌బీక్ 59, మదుశనక 4/49, రజిత 4/50), శ్రీలంక: 48.2 ఓవర్లలో 263/5(సమరవిక్రమ 91 నాటౌట్, నిస్సనక 54, దత్ 3/44, మీకెర్న్ 1/39)

సింధు పరాజయం

ఒడెన్సే : ఈ ఏడాది తొలి టైటిల్ కోసం నిరీక్షిస్తున్న పీవీ సింధుకు మరోసారి నిరాశే మిగిలింది. డెన్మార్క్ ఓపెన్ సూపర్ 750 టోర్నమెంట్ సెమీఫైనల్లోనే సింధు పోరాటం ముగిసింది. తనకంటే మెరుగైన ర్యాంకర్ కరోలిన్ మరిన్(స్పెయిన్) చేతిలో శనివారం భారత షట్లర్ చిత్తుగా ఓడిపోయింది. గంట 13 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో మరిన్ దూకుడు ముందు నిలవలేక 18-21, 21-19, 7-21తో పరాజయం పాలైంది. తొలి రెండు సెట్లలో అద్భుత పోరాటంతో ఆకట్టుకున్న సింధు.. మూడు సెట్‌లో కనీస పోటీ ఇవ్వలేక చేతులెత్తేసింది. అజాతశత్రువు అయిన మరిన్ చేతిలో సింధుకు ఇది ఐదో ఓటమి కావడం గమనార్హం. 2016 రియో ఒలిపింక్స్ ఫైనల్లో, 2018 వరల్డ్ చాంపియన్‌షిప్ టైటిల్ పోరులో సింధు ఆశలపై మరిన్ నీళ్ల చల్లిన విషయం తెలిసిందే. మ్యాచ్ రసవత్తరంగా సాగుతున్న సమయంలో సింధు, మరిన్ ఒకరిపై ఒకరు నోరుపారేసుకోవడంతో.. చైర్ అంపైర్ ఇద్దరికీ ఎల్లో కార్డులు జారీ చేశారు.



ఎవరూ టచ్ చేయని పాయింట్‌తో మంగళవారం

అజయ్ భూపతి దర్శకత్వంలో వస్తున్న మరో సినిమా 'మంగళవారం'. పాయల్ రాజ్‌పుత్, అజ్మల్ అమీర్ జంటగా నటించారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో నవంబర్ 17న సినిమా విడుదల కానుంది. ఈ చిత్రాన్ని ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతి రెడ్డి గునుపాటి, సురేష్ వర్మ .ఎం నిర్మిస్తున్నారు.

చిరంజీవి ట్విట్టర్ ద్వారా ఈచిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. ఆన్‌లైన్‌లో ఆయన విడుదల చేయగా, ఆఫ్‌లైన్‌లో హీరో కార్తికేయ విడుదల చేశారు.

ఈ సందర్భంగా అజయ్ భూపతి మాట్లాడుతూ, 'డార్క్ థ్రిల్లర్ ఇది. డిఫరెంట్ జోనర్ సినిమా తీశా. ఎవరూ టచ్ చేయని పాయింట్ టచ్ చేశా. మా నిర్మాతల గురించి చెప్పాలి. స్వాతి చాలా క్లాస్. ఆవిడ ఇటువంటి రా అండ్ రస్టిక్, మాస్ సినిమా ఒప్పుకొన్నప్పుడు నా సినిమా సక్సెస్. ఇది ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమా అని అనను. మహిళలకు సంబంధించిన పాయింట్ టచ్ చేశాం. మా అన్నయ్య సురేష్ వర్మకి థ్యాంక్స్' అని అన్నారు. 'అజయ్ భూపతి కథతో ముద్ర మీడియా వర్క్స్ మీద ఫస్ట్ మూవీ తీయడం చాలా సంతోషంగా ఉంది. ఫస్ట్ టైమ్ కలిసినప్పుడు కథ ఎలా చెప్పారో... కలిసిన ప్రతిసారీ అది పెరిగింది తప్ప తగ్గలేదు. ఆయనపై నమ్మకం పెట్టి సినిమా చేశాం. సినిమాలో ఆర్టిస్టులు అందరూ బాగా నటించారు. సురేష్ లేకుండా మూవీ చేసేదాన్ని కాదు. అజనీష్ పాటలు, నేపథ్య సంగీతం లేకుండా సినిమా లేదు' అని స్వాతి రెడ్డి చెప్పారు.

పాయల్ రాజ్‌పుత్ మాట్లాడుతూ, 'నా జీవితంలో ముఖ్యమైన రోజు ఇది. ట్రైలర్ విడుదలైన కొన్ని క్షణాల్లో మంచి రెస్పాన్స్ వచ్చింది. నా కెరీర్ ఎటు వెళుతుందో తెలియని అనిశ్చితి ఉన్న సమయంలో ఈ సినిమా వచ్చింది. నన్ను 'ఆర్‌ఎక్స్ 100'తో అజయ్ భూపతి లాంచ్ చేశారు. అది నా కెరీర్‌ని మార్చింది. ఇప్పుడు 'మంగళవారం'లో అవకాశం ఇచ్చారు. మరోసారి ఆయన నన్ను లాంచ్ చేస్తున్నారు. ఆయనకు థ్యాంక్స్" అని అన్నారు.

నవచిత్రం



పూజా కొల్లూరు

ఓటరే.. కింగ్

వైనాట్ స్టూడియోస్, రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సమర్పిస్తున్న చిత్రం 'మార్టిన్ లూథర్ కింగ్'. మహాయాన మోషన్ పిక్చర్స్ నిర్మించిన ఈ చిత్రానికి పూజ కొల్లూరు దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో సంపూర్ణేష్ బాబు, వి.కె. నరేష్, శరణ్య ప్రదీప్ నటించారు.

దర్శకుడు వెంకటేష్ మహా ఈ చిత్రానికి స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించడంతో పాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. అలాగే ఆయన ముఖ్యపాత్ర కూడా పోషించారు. వినోద ప్రధానంగా రూపొందిన ఈ రాజకీయ వ్యంగ్య చిత్రం ఈనెల 27న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో శనివారం దర్శకురాలు పూజ కొల్లూరు మీడియాతో ముచ్చటించారు. 'చిన్నప్పటి నుంచి సినిమాల మీద ఆసక్తి ఉన్నదానిగా ఫిల్మ్ స్టడీస్ తీసుకున్నాను. అమెరికాలో ఫిల్మ్ మేకింగ్ చదివాను. విజయనిర్మల తరహాలో విభిన్న చిత్రాలతో నా ప్రత్యేకతను చాటుకోవాలి అనుకున్నాను. అందుకే ఇది రీమేక్ అయినప్పటికీ కచ్చితంగా దీన్ని ప్రేక్షకులకు చెప్పాలని దీన్ని ఎంపిక చేసుకున్నాను. ఈ కథలో ఎంతో లోతైన భావం ఉంది. అందుకే ఈ సినిమా చేయాలని అనిపించింది. మహా గారికి స్క్రీన్ ప్లే, డైలాగ్స్ మీద మంచి పట్టుంది. ఆయన రాసిన డైలాగ్స్ చాలా బాగున్నాయి. సంపూర్ణేష్ బాబు తన పాత్రకు వెయ్యి శాతం సరిపోయారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల వేడి ఉంది. తమిళ రాజకీయాలను, అక్కడి సంస్కృతిని చూపించిన సినిమా 'మండేలా'. తెలుగుకి తగ్గట్టుగా చాలా మార్పులు జరిగాయి. ప్రజలు ఎలా బతుకుతున్నారో చూపించే ప్రయత్నం చేశాం. వయసుతో సంబంధం లేకుండా అందరూ మనస్ఫూర్తిగా నవ్వుకునే చిత్రమిది. వినోదంతో పాటు బలమైన సందేశం ఉంది. ఓటు విలువని తెలియచేసేలా ఉంటుంది. ఓటరే కింగ్ అనేది ఈ సినిమా ద్వారా చూపించబోతున్నాం.

నయా జోనర్‌లో నాని నయా సినిమా



డివివి దానయ్య, వివేక్ ఆత్రేయ

హీరో నాని, 'అంటే సుందరానికీ' చిత్ర దర్శకుడు వివేక్ ఆత్రేయతో మరో సినిమాకి రెడీ అవుతున్నారు. ఇది నాని నటించబోయే 31వ చిత్రం. దీన్ని డివివి ఎంటర్‌టైన్ మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మించనున్నారు. ఇందులో నానికి జోడిగా ప్రియాంక అరుళ్ మోహన్ నటిస్తున్నారు. 'అంటే సుందరానికీ..'తో ఎంటర్‌టైన్ చేసిన నాని, వివేక్ ఆత్రేయ ద్వయం ఈసారి డిఫరెంట్ జోనర్‌ని ఎక్స్‌ప్లోర్ చేయబోతున్నారని శనివారం విడుదలైన అనౌన్స్‌మెంట్ వీడియోలో స్పష్టం చేస్తోంది. చివర్లో మేకర్స్ ఎగ్జైటింగ్ అప్డేట్ కూడా ఇచ్చారు. ఈనెల 23న టైటిల్‌ని రివీల్ చేసి, 24న గ్రాండ్‌గా సినిమాని లాంచ్ చేయనున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను మేకర్స్ త్వరలోనే



నాని

కన్నమ్మ.. చిట్టి గుండెలోన



చంద్రశేఖర్, సోనాలి ప్రాణిగ్రాహి

'కాలింగ్ బెల్, రాక్షసి' వంటి హర్రర్ మూవీస్‌తో ఆడియన్స్‌ని థ్రిల్ చేసిన డైరెక్టర్ పన్నా రాయల్ ఇప్పుడు నిర్మాతగా మారి 'ప్లాంట్ మ్యాన్' అనే ఒక విభిన్న చిత్రాన్ని ప్రేక్షకులకు అందిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే రిలీజ్ కాబోతోంది. డి.ఎం. యూనివర్సల్ స్టూడియోస్ సంస్థను స్థాపించి కొత్తవారిని ప్రోత్సహించాలని, కొత్తవారికి అవకాశాలు ఇవ్వాలని డైరెక్టర్ పన్నా రాయల్ నిర్ణయించుకున్నారు. దాని ప్రకారమే 'ప్లాంట్ మ్యాన్' అనే సినిమాను నిర్మిస్తూ కె.సంతోష్‌బాబును దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు. పన్నా రాయల్ దర్శకత్వ పర్యవేక్షణలో ఈ సినిమా రూపొందుతోంది. ఈ చిత్రంలోని 'కన్నమ్మ.. చిట్టి గుండెలోన దాచలేని గోలమ్మ...' పాటను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈశ్వర్ హేమకాంత్ రాసిన పాటను రోహిత్ శ్రీనివాసన్, బి.వి.కె. వాగ్దేవి అద్భుతంగా ఆలపించారు. ఆనంద బాలాజీ ఈ పాటను స్వరపరిచారు.

ఇప్పటివరకు ఎన్నో రకాల కామెడీ సినిమాలు వచ్చాయి. ప్రేక్షకుల్ని అలరించాయి. ఇప్పుడు 'ప్లాంట్ మ్యాన్' అనేది ఇప్పటివరకు తెలుగు ప్రేక్షకులు చూడని డిఫరెంట్ కామెడీ ఎంటర్‌టైనర్. సైంటిఫిక్ కామెడీ ఎక్స్‌పెరిమెంట్‌గా ఈ సినిమా రూపొందుతోంది.

నిర్మాత పవన్‌కుమార్ మాద్యాల మాట్లాడుతూ, 'కుటుంబ సభ్యులందరూ కలిసి హ్యాపీగా చూసి ఎంజాయ్ చేయదగ్గ సినిమా ఇది. ఇకపై కూడా మా డిఎం యూనివర్సల్ స్టూడియోస్ బేనర్‌లో కొత్త డైరెక్టర్లకు అవకాశం ఇస్తాం" అన్నారు.

అనుకున్నవన్ని జరగవు కొన్ని..



శ్రీరామ్ నిమ్మల, కలపాల మౌనిక జంటగా నటిస్తున్న చిత్రం 'అనుకున్నవన్ని జరగవు కొన్ని' . శ్రీ భారత ఆర్ట్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రానికి జి.సందీప్ దర్శకత్వం వహిస్తున్నారు.

తాజాగా ఈ చిత్ర పోస్టర్‌ను అల్లరి నరేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'అనుకున్నవన్ని జరగవు కొన్ని' టైటిల్ లాంచ్ చేయడం ఆనందంగా ఉంది. టైటిల్, పోస్టర్ ఆసక్తికరంగా ఉన్నాయి. దర్శకుడు నేను నటించిన 'సిల్లీ ఫెలోస్' చిత్రానికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశారు. ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం కావడం సంతోషంగా ఉంది. ఈ సినిమా విజయవంతమై టీమ్ అందరికీ మంచి పేరు రావాలి. దర్శకుడిగా సందీప్ బిజీ కావాలి' అని అన్నారు.

'క్రైమ్ కామెడీ థ్రిల్లర్ ఇది. నరేష్ క్రైమ్, కామెడీ జోనర్ చిత్రాలెన్నో చేశారు. ఈ టైటిల్ లాంచ్ చేయడానికి ఆయనే కరెక్ట్ అనిపించింది. సినిమా అవుట్‌పుట్ బాగా వచ్చింది. నవంబర్ 3న సినిమాను విడుదల చేస్తున్నాం' అని హీరో శ్రీరామ్ నిమ్మల చెప్పారు. దర్శకుడు సందీప్ మాట్లాడుతూ, 'క్రైమ్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కించాం. ఆరిస్టులు అంతా అద్భుతంగా యాక్ట్ చేశారు. అందరికీ ఈ చిత్రం నచ్చుతుంది. కామెడీని బాగా ఎంజాయ్ చేస్తారు. నవంబర్ 3న విడుదల కానున్న మా చిత్రాన్ని తప్పకుండా థియేటర్స్‌లో చూడండి. మా సినిమా పోస్టర్ విడుదల చేసిన నరేష్‌కి థ్యాంక్స్' అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హీరోయిన్ మౌనిక సినిమాలో అవకాశం రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, సినిమా సక్సెస్ కావాలని ఆకాంక్షించారు. ఈ చిత్రానికి కెమెరా : చిన్నా రామ్, జివి అజయ్ ఎడిటర్ : కె సీబీ హరి, సంగీతం : గిడియన్ కట్ట, ఎక్సిక్యూటివ్ ప్రొడ్యూసర్ : బివి నవీన్.

గాయపడిన పులిని ఎప్పుడూ వేటాడకండి



సుస్మితాసేన్

'ఆప్నే ఉస్కే బారేమే జో సునాహై వో బిల్ కుల్ సచ్చాహై.... ఉరుములతో కూడిన గర్జనతో అధికారం, ఆగ్రహాన్ని పాలించే రాణి తిరిగి రావడంతో వేట ప్రారంభమవుతుంది'..

ఎమ్మీకి నామినేట్ అయిన అభిమానుల అభిమాన వెబ్ సిరీస్ మూడవ సీజన్ ట్రైలర్‌ను డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ విడుదల చేసింది. ఇది ఆర్య సరీన్ భయంకరమైన ప్రపంచాన్ని హై-ఆక్టేన్ యాక్షన్, డ్రామాతో ఒక మెట్టు పైకి తీసుకువెళ్లింది. కుటుంబ ధోరణులు, ప్రమాదకరమైన వ్యాపారం, గతం నుండి ప్రతీకారం, కొత్త శత్రువుల ప్రపంచంలో కూరుకుపోయిన ఆర్య బతుకుతుందా? అనేది ఆద్యంతం ఆసక్తికరం. నిర్మాత రామ్ మాధ్వాని దీన్ని రూపొందించడంతోపాటు సహ-దర్శకత్వం వహించారు. అమితా మాధ్వాని, రామ్ మాధ్వని, రామ్ మాధ్వని ఫిల్మ్స్, ఎండెమోల్ షైన్ ఇండియా సహ-నిర్మాతలుగా వస్తున్న 'ఆర్య సీజన్ 3' నవంబర్ 3 నుండి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ప్రసారం కానుంది. ఆర్య సరీన్‌గా నటించిన ఈ వెబ్ సిరీస్ గురించి సుస్మితా సేన్ మాట్లాడుతూ, "ఆర్య నా కిరీటంలో ప్రకాశవంతమైన ఆభరణం. ఒకప్పుడు తనతో ఆడుకున్న జీవితాన్ని ఆర్య శాసించడం, ఆమె కొత్త శత్రువులను, కొత్త మిత్రులను ఏర్పర్చుకోవడం.. ఎందుకంటే ఈ ఆడపులి ఇప్పుడు పట్టణంలో కొత్త డాన్‌గా మారింది. రామ్ మాధ్వాని ఈ కొత్త సీజన్‌లో నిజంగా యాక్షన్, ఎమోషన్స్, ట్విస్ట్‌లను మూడు రెట్లు పెంచారు, సో.. షేర్నీని కలవడానికి సిద్ధంగా ఉండండి. ముఖ్యంగా గాయపడిన పులిని ఎప్పుడూ వేటాడకండి' అని తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot No. 8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Published At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot.8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2015/60815